ఈనాడు
తూర్పుగోదావరి
గురువారం 17 ఆగస్టు 2017 .. 16 పేజీలు

పోరు.. హోరు

◆ కాకినాడ నగర పాలక ఎన్నికల్లో 241 మంది అభ్యర్థులు
◆ ప్రధాన పార్టీల్లో రెబల్స్ బెడద ◆ వైకాపాలో 70 మందికి పైగా..
◆ 17 స్థానాలకే పరిమితమైన కాంగ్రెస్ ◆ ఊపందుకున్న ప్రచారం



తెదేపా అభ్యర్థులకు బీ-ఫారాలు అందజేస్తున్న కాకినాడ నగర ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, చిత్రంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు తదితరులు

ఈనాడు, కాకినాడ

కాకినాడ నగరపాలక ఎన్నికల్లో నామినేషన్ల ఉపసంహరణల పర్వం బుధవారంతో ముగిసింది. పోటీలో ఉన్న అభ్యర్థులకు ప్రధాన పార్టీల నేతలు చివరి రోజున బీ-ఫారాలు అందజేశారు. చివరి వరకు అవకాశం వస్తుందని ఆశించిన పలువురు అభ్యర్థులు బీ-ఫారాలు అందక పోవడంతో రెబల్స్‌గా బరిలో నిలిచారు. నేతలు బుజ్జగించినా ససేమిరా అంటూ వారు పోటీలో కొనసాగుతున్నారు. పార్టీల తరపున బీ-ఫారాలు పొందలేని అభ్యర్థులు స్వతంత్రులుగా పోటీలో ఉండిపోయారు. వైకాపా నుంచి ఎక్కువ మంది రెబల్స్ పోటీలో ఉండడంతో వారికి నచ్చజెప్పేందుకు పార్టీ నేతలు చేసిన ప్రయత్నాలు సఫలం కాలేదు. ప్రధాన పార్టీలు, స్వతంత్రులు కలిపి మొత్తం 449 నామినేషన్లు దాఖలు చేశారు. ఉపసంహరణల గడువు లోగా 208 మంది నామినేషన్లు ఉపసంహరించుకోగా 48 డివిజన్లలో మొత్తం 241 మంది పోటీలో కొనసాగుతున్నారు. వైకాపా నుంచి సుమారు 70 మందికి పైగా రెబల్స్ పోటీలో ఉన్నట్లు తెలిసింది. మరో వైపు బుధవారం ప్రచార కార్యక్రమాలను అన్ని పార్టీలూ ముమ్మరం చేశాయి. ప్రచార సామగ్రి కూడా పార్టీ కార్యాలయాలకు చేరింది. తెదేపాలో పార్టీ తరపున పోటీలో ఉన్న అభ్యర్థులకు బుధవారం ఉదయం పార్టీ నేతలు బీ-ఫారాలు అందజేశారు. తెలుగుదేశం పార్టీలో అయిదు స్థానాల్లో మాత్రమే రెబల్స్ పోటీలో ఉన్నట్లు పార్టీ నేతలు తెలిపారు. 48 డివిజన్లలో తెదేపా పోటీ చేస్తున్న 39 చోట్ల పార్టీ నేతలు క్లస్టర్లు ఏర్పాటు చేశారు. ఒక్కో క్లస్టర్ పరిధిలో 8 డివిజన్లు ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. క్లస్టర్‌కు సీనియర్ ఎమ్మెల్యేను ఇన్‌ఛార్జిగా నియమించారు. కమిటీలు డివిజన్ స్థాయిలో పర్యవేక్షించగా క్లస్టర్ స్థాయిలో మరో కమిటీ పర్యవేక్షిస్తోంది. ఈ వ్యవహారాన్ని సమన్వయం చేసేందుకు రాజానగరం ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్, డీసీసీబీ ఛైర్మన్ వరుపుల రాజాలకు బాధ్యతలను అప్పగించారు. గురువారం నుంచి క్షేత్ర స్థాయిలో ప్రచారాన్ని విస్తృతం చేసేందుకు కార్యాచరణ రూపొందించినట్లు పార్టీ ఎన్నికల పర్యవేక్షకులు తెలిపారు. అభ్యర్థులకు ప్రచారం కోసం అవసరమైన సామగ్రిని అందుబాటులోకి తెచ్చారు. ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు, ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప ఆధ్వర్యంలో బుధవారం క్షేత్ర స్థాయిలో నెలకొన్న సమస్యల పరిష్కారంపై దృష్టి సారించారు. అసంతృప్తితో ఉన్న రెండు వర్గాలను (మిగతా 7లో)




వైకాపా అభ్యర్థులకు బీ-ఫారాలు అందజేస్తున్న రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి, చిత్రంలో పార్టీ నేతలు ధర్మాన ప్రసాదరావు, బొత్స సత్యనారాయణ తదితరులు

అభివృద్ధే మా ఎజెండా

- కాకినాడ వాసులు మావైపే ఉంటారు
- నగర పాలక ఎన్నికల్లో తెదేపా విజయం ఖాయం
- కాంగ్రెస్ సంప్రదాయ ఓటు బ్యాంకు తెలుగుదేశానికే
- 'ఈనాడు' ముఖాముఖిలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు

ఈనాడు, కాకినాడ



'అభివృద్ధే ఎజండాగా ప్రజల ముందుకు వెళ్తున్నాం. కాకినాడలో అత్యధిక డివిజన్లు తెదేపా సొంతం చేసుకుంటుంది. అభివృద్ధి చేసే పార్టీ వైపే ప్రజలు నిలుస్తారన్న నమ్మకం మాకుంది. అభివృద్ధికి అడ్డుపడే పార్టీలను ప్రజలు కోరుకోరనే విశ్వాసంతో ఉన్నాం' అని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. గత మూడేళ్లలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం ఉందని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. కాకినాడ నగరపాలక ఎన్నికల్లో తెదేపా ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్న ఆయన ఎన్నికల్లో విజయావకాశాలపై బుధవారం 'ఈనాడు' ముఖాముఖిలో వివరించారు.

-వివరాలు 13లో

మృత్యువుతో పోరాడి ఓడిపోయాడు

సుధీర్‌వర్మ మృతితో విషాదం



కుమారుని మృతితో రోదిస్తున్న తల్లి మంగాలక్ష్మి, కుటుంబ సభ్యులు, (అంతర చిత్రం) సుధీర్‌వర్మ

-వివరాలు 12లో

ఊసుల...

మానసిక వికాసానికి క్రీడలు అవసరం



రాజమహేంద్రవరంలో బుధవారం అండర్-13, 15 విభాగాల్లో రాష్ట్రస్థాయి అంతర జిల్లాల షటిల్ బ్యాడ్మింటన్ పోటీల ప్రారంభం సందర్భంగా ప్రదర్శన నిర్వహిస్తున్న నిర్వాహకులు, క్రీడాకారులు

-వివరాలు 11లో

CLASSIFIEDS

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS



AGRIBUSINESS

పశువులకు, చేపలకు, ఈము పక్షులకు, నాణ్యమైన స్వచ్ఛమైన ఎక్స్‌పోర్ట్ క్వాలిటి ప్రత్తి గింజల చెక్క అమ్మబడును. రాఘవేంద్ర ఆయిల్ & ఆగ్రో ప్రోడక్ట్స్, చేబ్రోలు. ✆ 92465 24659.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

చేపల మేతల కొరకు డీలర్స్ కావలెను. DOB స్లపయర్స్‌కు సువర్ణ అవకాశం. 20% తో DOB కి ఆల్టర్నేట్ (20% అధికమైన) ప్రోడక్ట్ కొరకు. ✆ 70936 73914, 73964 44432.

BUSINESS OFFER

పార్టనర్స్ కావలెను. Rjy, Kkdలో మార్బుల్స్, గ్రానైట్స్, శానిటరీ మరియు మాడ్యులర్ కిచెన్స్ వ్యాపారం నందు 10 లక్షలు ఆపైన పెట్టుబడి పెట్టగల వ్యాపార భాగస్వాములు కావలెను. ✆ 93932 99666, రాజమండ్రి.

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ఉంటూ పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరకు ఇస్తాం, తయారైన సరకు మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. Cont: సాయివిగ్నేష్ ఏజెన్సీస్. ✆ 90302 68788.

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే ఉంటూ ప్లాస్టిక్ వస్తువులు (మూతలు) తయారు చేయండి, తయారైన సరకు మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. ✆ 90302 68788, రాజమండ్రి.

COMPUTER EDUCATION

ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు. కోర్సులు: Tally, DTP, M.S.Office, CTTC, PGDCA, టైలరింగ్ అడ్మిషన్లు జరుగుచున్నవి. G.Tek Computers, అమలాపురం, బ్యాంక్ స్ట్రీట్, Opp: గ్రాండ్ హోటల్, ✆ 98496 54445.

EDUCATION

CERTIFICATION FOR Private Jobs Exams in Nov/Dec, 10th, Inter, ITI, Degree, PG, Polytechnic, B.Tech, M.Tech, Paramedical, Agriculture, Textile Cources. Cont: Abdul Gafhoor, Rjy. Cell: 80999 09697.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647,79953 92747.

మీ ఇంట్లో త్రాగుడుకు బానిసైన వారు ఉన్నారా? త్రాగేవారికి తెలియకుండా త్రాగుడు గ్యారంటీగా మాన్పించవచ్చు. ఈ మందుతో వేలాదిమంది త్రాగుడు మానేశారు. సంప్ర: 96660 70552, 96664 91238.

WEIGHT LOSS CENTERS

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తోడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. ✆ 7207923776

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీనివాస ఓల్డేజ్ హోం & హోం కేర్ సర్వీస్: వృద్ధులు, బెడ్ పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96401 76677, 95537 86677.

REAL ESTATE

HOUSE FOR SALE

బిల్డింగ్స్ ఫర్ సేల్
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు ఆఫర్ రాజమండ్రి ఈస్ట్ రైల్వేస్టేషన్ దగ్గరలో DTCP అప్రూవ్డ్ 4 పోర్షన్స్ రేకుల షెడ్ అమ్మకం 60 అ॥ రోడ్డులో & హుకుంపేట, బొమ్మూరు, రాజవోలులలో ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ అమ్మకం కలవు.
97019 24742
93466 94582

LAND FOR SALE

బిక్కవోలు గ్రామం, సినిమాహాలు పక్కన 281 Cents + 1.60 Cents, మురారి గ్రామం NH-16కు 100 అడుగులు దూరంలో 111 Cents, పందలపాక గ్రామం నుండి ఊలపల్లి వెళ్లు రోడ్‌లో 220 Cents Commercial Land అమ్మబడును. ✆ 92480 88831.

PLOT FOR SALE

ఫ్లాష్... ఫ్లాష్... Rjy GUDA (గోదావరి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) పరిధిలో కాబోయే Smart City 6 Lines హైవే (NH-16)కి GIET/GSL మెడికల్ కాలేజ్/ నన్నయ యూనివర్శిటీకి అతి దగ్గరలో తక్కువ రేట్లకే Open Plots ★ 90% బ్యాంక్ లోన్, 40 వేలకే అగ్రిమెంట్ సదుపాయంతో కలవు. (వెంచర్ క్లోజింగ్ ఆఫర్). ★ మొదటి 10 మంది కస్టమర్స్‌కు 4 గ్రా॥ గోల్డ్ క్వాయిన్ ఉచితం. ✆ 93901 15555, 73829 28298.

గోదావరి గార్డెన్స్ 30 ఎ॥ల లేఅవుట్‌నందు 120 చ॥గ॥ల ఇంటిస్థలం చ॥గ॥ 1కి రూ. 3,800/-లకే పూర్తి డెవలప్‌మెంట్‌తో ఎయిర్‌పోర్ట్‌కి అతి చేరువుగా కేవలం 2,50,000లకే స్పాట్ రిజిస్ట్రేషన్. ఆపై E.M.I. పద్ధతిలో చెల్లించవచ్చు. 6 సం॥లు ఫ్రీ మెయింటెనెన్స్ ద్వారా తిరిగి ఆదాయం పొందే అవకాశం. ✆ 92466 44806, 77940 16946.

విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్డు, ఇన్నర్ రింగ్‌రోడ్డు దగ్గర ప్లాట్లు. చ.గ. రూ. 4,900/-, 8,200/- మీ సొంతం. సంప్ర: 96403 08635.

రాజమండ్రి అతిదగ్గరలో నామవరం ఊరిని ఆనుకుని DTCP అప్రూవ్డ్ అన్ని ఫేసింగ్‌ల ప్లాట్స్ అమ్మకం. పొలంపై ఫైనాన్స్ సౌకర్యం కలదు. ✆ 76600 54949, 83414 22111.

మోరంపూడి, దివాన్‌చెరువు, రాజానగరం నందు ఇండ్ల స్థలములు 165, 200, 220, 240, 267 గ॥ బ్యాంకు లోన్ సదుపాయంతో సువర్ణభూమి లే-అవుట్ నందు అమ్మకానికి కలవు. ✆ 90005 72238, 89777 76060.

రాజమండ్రి – కోలమూరు, లారల్ హై ఇంటర్నేషనల్ స్కూల్ ఎదురుగా 111 చ॥గ॥ (25x40) E&W స్థలాలు & మండపేట - బ్యాంక్ కాలనీలో W/F 112 చ॥గ॥ (26x39) స్థలం అమ్మబడును. ✆ 97038 93333 & 97032 85353.

RJY పరిధిలో "దివాన్‌చెరువు", BVC కాలేజ్ ఎదుట, రాజానగరంలో గల మా DTCP ప్లాట్లు 40 మరియు 33 అ॥ల తారు రోడ్డు, 100% లోన్ సౌకర్యం, Spot రిజి॥ కలవు. ✆ 98668 61196.

REPAIRS

LED, LCDలు A/cలు ఫ్రిజ్‌లు, మైక్రోఓవెన్స్ అన్ని కంపెనీల సీనియర్ టెక్నీషియన్‌తో మీఇంటి వద్దనే రిపేరు Specialist: LED, LCDలు గ్యారంటీగా చేయబడును, బాలాజీ ఎలక్ట్రానిక్స్ ✆ 74163 46036.

TO-LET

COMMERCIAL

రాజమండ్రి, ఆర్యాపురం గాంధీ బొమ్మ దగ్గర వ్యాపారాలకు, గొడౌన్‌కు గాని, హాస్పిటల్స్‌కు గాని అనుకూలమైన అన్ని వసతులు గల G+1 బిల్డింగ్ అద్దెకు కలదు. ✆ 93979 03331.

SECONDS SALE

రన్నింగ్‌లో ఉన్న త్రీ ఫ్లేవర్స్ సోడా మెషిన్, చెరుకు రసం మెషిన్, కోన్ ఐస్‌క్రీమ్ మెషిన్, ఫ్రీజర్, కౌంటర్స్, జిరాక్స్ సంబంధించిన అన్ని మెషిన్స్ విడివిడిగా అమ్మబడును. ✆ 97059 46675, 85006 90725.

JOBS

Urgently Require: (1) Retired M.R.O/ R.D.O for Office Works (2) Draftsmen/ Surveyors having Exp. in Land Surveys, Rural Network Roads & Deal with Panchayatraj/ R&B Departments (3) Project Engineers having Diploma/ Engineering Passed in Civil/ Mechanical with Relevant Exp E.Mail:jobs@hindustanlng.com and jobs@vfcl.co & Send hard Copy to A.O, Konaseema Gas Power Ltd, Deverapalli (Vi) Ravulapalem. EG Dist ✆ 9492427526.

Wanted Female Admin And System Operator - 1 Education : Graduation, Freshers Also Apply Contact: 9494575284.

WANTED Teaching Staff for a well reputed Junior College in Rajahmundry. Maths - J.L (A&B Subjects), Experience (0-2 years), Exp. Salary (5,000-7,000). Physics Lecturer Experience (1-5 years), Exp. Salary (6,000-11,000). Cell: 96182 71992, 78425 15136.

Wanted Managers with Experience in Recoveries for Banks. Mail: kishoregopalss@gmail.com ✆ 90306 20000 (10 to 6 pm).

Service Girls & Front Office Executives in our Chinese Restaurant. Good Looking & Best Performance. Opp: Karur Vysya Bank, Tilak Rd, Rjy, Int: 12 pm to 3 pm. ✆ 77801 11594.

Wanted Attenders Work at School, Kakinada, Contact Cell: 98857 76555, 87902 94729.

WANTED Front Office Assistant at Rjy, Quf: MCA or B.Tech Computers. Contact. Cell: 76749 99906.

అర్జెంట్‌గా కావలెను. హైద్రాబాద్, రాజమండ్రి, వైజాగ్, నక్కపల్లిలో ప్రముఖ MNC ఫార్మాసిటీ కం॥లో హెల్పర్స్, ప్యాకర్స్, సెు॥గార్డ్స్, టెలికాలర్స్ కావలెను. అ: 5th - డిగ్రీ. జీ॥ 12,600/- to 18,000/- ✆ 7661801231

10th to డిగ్రీ (P/F) మా కంపెనీలో జాబ్ చేయుటకు 30 మంది యువకులకు అవకాశం. వేతనం కేటగిరిని బట్టి నిర్ణయించెదరు. రూమ్ ఫ్రీ, ఫీజు లేదు. ✆ 90100 76432.

డైరెక్ట్ జాబ్ నర్సింగ్ కేర్, పేషెంట్ కేర్ (M/F) స్టాఫ్ కావలెను. జీ॥ 8000-16000/- వరకు ఉచిత వసతి + భోజనం చదువున్నా లేకున్నా ✆ 9966310431/ 9010137634.

రాజమండ్రి ప్రముఖ రెస్టారెంట్‌లో పనిచేయుటకు వెయిటర్స్, స్టివార్డ్స్, సూపర్‌వైజర్స్, క్యాషియర్, కుక్ & అసిస్టెంట్స్ కావలెను. Cont: 96426 34999, 70136 12646.

కాకినాడ, సర్పవరం జంక్షన్, సూర్య హాస్పిటల్ పక్కన ఆరోగ్య మెడికల్స్‌కు సీనియర్ సేల్స్‌మేన్స్, సేల్స్ ఉమెన్స్ కావలెను. సీనియారిటీకి తగ్గ జీతం. డా॥ చిన్నిబిల్లి సత్యనారాయణ, ఫోన్: 0884-2346677.

ముసలివారికి మంచాన ఉన్నవారికి 24 గం॥లు సేవలు చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. భోజనం+ వసతి+ జీతం. ✆ 91216 39596, 90630 10428.

రాజమండ్రి, తంటికొండ, కాకినాడ, తునిలలో ప్ర॥ కం॥లు, ATMsలో సెక్యూరిటీ గార్డ్స్, సెు॥సూ॥, డ్రైవర్స్ - జీ: 6500 to 9500/-, రూం+భో+వ. రాజ్ సెక్యూరిటీ, దేవిచౌక్, Rjy, ✆ 93922 69369.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీల్లో స్పాట్ జాయినింగ్. సూపర్‌వైజర్లు, వర్కర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్స్ కావలెను. జీతం: 13,500 - 19,000, రూం + భోజనం ఫ్రీ. ✆ 70975 23055, 70973 22984.

అభినయ AAC బ్లాక్స్ ఇండస్ట్రీ, పుణ్యక్షేత్రం (Rjyకు 5 కి॥మీ॥)లో వర్క్ చేయుటకు ఎకౌంటెంట్, ITI మెకానికల్/ ఫిట్టర్ & వేన్ డ్రైవర్ వెంటనే కావలెను. సంప్ర: 94924 44555.

కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. Tally వచ్చినవారికి ప్రాధాన్యత, మంచి జీతం. శ్రీ కమలప్రియ ఆగ్రో, చందన బ్రదర్స్ వెనుక, దంటువారి వీధి, కాకినాడ, ✆ 0884-2374763.

డెవలప్‌మెంట్ ఆఫీసర్స్-70 పోస్టులు కావలెను. తూ॥గో॥ జిల్లాలోని శ్రీరామ్ గ్రూప్‌లో పార్ట్‌టైమ్‌గా పనిచేయుటకు నిరుద్యోగ యువతీయువకులు, రిటైర్డ్ పీపుల్స్, గృహిణులు, బిజినెస్ పీపుల్స్, ఉద్యోగస్తులు, ఆల్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్, RMP డాక్టర్లు, ల్యాబ్ టెక్నీషియన్స్ మొ॥వారు M/F కావలెను. నెలకు ఆదాయం 30,000 (జీతం + కమీషన్స్ + ఓవర్ రైడింగ్ కమీషన్స్), ఫారిన్ ట్రిప్స్ + గిఫ్ట్స్ కూడా ఇవ్వబడును. ఆసక్తిగల అభ్యర్థులు తమ బయోడేటా, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో, ఆధార్ కార్డ్‌తో సంప్రదించండి. ఇంటర్వ్యూ: 18-8-2017 శుక్రవారం 10 am to 5 pm. శ్రీరామ్ చిట్స్ జోనల్ ఆఫీస్, IInd ఫ్లోర్, కోటిపల్లి బస్‌స్టాండ్ ఎదురుగా, రాజమండ్రి, ✆ 94919 19751, 77023 00291.

పాలకొల్లులో ప్రముఖ మల్టీక్యూషన్ రెస్టారెంట్ నందు పనిచేయుటకు ఇండియన్, చైనీస్, తందూరి మాస్టర్స్ వెంటనే కావలెను. ✆ 94932 21313.

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు, భో+వసతి ఫ్రీ. ✆ 70320 25222.

వెంటనే ఉద్యోగం. పవర్ ప్లాంట్, రెడ్డి ల్యాబ్స్, కూల్‌డ్రింక్స్, నికోమెట్, టైల్స్, టెక్స్‌టైల్స్, పేపర్‌మిల్ కం॥లో పర్మినెంట్ రిసెప్షనిస్ట్, టెలీకాలర్స్, B.Sc. కెమిస్ట్రీ, ITI, డిప్లొమా, ఆల్ ట్రేడ్స్, గార్డ్స్, సూ॥ కావలెను. జీ: 16-26 వేలు, భోజనం, రూం ఫ్రీ. చదువులేనివారికి హెల్పర్స్. సంప్ర: Rjy, 79935 62898 & 96182 18582.

బి.టెక్ జీతం: 14,500/-, ITI జీతం: 14,500, B.Sc., M.Sc., బి.ఫాంసీ, ఫిట్టర్, మెకానికల్, కంప్యూటర్స్, సివిల్, డిప్లొమా, చాక్‌లెట్ కంపెనీ - 10 వేలు. ✆ 93936 64789.

ఆఫీస్‌లో పనిచేయుటకు ఆఫీస్ బాయ్ కావలెను. Quf: 10th, ఇంటర్. ఆటోనగర్, రాజమండ్రి. దివాన్‌చెరువు, ఆటోనగర్, లాలాచెరువు వారు సంప్ర॥ Cont: 94401 79757.

MARKETING / SALES

MARKETING EXECUTIVE WANTED to work in Reputed Industrial Spares Shop. No Experience Needed. Should be willing to Travel East + West Godavari Dists. Contact with photo. Sree Rama Mill Stores, Opp. Hotel Challa Residency, Jos Alukkas Jewellery Opp. Road, T.Nagar, Rjy.

FACULTY / TEACHERS

Wanted Teachers: To teach all Sub for I to V Class, Fluency in Eng must. GTLC EM School, Lalacheruvu, Rajahmundry, ✆ 98497 02543, 85002 64453.

Wanted Experienced J.L. for Maths. Sri Vikas Junior College, Temple Street, Kakinada, Ph: 0884-2362761.

DRIVERS

డ్రైవర్స్ కావలెను. 12 టైర్స్ యాసిడ్ ట్యాంకర్స్‌కు హెవీ లైసెన్స్‌తో పాటు హజర్డ్ యస్(ఎక్స్‌పోజల్) డ్రైవర్స్ ఈ క్రింది నెంబర్‌కు సంప్ర॥ సగ్గొండ, ✆ 80965 66540, 77290 75650.

SECURITY GUARDS

మా సంస్థ తరపున కాకినాడలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ఉచిత వసతి మరియు భోజన సౌకర్యం కలదు. సంప్రదించండి: 8978468797.

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ తూర్పుగోదావరి జోన్ రైతు ధర రూ. 3-59 పై॥
★ గోదావరి జోన్ రైతు ధర రూ. 3-59 పై॥

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఉపాధ్యాయ పురస్కారానికి దరఖాస్తుల ఆహ్వానం

కాకినాడ నగరం: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో వివిధ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయుల నుంచి పురస్కారానికి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎస్. అబ్రహం తెలిపారు. ఇందుకోసం మండల విద్యాశాఖాధికారి పరిధిలోని ఒక ఎస్జీటీ, తత్సమాన ఉపాధ్యాయులు, ఒక ఎల్‌ఎఫ్‌ఎల్ ప్రధానోపాధ్యాయుడు, ఉప విద్యాశాఖాధికారి పరిధిలోని ఒక స్కూల్ అసిస్టెంట్, తత్సమాన ఉపాధ్యాయులు, ఒక ప్రధానోపాధ్యాయుని ప్రతిపాదనలను నిర్ణీత నమూనాలో ఈనెల 29 లోపు మండల, డివిజన్ కమిటీల ఆమోదంతో జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయానికి పంపాలన్నారు. దరఖాస్తు నమూనా జిల్లా విద్యాశాఖాధికారి వెబ్‌సైట్‌లో ఉంచినట్లు డీఈవో తెలిపారు.

మార్గదర్శి చిట్ గ్రూపుల వివరాలు

మండపేట: మార్గదర్శి చిట్‌ఫండ్ మండపేట ఏడిదరోడ్ బ్రాంచిలో ఈ నెలలో అందుబాటులో ఉన్న చిట్ గ్రూపుల వివరాలు ఇలా ఉన్నాయి. అదనపు సమాచారం కోసం సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్: 08855-235282, 231952, సెల్: 96186 61333.

చిట్ గ్రూపు	నెలలు	నెలసరి వాయిదా	చిట్ విలువ
LTCC	50	60,000	30,00,000
FT-KK	40	75,000	30,00,000
FT-D	40	50,000	20,00,000
LT-X	50	20,000	10,00,000
LT-T	50	10,000	5,00,000
TT-T	30	10,000	3,00,000
LTS	50	6,000	3,00,000
LTA	50	3,000	1,50,000
TT-B	30	5,000	1,50,000
FT-W	40	2,500	1,00,000
LT-M	50	2,000	1,00,000
ST-P	25	4,000	1,00,000
LT-G	50	1,000	50,000

ఆర్ఎంఎస్ఏ డీవైఈవోగా సత్యనారాయణ

మామిడికుదురు, న్యూస్‌టుడే: రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ జిల్లా డీవైఈవోగా మామిడికుదురు ఎంఈవో పి.వి.వి. సత్యనారాయణకు పూర్తి అదనపు బాధ్యతలు(ఎఫ్‌ఏసీ) అప్పగిస్తూ రాష్ట్ర విద్యాశాఖ కమిషనరు నుంచి బుధవారం ఆదేశాలు వచ్చాయి. తనకు అప్పగించిన అదనపు బాధ్యతలను అందరి సహకారంతో సమర్థంగా నిర్వర్తిస్తానని ఈ సందర్భంగా స్థానిక విద్యా వనరుల కేంద్రంలో ఆయన తెలిపారు. మండలంలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు ఆయనకు పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు. సఖినేటిపల్లి ఎంఈవో ఎం.రాజేశ్వరితల్లిని రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ ఆదర్శ ఉన్నత పాఠశాలకు మొదటి శ్రేణి ప్రధానోపాధ్యాయినిగా పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించారు.

చంద్రన్న రైతు క్షేత్రాల పరిశీలన



వ్యవసాయక్షేత్రాన్ని పరిశీలిస్తున్న జేడీ ప్రసాద్

అర్తమూరు (మండపేట రూరల్), న్యూస్‌టుడే: అర్తమూరులోని చంద్రన్న రైతు క్షేత్రాన్ని జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు కె.ఎస్.వి. ప్రసాద్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పలు వరిపొలాల్లో హిస్పా పురుగు ఆశించిందన్నారు. పొడి, ఉక్కబోత వాతావరణం ఏర్పడటంతో ఈ పురుగు ఉద్ధృతి పెరిగిందన్నారు. ఆలమూరు సహాయ వ్యవసాయ సంచాలకులు సీహెచ్ కేవీ చౌదరి మాట్లాడుతూ పొలంగట్లపై కందులు వేసుకోవాలని, దీనివల్ల రైతులకు ఆదాయంతో పాటు పొలం సారం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి బి.రవి, ఆత్మ బీటీఎం డాక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడిగా పడాల రంగారెడ్డి

రావులపాలెం గ్రామీణం, : మానవహక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడిగా రావులపాలేనికి చెందిన పడాల రంగారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఆ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్. కరుణాకర్ వద్ద నుంచి నియామకపు ఉత్తర్వులు బుధవారం రంగారెడ్డికి అందించారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరిమార్కెట్

కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	8,600
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ:	
గండేరా	10,000
గటగట	6,000
కొత్తకాయ:	
గండేరా	9,500
గటగట	6,000
నీటికాయ(వెయ్యింటికి):	
పాత(ముక్కుడు)కాయ	7,000 -7,500
కొత్త(పచ్చి)కాయ	8,000-8,200
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలకు	2100
1 కిలోకు	160

రావులపాలెం అరటి మార్కెట్

గెల ఒక్కింటికి

రకం	గరిష్ఠ రూ.	కనిష్ఠ రూ.
కర్పూర	400	200
చక్రకేళి (తెలుపు)	400	150
చక్రకేళి (ఎరుపు)	600	300
అమృతపాణి	400	250
భుషావళి	250	100
దేశవాళి (కూరఅరటి)	350	100

చికెన్ ధర కిలోకు రూ॥లో (వెన్‌కాబ్)

ఫారంరేటు	77-00
రిటైల్ లైవ్	91-00
డ్రెస్డ్	127-00
స్కిన్‌లెస్	150-00

రొయ్యల ధరలు - అమలాపురం

వనామీ ప్రాన్ (కిలో ఒక్కింటికి రూ.లలో)

20 కౌంట్ -	620	42 కౌంట్ -	380	63-70 కౌంట్ -	300
25 కౌంట్ -	520	43-45 కౌంట్ -	350	73-80 కౌంట్ -	280
30 కౌంట్ -	440	46-47 కౌంట్ -	340	83-90 కౌంట్ -	260
32 కౌంట్ -	420	50 కౌంట్ -	340	93-100 కౌంట్ -	240
40 కౌంట్ -	400	51-60 కౌంట్ -	320		

రెవెన్యూ చట్టాల్లో సంస్కరణలు

✦ ప్రభుత్వానికి సమగ్ర నివేదిక ✦ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఏడీజీ చక్రవర్తి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: రెవెన్యూ శాఖలో కాలం చెల్లిన చట్టాల తొలగింపు, అవసరమైన సవరణలు, కొత్త చట్టాలు, గ్రామస్థాయిలో వ్యవస్థాపరమైన పటిష్టీకరణపై ప్రభుత్వానికి సమగ్ర నివేదిక పంపనున్నట్లు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి సంస్థ అదనపు డైరెక్టర్ జనరల్ కేఆర్‌బీహెచ్‌ఎన్ చక్రవర్తి తెలిపారు. కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశ మందిరంలో బుధవారం రెవెన్యూశాఖ అధికారులు, సర్వే శాఖ అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులతో వర్క్‌షాపు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ శాఖ సమర్థంగా పనిచేసేలా మార్పులు రావాల్సి ఉందన్నారు. స్వాతంత్ర్యానికి ముందు, అనంతరం వచ్చిన పలు రెవెన్యూ చట్టాలు సరళీకరించాల్సి ఉందన్నారు. పాలనా పరంగా వచ్చిన మార్పులతో చట్టాలకు చేర్పులు, మార్పులు చేయాల్సి ఉందన్నారు. జిల్లాలో ఇందుకు అవసరమైన సూచనలు, సలహాలు స్వీకరిస్తున్నామన్నారు. ఇటువంటి వర్కుషాపులు నిర్వహణ ద్వారా సమగ్ర నివేదిక రూపొందిస్తామన్నారు. సంయుక్త కలెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ రెవెన్యూ అధికారుల నుంచి సేకరించిన సూచనలతో ప్రత్యేక డాక్యుమెంట్ రూపొందించి అందజేస్తామన్నారు. ఫేక్ రిజిస్ట్రేషన్లు, డబుల్ రిజిస్ట్రేషన్లు రద్దు చేసేందుకు కలెక్టర్, సంయుక్త కలెక్టర్‌కు అధికారాలు కల్పించాలని సూచించారు. కక్షిదారులు రెవెన్యూ కోర్టులకు సక్రమంగా హాజరు కాకపోవడంతో కేసుల పరిష్కారం జాప్యం అవుతోందన్నారు. సివిల్ కోర్టులు కల్పించినట్లే రెవెన్యూ కోర్టులకు కూడా సమన్లు జారీ చేసే అధికారం ఇవ్వాలన్నారు. ఈసందర్భంగా పలువురు రెవెన్యూ అధికారులు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. సమావేశంలో సంయుక్త కలెక్టర్-2 రాధాకృష్ణమూర్తి, డీఆర్వో జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఏడీజీ చక్రవర్తి



సామర్లకోట రైల్వే స్టేషన్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న రైల్వే అధికారులు

స్వచ్ఛ పక్వాడా విజయవంతానికి కృషి

సామర్లకోట రూరల్, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ పక్వాడా కార్యక్రమం విజయవంతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రైల్వే సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజినీరు కృష్ణమూర్తి తెలిపారు. స్వచ్ఛ పక్వాడా కార్యక్రమాన్ని బుధవారం సామర్లకోట రైల్వే స్టేషన్‌లో ప్రారంభించారు. ఈసందర్భంగా డీఎంఈ మాట్లాడుతూ 15 రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా అన్ని రైల్వే స్టేషన్లలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా స్టేషన్ పరిసరాలు, దుకాణాలు, ప్లాట్‌ఫాంలు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండేలా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. అలాగే రైల్వే కాలనీలు, గృహ సముదాయాలు శుభ్రంగా ఉండేలా ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రణాళికలో భాగంగా తాగునీరు, ఆహారం, మొక్కల నాటడం, వంటి కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా ఆవరణలో అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేసి ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ మాస్టర్ వీఆర్ఎన్ మూర్తి, సీఎన్‌డబ్ల్యూ వీరభద్రరావు, అధికారులు రవికాంత్, డి. శేషగిరిరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై దోపిడీ

పది కాసుల బంగారు హారం చోరీ

రాజమహేంద్రవరం నేరవార్తలు, న్యూస్‌టుడే: భార్యాభర్తలు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా గుర్తు తెలియని ఆగంతకులు పది కాసుల బంగారు హారాన్ని తెంచుకుపోయిన సంఘటన దివాన్‌చెరువు జాతీయ రహదారిపై బుధవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో చోటుచేసుకుంది. హుకుంపేటకు చెందిన గంటా సత్యనారాయణ, ఆయన భార్య సుబ్బలక్ష్మితో కలిసి దివాన్‌చెరువు రాజరాజేశ్వరీ కల్యాణ మండపంలో బంధువుల వివాహ వేడుకకు వెళ్లి తిరిగి వస్తున్నారు. ఈ నేపథ్యంలో దివాన్‌చెరువు జాతీయ రహదారిపై అటవీశాఖ కార్యాలయం సమీపంలో ద్విచక్ర వాహనంపై వచ్చిన ఆగంతక యువకులు సుబ్బలక్ష్మి మెడలోని బంగారు గొలుసులు లాగే ప్రయత్నం చేశారు. ఆమె అప్రమత్తం కావడంతోపాటు మెడలోని బంగారు నగలను చేతితో పట్టుకోవడంతో నక్లస్ చేతిలో ఉండిపోయింది. పది కాసుల హారం ఆగంతకుల చేతిలోకి వెళ్లడంతో లాక్కుని పరారయ్యారు. సంఘటనా స్థలానికి జాతీయ రహదారిపై పెట్రోలింగ్‌లో ఉన్న పోలీసులు చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. ఈ మేరకు బొమ్మూరు పోలీసులు కేసు నమోదు చేశారు.

19 నాటికి లబ్ధిదారులు నమోదు పూర్తికావాలి: కలెక్టర్

కాకినాడ కలెక్టరేట్: జిల్లాలోని నగరాలు, పట్టణాల్లో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, ఎన్టీఆర్ నగర్ పథకం కింద లబ్ధిదారులు నమోదు ప్రక్రియ ఈనెల 19 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన కలెక్టరేట్ నుంచి మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లబ్ధిదారుల నమోదు ప్రక్రియ ఈనెల 15 నాటికి పూర్తి చేయాల్సి ఉండగా, వరుస సెలవులు కారణంగా 19వ తేదీ వరకూ అవకాశం కల్పించామన్నారు. జిల్లాలో 19,432 మంది లబ్ధిదారులకుగాను ఇప్పటి వరకూ 13,731 మంది మాత్రమే నమోదయ్యారని తెలిపారు. మిగతా వారిని 19వ తేదీలోగా నమోదు చేయాలన్నారు. ఆసక్తి చూపని వారి స్థానంలో కొత్తవారిని ఎంపిక చేయాలని ఆదేశించారు. నమోదైన వారికి బ్యాంకుల నుంచి రుణాలు కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో ఏపీటిడ్కో ఎస్ఈ శ్రీనివాసరావు, కాకినాడ మున్సిపల్ కమిషనర్ అలీంబాషా తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల సాగు పెంచాలి

జిల్లాలో కాయగూరల సాగు పెంచాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రా ఆదేశించారు. బుధవారం ఆయన కలెక్టరేట్ నుంచి ఉద్యానవనశాఖ, ఏపీఎంఐపీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ ఏడాది ఉద్యానవ వన పంటల సాగు విస్తీర్ణం పెంచటానికి నిర్ధేశించిన లక్ష్యాలు పూర్తి చేయాలన్నారు. బిందు, తుంపర సేద్యం సాగు పెంచటానికి రైతులకు రాయితీలు సకాలంలో అందజేయాలని సూచించారు. రాయితీతో ఇచ్చే పరికరాలు త్వరగా పంపిణీ చేయాలన్నారు. సమావేశంలో జేసీ-2 రాధాకృష్ణమూర్తి, ఏపీఎంఐపీ పీడీ సుబ్బారావు, ఉద్యానవశాఖ ఏడీలు గోపీకృష్ణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కార్పొరేషన్ ద్వారా బ్రాహ్మణులకు సంక్షేమ ఫలాలు

తిమ్మాపురం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బ్రాహ్మణుల అభ్యున్నతికి 2014లో బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ద్వారా బ్రాహ్మణులందరికీ సంక్షేమ ఫలాలు పారదర్శకంగా అందుతున్నాయని రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర ఉపాధ్యక్షుడు పురుషోత్తమరాజు తెలిపారు. బుధవారం కాకినాడ గ్రామీణంలోని రేపాక గార్డెన్స్‌లో జిల్లా అధ్యక్షుడు సోమసుందరం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పురుషోత్తమరాజు మాట్లాడుతూ బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా రూ. 500 కోట్ల నిధులు రావాల్సి ఉండగా, ఇప్పటివరకు రూ. 285 కోట్లు చెల్లింపులు చేశారు. ఈ అర్ధ సంవత్సరం నుంచి కశ్యప స్కీం త్వరలోనే ప్రారంభమవుతుందని, దీనివల్ల రూ. 30 వేల వరకు చిన్నమొత్తాల రుణాలు లబ్ధిదారులకు అందుతాయన్నారు. 2015-16లో 11 వేల మందికి ఉపకార వేతనాలుగా రూ. 33 కోట్లు సాయం అందించడం జరిగిందని, ఏపీ బ్రాహ్మణ క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీలో ఇప్పటివరకు 4,210 మందికి సభ్యత కార్డులు అందించినట్లు చెప్పారు. తెదేపాకు అనుబంధ సంస్థగా రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన అవతరించిందని, జిల్లాల వారీగా సమన్వయ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అనంతరం జిల్లా సమన్వయ కమిటీ అధ్యక్షుడు పొనుగుపాటి సోమసుందరం, ఉపాధ్యక్షుడు వాడ్రేవు శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులతో పురుషోత్తమరాజు ప్రమాణ స్వీకారం చేయించారు. సమావేశంలో కమిటీసభ్యులు చామర్తి సత్యనారాయణమూర్తి, బుద్ధవరపు చక్రవర్తి, మద్దూరి శ్రీనివాస్, పశుమర్తి సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

చలనచిత్రాలు **తిరుమల** - నేనే రాజు నేనే మంత్రి, **వీర్‌కమల్‌**- లై, **ఆనంద్‌**- లై, **అంజని** - నక్షత్రం, **సంగీత్‌**- నేనే రాజు నేనే మంత్రి, **గీత్‌**- టాయిలెట్‌, **దేవీస్క్రీన్ 1**- నేనే రాజు నేనే మంత్రి, **దేవీస్క్రీన్ 2**- ఫిదా, **దేవీస్క్రీన్ 3**- గౌతమ్‌నంద, **శ్రీప్రియ**- జయ జానకి నాయక, **పద్మప్రియ** - జయ జానకి నాయక, **సిఅండ్‌సి 1**- జయ జానకి నాయక, **సిఅండ్‌సి 2**- జయ జానకి నాయక, **లక్ష్మి** - లై, **మయూరి** - లై, **సత్యగౌరి** - నిన్నుకోరి.

కాకినాడ నగరం

నిన్నటి మార్కెట్ ధరలు (కిలో 1కి ధర రూ.లలో)

టమోటా-42, వంకాయలు-34, బెండకాయలు-28, బీరకాయలు-20, దొండకాయలు-28, కాకరకాయలు-24, పచ్చిమిరప-42, 55, క్యాబేజీ-24, క్యారెట్-30, బీట్‌రూట్-26, చిక్కుడు-100, 60, గోరుచిక్కుడు-26, దోసకాయ-14, ఆనపకాయ-14, 16, ఉల్లి-22, 24, బంగాళా దుంపలు-11, 15, అల్లం-65.

8 విద్యానిలయం...

- డివిజన్ జనాభా 6,970 ✤ పురుషులు 3,481,
- మహిళలు 3,489 మంది ✤ ఓటర్లు 6,635
- పురుషులు 3,278 ✤ మహిళలు 3,355 ✤ ఇతరులు ఇద్దరు

కాకినాడ ఎనిమిదో డివిజన్ విద్యా సంస్థలకు కేంద్రం. పీజీ, డిగ్రీ, ఇంటర్ కళాశాలలతో పాటు ప్రముఖ కార్పొరేట్ పాఠశాలలు, మున్సిపల్ పాఠశాలలు ఉన్నాయి. శాంతినగర్‌లో ఏర్పాటు చేసిన మానవతామూర్తి మదర్ థెరెస్సా విగ్రహం నగరానికే ఓ ప్రత్యేక ఆకర్షణ.

● **వీరిదే హవా:** ఇక్కడి కార్పొరేటరు సీటును ఓసీ మహిళకు కేటాయించారు. ఈ డివిజన్లో బీసీ ఓటర్లు అధికం. 6,635 మంది ఓటర్లకు గాను బీసీలు 3,095 మంది ఉన్నారు. ఎస్సీలు 775, ఎస్టీలు 1373 మంది, ఇతర సామాజిక వర్గీయులు 2,753 మంది ఉన్నారు.

● **ప్రధాన ప్రాంతాలు:** బీవీఎస్ పాత్రుడు వీధి, శ్రీ విద్య కాలనీలో కొంత భాగం, నీలం వారి వీధి, బాలాజీ వీధి, వెంకట్ నగర్, శాంతినగర్, కన్నయ్యకాపునగర్, కొత్తకాకినాడ, అయోధ్య నగర్, మున్సిపల్ ఉద్యోగుల వీధి, బాల వెంకటేశ్వరనగర్, ఇందిరా కాలనీ, సాంబమూర్తినగర్, మిలటరీ రోడ్డు

● **ఇదో ప్రత్యేకత:** నగరంలోనే ప్రముఖంగా వినబడే మిషనరీ వైద్యశాల ఫౌండేషన్ ఆసుపత్రి ఈ డివిజన్‌లోదే. నామమాత్రపు రుసుముతో ఇక్కడ రోగులకందే సేవలు కార్పొరేట్ ఆసుపత్రులను మించి ఉంటాయి. నిష్ణాతులైన వైద్య బృందం రోగులకు వైద్య సేవలందిస్తుంటారు.

● **ఇవీ సమస్యలు:** మంచినీటి నుంచి పారిశుద్ధ్యం వరకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు వాపోతున్నారు. పందులు, దోమల సంచారం అధికం.



నగరానికే ఆకర్షణ శాంతినగర్‌లో మదర్ థెరెస్సా విగ్రహం

విద్యాలయాలు అధికం కావడంతో బస్సుల కారణంగా ట్రాఫిక్ ఇటీవల ఎక్కువైంది. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించే వ్యవస్థ లేకపోవడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

● **ఇదీ డిమాండ్:** ఈ డివిజన్‌లో ఉప్పరపాకల్లో నివసిస్తున్న 300 నిరుపేద కుటుంబాలు ఎన్నో ఏళ్లుగా తమకు ఇళ్లు కేటాయించాలని నాయకులకు విన్నవిస్తున్నాయి. ఎంపిక కానున్న అభ్యర్థి తమ సమస్యలు పరిష్కరించే వారై ఉండాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

– న్యూస్‌టుడే, బాలాజీ చెరువు(కాకినాడ)

నగర కాకినాడ నాడి 2017

విశాల రహదారులు... ప్రశాంత వాతావరణం 9

- జనాభా 6,176 ✤ పురుషులు 3,107 ✤ మహిళలు 3,069 ✤ ఓటర్లు 4,356
- పురుష ఓటర్లు 2,207 ✤ మహిళా ఓటర్లు 2,148, ✤ ఇతరులు 1 ✤ బీసీలు 2,097 ✤ ఎస్సీలు 143
- ఎస్టీలు 4 ✤ ఇతర సామాజిక వర్గీయులు 2,112

కాకినాడ నగరంలోని 9వ డివిజన్‌ది ఓ ప్రత్యేక స్థానం. విశాలమైన రహదారులు, ప్రశాంత వాతావరణం ఇక్కడి ప్రత్యేకతలు. నగరపాలక సంస్థ ఎన్నికల్లో హేమాహేమీలు పోటీలో ఉన్నారు. ఈ డివిజన్ కార్పొరేటరు స్థానాన్ని ఓసీ జనరల్ విభాగంలో పురుష అభ్యర్థికి కేటాయించారు.

● **ప్రధాన ప్రాంతాలివి:** పళ్లంరాజునగర్, సత్యనగర్, రాజారామ్‌మోహన్‌రాయ్ నగర్, దుర్గానగర్, లక్ష్మినగర్, భూపతినగర్, రాధానగర్, గొడారిగుంట, సీతారామ్‌నగర్, రాజారామరత్న నగర్, దుర్గానగర్

● **ఇవీ ప్రత్యేకతలు:** 9వ డివిజన్ పరిశ్రమలకు అతి దగ్గరి ప్రాంతం. ఇదే డివిజన్‌లో ఉన్న పళ్లంరాజు నగర్‌లో షిప్పింగ్ సంస్థలు అధికసంఖ్యలో ఉన్నాయి. ఇక్కడి జనాభాలో ధనవంతుల సంఖ్యకు సమానంగా నిరుపేదలూ ఉన్నారు.

● **సమస్యలివీ:** డ్రైనేజీ సమస్యతో పాటు పారిశుద్ధ్య సమస్యా వేధిస్తుంది. దోమల బెడదా ఎక్కువే. మంచినీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. మున్సిపల్ కుళాయిల్లో వచ్చే మంచినీరుది పచ్చటి రంగుతో పాటు సహించలేని ఓ రకమైన రుచి. డివిజన్ వాసుల ప్రధాన సమస్య విద్యుత్ కోతలు. డి3 విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో ఉన్న 9వ డివిజన్ ప్రాంత వాసులకు విద్యుత్ కోతలతో నిత్యం నరకమే. పలుమార్లు విన్నవించినా డి3 అధికారులు కనీసం సమస్య పరిష్కారానికైనా చొరవచూపలేదని ప్రజలు వాపోతున్నారు. వర్షం వస్తే మునిగిపోవడం మరో సమస్య. డ్రైనేజీ వ్యవస్థ పటిష్ఠంగా లేకపోవడమే సమస్యకు ప్రధాన కారణం. పరిశ్రమలకు అతి దగ్గర ప్రాంతం కావడం పలు సందర్భాలలో ప్రమాదాలు జరుగుతుండడం ప్రాంత వాసుల భద్రతకు గొడ్డలిపెట్టుగా మారింది.



9వ డివిజన్ గొడారిగుంటలో అంబేద్కర్ విగ్రహం

● **ఇవి సమకూర్చాలి:** డివిజన్ ప్రజల సౌకర్యం కోసం పలు సౌకర్యాలు సమకూర్చవలసి ఉంది. గ్రంథాలయాన్ని నిర్మించాలని ఈ ప్రాంత విద్యార్థులు, నిరుద్యోగుల ఆకాంక్ష. మంచినీటి సౌకర్యాన్ని మెరుగుపర్చాలంటూ ప్రజలు కోరుతున్నారు. విద్యుత్ కోతలను నియంత్రించాలని, వైద్యం, విద్యా సదుపాయాలు మెరుగుపర్చే నేత తమ నాయకుడిగా రావాలని ప్రజల అభిలాష. డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిస్తే ముంపు ఉండదని సూచిస్తున్నారు.

తోడు... నీడ

కాకినాడ నగరపాలక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లు 50 శాతం అమలు చేస్తుండడంతో ఈసారి అంతటా వారి హవా కనిపిస్తోంది. కార్పొరేటర్లుగా నగరపాలక సంస్థ పాలక మండలిలో అడుగుపెట్టాలని భావించినా... రిజర్వేషన్లు అనుకూలంగా రాకపోవడంతో పలువురు నాయకులు తమ సతిని రంగంలోకి దించారు. బుధవారం బీ-ఫారాలు అందించటానికి ఇలా సాయం చేశారు.

- ఈనాడు, కాకినాడ



27వ డివిజన్ తెదేపా అభ్యర్థి రాజాన మంగారత్నం మెడలో కండువాను సర్దుతున్న భర్త



బి-ఫారాన్ని అందించే ముందు ముహూర్తం చూస్తున్న 39వ డివిజన్ వైఎస్‌ఆర్‌సీపీ అభ్యర్థి బాదం మంగారత్నం భర్త



'గురు'ంచుకోండి- తెదేపా ఎన్నికల గుర్తు సైకిల్‌పై తిరుగుతూ ఓట్లను అభ్యర్థిస్తున్న 16వ డివిజన్ తెదేపా అభ్యర్థి మల్లాడి గంగాధరరావు.

ఆ ఎనిమిదిపై ఆఖరి వరకూ ఉత్కంఠ

కాకినాడ కలెక్టరేట్: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో వైకాపా అభ్యర్థుల ఎంపిక ఆఖరి వరకూ ఉత్కంఠ రేపింది. మంగళవారం రాత్రి 10.30 గంటల సమయంలో 40 మంది అభ్యర్థులతో తొలిజాబితా విడుదల చేసిన వైకాపా నేతలు, బుధవారం మధ్యాహ్నం 12.30 గంటల వరకూ మిగిలిన ఎనిమిది మంది అభ్యర్థులను ఖరారు చేయలేకపోయారు. నామపత్రాల ఉపసంహరణకు బుధవారం మధ్యాహ్నం 3 గంటల వరకే సమయం ఉండటంతో వైకాపా నుంచి నామినేషన్లు వేసిన ఆ ఎనిమిది డివిజన్ల వైకాపా అభ్యర్థులు ఉత్కంఠకు లోనయ్యారు. 1వ డివిజన్ నుంచి వాసిరెడ్డి సూరిబాబు, 2వ డివిజన్ నుంచి సంగిశెట్టి జహ్నవి, 3వ డివిజన్ నుంచి జి.వెంకటేశ్వరరావు(స్టీఫెన్), 16వ డివిజన్ నుంచి పేర్ల జోగారావు, 18వ డివిజన్ నుంచి కోనాడ సత్యనారాయణ, 28వ డివిజన్ నుంచి వాసిరెడ్డి వరలక్ష్మి, 33వ డివిజన్ నుంచి బోరా అరుణ, 49వ డివిజన్ నుంచి రమనాతి మురళీలను వైకాపా అభ్యర్థులుగా ఖరారు చేసి, వారికి బీ-ఫారాలు అందజేశారు.

ఒక్క అవకాశం ఇవ్వండి: సీపీఐ

జగన్నాథపురం: కార్పొరేషన్ ఎన్నికల్లో నగర ప్రజలు ధన రాజకీయాలకు స్వస్తి పలికి, జన రాజకీయాలకు అవకాశం ఇవ్వాలని, వామపక్షాలకు ఒక్క అవకాశం ఇవ్వాలని సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు కోరారు. బుధవారం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ సీపీఐ పోటీ చేస్తున్న 8, 9 వార్డుల్లో అన్ని వర్గాల ప్రజలు మద్దతుగా ఓటు వేయాలన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థులు వీరే

కాకినాడ కలెక్టరేట్: ఎన్నికల్లో 17 డివిజన్ల నుంచి పోటీచేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి.

డివిజన్	అభ్యర్థి పేరు
1	తుమ్మలపల్లి సత్య అనంతలక్ష్మి
2	పిల్లి యుగ్మావతి
9	కడియాల శ్రీనివాసరావు
11	బలగ నాగమణి
13	కొప్పిశెట్టి సోమశేఖర్
16	కోనాడ పద్మావతి
22	మట్టా సత్యనారాయణ
23	రామ్‌దేవ్ జ్యోతి
24	బత్తిన లలిత
31	కంభం ఇందిర
32	మహ్మద్ సుల్తానా
35	రేలంగి సత్యనారాయణ
38	పి.కోమలదేవి
39	ఎం.రామలక్ష్మి
46	మదిర సాయిప్రకాశ్
47	పిట్టా ప్రసన్నకుమారి
50	పిల్లి సతీష్

అభివృద్ధికి నిరోధకం వైకాపా: ఎంపీ

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: వైకాపా అభివృద్ధికి నిరోధకంగా మారిందని కాకినాడ ఎంపీ తోట నరసింహం అన్నారు. అటువంటి పార్టీని ఆదరిస్తే ఎక్కడి సమస్యలు అక్కడే ఉంటాయన్నారు. స్థానిక 12వ డివిజన్ పర్లోవపేటకు చెందిన వైకాపా నాయకుడు రాగిటి సత్తిబాబు తన అనుచరులతో కలిసి తెదేపాలో చేరారు. ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు స్వగృహంలో బుధవారం ఈ కార్యక్రమం జరిగింది. జిల్లా తెదేపా అధ్యక్షుడు నామన రాంబాబు, ఎంపీ తోట నరసింహం, ఎమ్మెల్యే వనమాడి సమక్షంలో ఆయన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా అభివృద్ధిని అడ్డుకుంటోందన్నారు. రాగిటి సత్తిబాబు మాట్లాడుతూ నగరంలో వనమాడి హయాంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి తెదేపాలో చేరుతున్నట్లు ప్రకటించారు.



సత్తిబాబును తెదేపాలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ నరసింహం, చిత్రంలో ఎమ్మెల్యే వనమాడి తదితరులు

కాకినాడ నగరం

విద్యార్థి దశలో కష్టపడితే సుఖపడతారు

గాంధీనగర్: ప్రస్తుత సమాజంలో విద్యార్థులపై సెల్‌ఫోన్, టీవీ, సినిమాల ప్రభావం ఎక్కువగా ఉందని వ్యక్తిత్వ వికాస నిపుణుడు గంపా నాగేశ్వరరావు అన్నారు. స్థానిక విద్యుత్నగర్‌లోని శ్యామ్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బుధవారం వ్యక్తిత్వ వికాసంపై బుధవారం ఆయన శిక్షణ ఇచ్చారు.

ఇగ్నో డిగ్రీలో చేరే ఎస్సీ, ఎస్టీలకు ఫీజు రాయితీ

గాంధీనగర్: ఇగ్నోలో 2017 ప్రవేశాలకు మాస్టర్స్, డిగ్రీ, పీజీ డిప్లమో, డిప్లమో కోర్సుల్లో ప్రవేశాలకు ఆఖరుతేది ఈనెల 18తో ముగియనుందని ఐడియల్ కళాశాల ప్రాంగణంలోని ఇగ్నో స్టడీసెంటర్ కోఆర్డినేటర్ టి.సత్యనారాయణ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు కోర్సు ఫీజులో రాయితీ ఉందన్నారు.

రైల్వే సమాచారం



భానుగుడి సెంటర్: కాకినాడ పోర్టు, టౌన్ రైల్వే స్టేషన్ల నుంచి వివిధ ప్రాంతాలకు ప్రతి రోజూ రైళ్లు బయలుదేరుతున్నాయి. టౌన్ స్టేషన్ నుంచి బయలుదేరే రైళ్ల వివరాలిలావున్నాయి.

నెంబరు	పేరు	వెళ్లే ప్రాంతం	రోజులు	సమయం
17204	ఎక్స్‌ప్రెస్	భావ్‌నగర్	గురు	04.00
57255	పాసింజర్	విశాఖపట్నం	ప్రతి రోజు	04.40
57232	పాసింజర్	విజయవాడ	ప్రతి రోజు	04.55
17206	ఎక్స్‌ప్రెస్	సాయినగర్ షిర్డీ	సోమ, బుధ, శని	06.15
57458	పాసింజర్	తిరుపతి	ప్రతి రోజు	07.10
17221	ఎక్స్‌ప్రెస్	ముంబయి	బుధ, శని	08.55
17644	సర్కార్	చెన్నై(చెంగల్‌పేట)	ప్రతి రోజు	14.33
17210	శేషాద్రి	బెంగళూరు సిటీ	ప్రతి రోజు	17.35
12775	కోకనాడ	సికింద్రాబాద్(ఏసీ)	ఆది, మంగళ, గురు	20.10
12737	గౌతమి	సికింద్రాబాద్	ప్రతి రోజు	20.33
77271	పాసింజర్	కోటిపల్లి	మంగళవారం లేదు	9.30

❖ వివిధ ప్రాంతాల నుంచి కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్‌కు చేరుకునే రైళ్ల వివరాలు:

నెంబరు	పేరు	ప్రాంతం	రోజులు	సమయం
17209	శేషాద్రి	బెంగళూరు సిటీ	ప్రతి రోజు	06.45
12738	గౌతమి	సికింద్రాబాద్	ప్రతి రోజు	06.50
12776	కోకనాడ	సికింద్రాబాద్(ఏసీ)	సోమ, బుధ, శుక్ర	07.20
17643	సర్కార్	చెన్నై ఎగ్మోర్	ప్రతి రోజు	09.40
17222	ఎక్స్‌ప్రెస్	ముంబయి	గురు, ఆది	12.42
17205	ఎక్స్‌ప్రెస్	సాయినగర్ షిర్డీ	మంగళ, గురు, ఆది	19.20
57457	పాసింజర్	తిరుపతి	ప్రతి రోజు	19.55
17203	ఎక్స్‌ప్రెస్	భావ్‌నగర్	శని	21.00
57256	పాసింజర్	విశాఖపట్నం	ప్రతి రోజు	21.15
57231	పాసింజర్	విజయవాడ	ప్రతి రోజు	22.18
77277	పాసింజర్	కోటిపల్లి	మంగళవారం లేదు	14.00

అన్ని డివిజన్లలో విజయం సాధించాలి: ఎమ్మెల్యే

సర్పవరంజంక్షన్, న్యూస్‌టుడే: కాకినాడ గ్రామీణ నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్లలో కోట్లాది రూపాయల నిధులతో సీసీ రహదారులు, మురుగు కాలువల నిర్మాణం, ఉద్యానాలు అభివృద్ధి చేస్తున్నాం. అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి అన్ని డివిజన్లలో తెదేపా అభ్యర్థులు విజయం సాధించేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి తెలిపారు. బుధవారం కాకినాడ గ్రామీణం వలసపాకల గ్రామంలో 1, 2, 3, 49, 50 డివిజన్ల అభ్యర్థులకు తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి డివిజన్ల ఇన్‌ఛార్జ్ బండారు సత్యనారాయణతో కలిసి ఎమ్మెల్యే బీఫారాలు అందించారు. 1వ డివిజన్‌కు పేరాబత్తుల లోవబాబు, 2వ డివిజన్ కాలా బిఎస్ఎస్ సత్తిబాబు, 3వ డివిజన్ గుత్తుల అచ్చియమ్మ, 49వ డివిజన్ పాలిక ఉషారాణి, 50వ డివిజన్ పలివెల వెంకటత్రిమూర్తులకు బీఫారాలు ఇవ్వగా వీరంతా రిటర్నింగ్ అధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ఎన్నికల్లో అత్యధిక డివిజన్లలో తెదేపా అభ్యర్థులను గెలిపించి మేయర్ పీఠం కైవసం చేసుకుని ముఖ్యమంత్రికి బహుమతిగా అందించాలన్నారు. 49వ డివిజన్‌లో స్థానిక పరిస్థితులను బట్టి గతంలో ప్రకటించిన అభ్యర్థి స్థానంలో పాలిక ఉషారాణికి బీఫారం ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు రాందేవ్ సీతయ్యదొర, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మట్టా ప్రకాష్‌గౌడ్, పాలిక సూర్యప్రకాష్, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



గ్రామీణ డివిజన్ల అభ్యర్థులకు బీఫారాలు ఇస్తున్న ఎమ్మెల్యే అనంతలక్ష్మి

తెదేపా గెలుపునకు శ్రమిస్తాం'

సర్పవరంజంక్షన్(కరప): కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో తెదేపా అభ్యర్థులను గెలిపించేందుకు కషిచేస్తామని కమ్మ సంఘం నాయకులు తెలిపారు. తమ సామాజిక వర్గానికి ఒక్క డివిజన్ కూడా కేటాయించకుండా తీవ్ర అన్యాయం చేశారని పలువురు నాయకులు ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో తెదేపా అధిష్ఠానం పెద్దలు జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించారు. బుధవారం ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు సమక్షంలో ఐలా అధ్యక్షుడు గోళ్లమూడి అజయ్‌కుమార్, మాజీ ఎమ్మెల్సీ బొడ్డు భాస్కరరామారావు తదితరులు చర్చలు జరిపారు. కమ్మ సామాజిక వర్గానికి తెదేపా ప్రాధాన్యం ఇస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. దీంతో వారు శాంతించి 49వ డివిజన్ నుంచి నామినేషన్ వేసిన గోళ్లమూడి అజయ్‌కుమార్ నామినేషన్ ఉపసంహరించుకున్నారు. ఈ సందర్భంగా అజయ్‌కుమార్ మాట్లాడుతూ తెదేపా పార్టీ ఆవిర్భావం నుంచి సేవలందిస్తున్న కమ్మ సామాజికవర్గానికి కార్పొరేషన్ ఎన్నికల్లో ఒక్క సీటు కేటాయించకపోవడంతో చాలా బాధపడ్డాం. అయితే తెదేపా పెద్దలు భవిష్యత్తులో తమకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో మేమంతా సమష్టిగా తెలుగుదేశం అభ్యర్థుల విజయం కోసం అహర్నిశలు శ్రమిస్తామని తెలిపారు.

22న బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ రాక

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ వేమూరి ఆనందసూర్య ఈ నెల 22న కాకినాడ వస్తున్నారని బ్రాహ్మణ చైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడు భమిడిపాటి శ్రీకృష్ణ తెలిపారు. ఆ రోజు సాయంత్రం 4 గంటలకు వస్తారన్నారు. పిండాల సత్రంలో సాయంత్రం 5 గంటలకు నగరానికి చెందిన పురోహితులతో సమావేశం జరుగుతుందన్నారు. మరుసటి రోజు ఉదయం 10 గంటలకు రామారావుపేటలోని వేదశాస్త్ర పరిషత్ ఆధ్వర్యంలో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు వారోత్సవాలను ప్రారంభిస్తారన్నారు. రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరుగుతుందని శ్రీకృష్ణ తెలిపారు. కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు గణేష్

భానుగుడి సెంటర్, న్యూస్‌టుడే: కడప జిల్లా ప్రొద్దుటూరులో ఈనెల 18నుంచి 20 వరకు జరిగే రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు స్థానిక ఇంద్రపాలెం ఉషోదయ పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థి వై.గణేష్ ఎంపికయ్యాడు. ఇటీవల కాకినాడరంగరాయ వైద్యకళాశాల క్రీడామైదానంలో జరిగిన జిల్లా జట్టు ఎంపికల్లో ప్రతిభ కనబరిచినందుకుగాను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ హిదాయ్‌తుల్లా పేర్కొన్నారు. గతంలోనూ విద్యార్థి రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లోనూ చక్కటి ప్రతిభ కనబరిచాడని గుర్తుచేశారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విజయం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికావాలని ఆకాంక్షించారు.

ప్రకటన

తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ గ్రామ కాపురస్తులు డాక్టర్ శశిధర్ నాగిరెడ్డి గారి భార్య డాక్టర్ శైలజా నాగిరెడ్డి గారు ఇచ్చిన సంజాయిషీ మేరకు తెలియజేయునది ఏమనగా

ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని నా క్లయింటు అయిన డాక్టర్ శైలజా నాగిరెడ్డి గారు లక్కంశెట్టి కేదారేశ్వర రావు గారి వద్ద నుండి క్రయం పొంది 3825/2008 రుగా సర్పవరం రిజిస్ట్రార్ ఆఫీస్‌లో రిజిష్టర్ కాబడియున్నది. ది.15-08-2017 వ తేదీన సదరు స్థలము యొక్క ఒరిజినల్ డాక్యుమెంట్‌ను జిరాక్స్ నిమిత్తం సప్తగిరి స్టూడియో అను జెరాక్స్ సెంటర్‌కు పంపించగా సదరు డాక్యుమెంట్ మొదటి పేజి ఒరిజినల్ పోయినది. మరల నాక్లయింట్ మరియు ఆమె యొక్క సోదరుడు ఎంక్వైరీ చేయగా సదరు జిరాక్స్ షాపు వారు తమకు ఎటువంటి సంబంధము లేదని చెప్పియున్నారు.

నా క్లయింట్ సదరు షెడ్యూలు ఆస్తిని ఎవరికి క్రియం చేయుట కాని, ఋణ సదుపాయం పొందుటకు కానీ జరిగియుండలేదు. ఎవరికైన సదరు డాక్యుమెంట్ యొక్క మొదటి పేజి దొరికినచో ఈ దిగువ తెలిపిన అడ్రసుకు 10 రోజుల లోపుగా తెలియజేయగలరు. మరియు ఎవరైనా ఈ దిగువ షెడ్యూలు ఆస్తి గురించి ఏ విధమైన లావాదేవీలు చేసిన నా క్లయింటుకు సంబంధం లేదు.

షెడ్యూలు: తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ మండలం, కాకినాడ రిజిస్ట్రారులో చేరిన ఇపుడు సర్పవరం సబ్-రిజిస్ట్రార్‌లో చేరిన వలసపాకల గ్రామపంచాయతీకి చెందిన వాకలపూడి శివారు వలసపాకల గ్రామం తాలూకు, రి.సర్వే నెం.159/బి, పూరా య.2.28 సెంటు భూమికి వాకలపూడి గ్రామ పంచాయతీకి వారిచే అప్రూవల్ కాబడిన నెం.13/84రు/ది.20.03.1984వ రిజల్యూషన్ నెం.96/ది.30.03.1984రు గా అప్రూవల్ కాబడిన లేఅవుట్ ప్లాన్ దాఖలా ప్లాటు నెం.23 రు ప్లాను ప్రకారం మరియు భుక్త ప్రకారం చ.గ.342 లు లేక 285.95 చ॥మీ॥ల ఖాళీ స్థలమునకు హద్దులు కొలతల వివరం. **తూర్పు:** అ 44 లు లేక 13.41 మీ. వి.వి.ఎస్.ఎస్.వి.ప్రసాద్ గారి డోర్ నెం.2-125రు గల యింటి తాలూకు ప్రహరీ గోడ, **పడమర:** అ 44 లు లేక 13.41 మీ. రోడ్డు, **ఉత్తరం:** అ 70 లు లేక 21.33 మీ. మందాల వెంకట రమణమ్మ గారి ప్లాటు నెం.24రు స్థలము అందుల డోర్ నెం.2-13రు గల ఇంటి తాలూకు ప్రహరీ గోడ, **దక్షిణం:** అ 70 లు లేక 21.33 మీ. ప్లాటు నెం.22రు స్థలము

సదరు హద్దులు మధ్యస్థమయిన చ॥గ॥342లు స్థలం అందుల మామూలు మార్గములు యావత్తు ఈజిమెంటు హక్కులు సహా

వేమూరి చంద్రమౌళి, బి.వి. సాయి, అడ్వకేట్స్,
67-7-4/7ఏ, ఆంధ్రాబ్యాంక్ దగ్గర, అశోక్‌నగర్,
కాకినాడ-3. సెల్: 98495 45912

ఇదీ... మా ఎజెండా

పార్టీలు... నాయకులేనా... అజెండాలు చెప్పేది. ప్రజలుగా మాకూ ఆ స్వేచ్ఛ ఉంది... అంటున్నారు నగరవాసులు. కార్పొరేషన్ ఎన్నికల్లో కొలువుదీరే పాలక వర్గం నగరానికి సంబంధించి ఏం చేయాలో వారి ఎజెండా ఇలా వివరించారు. ఒక్కక్కరూ ఒకో సమస్యపై స్పందించారు.

- న్యూస్‌టుడే, జగన్నాథపురం

పందులు, కుక్కల బెడద తగ్గించాలి

ప్రస్తుతం నగరంలో పందులు, కుక్కల బెడద అధికంగా ఉంది. నిత్యం వీటివల్ల ఏదో ఒక ప్రమాదం జరుగుతునే ఉంది. దీనిపై పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవడానికి ఏం చేయాలో తెలిసిన పాలకవర్గం ముందుకు వస్తే బాగుంటుంది. ప్రజలు తనపై ఉన్న నమ్మకాన్ని ఒమ్ముకానీయకుండా సమస్యలను పరిష్కరించేవారు రావాలి.

- గోపాలకృష్ణ

రహదారులు బాగుపడాలి



ఎక్కడినుంచో ఇక్కడకు వచ్చి ఓట్లు అడిగి, నెగ్గిన తరువాత కనిపించని నాయకులు మాకు అవసరం లేదు. నగరంలో చాలా ప్రాంతాల్లో రహదారుల పరిస్థితి అధ్వానంగా ఉంది. కొత్త పాలకవర్గంలో హయాంలో రహదారులకు ఓ రూపు ఇవ్వాలి.

- సత్యనారాయణ

ఆట స్థలాలను అభివృద్ధి చేయాలి



కాకినాడ నగరంలో ఆడుకునేందుకు స్థలాలను అభివృద్ధి చేయాలి. యువత పెరుగుతున్న కొద్దీ స్థలాలు తరుగుతున్నాయి. ఖాళీ స్థలాల అభివృద్ధి విషయంలో కొత్తగా కొలువుదీరే పాలకవర్గం చర్యలు తీసుకోవాలి.

- శ్రీహరిరావు

పార్కులు అభివృద్ధి చేయాలి



ప్రస్తుతం మా ప్రాంతంలో చిన్నపాటి పార్కులున్నా వాటిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేవారు లేరు. ఇప్పుడు వచ్చే పాలకవర్గం, నాయకులు ప్రజలు తమ కష్టాలను చెప్పకముందే అక్కడున్న చిన్నపాటి సమస్యలను తెలుసుకుని పూర్తిస్థాయిలో అభివృద్ధి చెసేలా ఉండాలి. పిల్లాపెద్దా అంతా సాయంత్రం వేళ సరదాగా గడిపేలా పార్కులను ఆహ్లాదంగా తీర్చిదిద్దాలి.

- వరహాలరావు

సిటీ బస్సులు తీసుకురావాలి



అభివృద్ధి చెందుతున్న నగరాల్లో పలు ప్రాంతాల్లో రాకపోకలు సాగించేందుకు సిటీ బస్సులు ఉంటాయి. వీటివల్ల ప్రయాణాలు సులభంగా జరుగుతాయి. కాకినాడ అభివృద్ధి చెందుతున్నా నగరంలో సిటీ బస్సులు లేవు. ఆ దిశగా ఎవరూ చర్యలు తీసుకోలేదు. కొత్తగా వచ్చే పాలకవర్గం ప్రజలు కష్టాలను తెలుసుకుని సిటీ బస్సులు తిరిగేలా చర్యలు తీసుకోవాలి.

- రమేష్

రత్నగిరిపై కల్యాణశోభ

అన్నవరం, న్యూస్‌టుడే: రత్నగిరిపై బుధవారం కల్యాణశోభ సంతరించుకుంది. వందల సంఖ్యలో వివాహాలు జరగడంతో భక్తుల సందడి కనిపించింది. ఆలయప్రాంగణం, రోశయ్య, సర్క్యులర్ మండపాలు, సిసి కాటేజీలు, సీతారామ సత్రం, సత్యగిరిపై విష్ణుసదన్ ప్రాంగణాల్లో అధిక వివాహాలు జరిగాయి. దీంతో ఆయా ప్రాంతాలు కళకళలాడాయి. వందల సంఖ్యలో వాహనాలు కొండపైకి రావడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తింది.



రత్నగిరి ప్రాంగణంలో కిటకిటలాడుతున్న భక్తులు

పోడు భూములకు పట్టాలివ్వాలి

రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ

చింతూరు, న్యూస్‌టుడే: మన్యంలో అటవీ, లంక భూములు సాగు చేసుకుంటున్న గిరిజనులకు శాశ్వత పట్టాలివ్వాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం చింతూరు ఐటీడీఏ ఎదుట ధర్నా నిర్వహించారు. చింతూరు నుంచి ర్యాలీ చేపట్టి ఐటీడీఏ ఎదుట ధర్నా చేసి అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి బచ్చెల రమేష్ మాట్లాడుతూ అటవీ హక్కుల చట్టం అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. విలీన మండలాల్లో అనేక మంది గిరిజనులు పోడు భూములపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారని అన్నారు. వరరామచంద్రపురం మండలంలోని పత్తిపాక, తుష్టివారిగూడెంతో పాటు పలు గ్రామాల ఆదివాసీ రైతులు సాగు చేసుకుంటున్న భూముల కోసం అక్రమంగా కేసులు ఎదుర్కోవల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం తక్షణమే పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. అటవీ భూములు సాగుచేసుకుంటున్న ఆదివాసులపై పెడుతున్న అక్రమ కేసులు ఎత్తివేయాలన్నారు. నాయకులు కుంజా దూలయ్య, కంగల బాలుదొర, బాలురెడ్డి, రమణ, లచ్చిరెడ్డి, బాపన్న తదితరులు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన**, 06-30: **అన్నదాత**, 07-00: **ఈటీవీ న్యూస్**, 07-30: **శుభమస్తు**: శిరిడిసాయి అనుగ్రహం కోసం గురువారం పాటించాల్సిన నియమాలు...?, ఇంట్లో ఉండాల్సిన లక్ష్మీప్రదమైన వస్తువులు.., 08-30: **టాలీవుడ్ టైమ్**, 09-00: **ఈనాడు సినిమా: జగన్మోహిని** (నరసింహరాజు, ప్రభ).

మధ్యాహ్నం

12-00: **అభి'రుచి'**: ఘుమ ఘుమలు **'చెనా బీట్‌రూట్ మసాలా'**, మీచేతి వంట **'పాలక్‌పకోడీ కర్రీ'**, **'బీరకాయ బొబ్బర్ల కర్రీ'**, జస్ట్ ఎ మినిట్ **'క్యాబేజ్ శాండ్‌విచ్'** తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2)** (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **జీన్స్–2**(రిపీట్), 05-30: **ఆడాళ్లా మజాకా**: (రావులపాలెం అతివల అల్లరి ఆటల సందడి), 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్)

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతిచినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్**, 09-30: **జబర్దస్త్** (ఖతర్నాక్ కామెడీ షో): వినోదాల విందు... 10-30: **జబర్దస్త్ జల్సాటైం...**

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 ఆనందోబ్రహ్మ రిపీట్
01:15 డీజే రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 ఈ-జంక్షన్ రిపీట్
సాయంత్రం 04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 మైకేల్ మదన్ కామరాజు
09:45 ది బ్రేకప్ కన్సల్టెంట్
10:00 ఆనందోబ్రహ్మ
10:15 డీజే
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్ -(ఉ. 09:30, మ. 2:00, సా. 04:00, రా. 7:00)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30).
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగల దోపిడి (కృష్ణ, దీప), 10-00: మార్నింగ్ షో: అమ్మో బొమ్మ (రాజేంద్రప్రసాద్, ఉమా శంకరి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: వంశానికొక్కడు (బాలకృష్ణ, ఆమని), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: దేవా ది గ్రేట్ (సత్యరాజ్, భానుప్రియ), రాత్రి: 7-00: ఫస్ట్ షో: పంతాలు – పట్టింపులు (శోభన్‌బాబు, వాణిశ్రీ), 10-00: క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీతో గుర్తుకొస్తున్నాయి...

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఎగ్ ఇడ్లీ శాండ్విచ్ & హార్స్ గ్రామ్ సలాడ్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఓట్స్ అండ్ వెజిటబుల్ బాత్ & ఓట్స్ లీఫీ అండ్ ఆలూ పరోటా, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – చల్ల ఉండలు & స్వీట్ పనియారం, ఉ.11.00, రా.10.45: గోరుముద్దలు – మంగుళూర్ బన్స్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – పాలక్ రాజ్మా కర్రీ, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - సగ్గుబియ్యం పెరుగు వడలు & టమోట రోటి పచ్చడి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (గోవన్ – హిందు క్యూసైన్) - గోవన్ కోకోనట్ కేక్, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – పొలకాయలు, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - పొట్లకాయ వడ కర్రీ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఆచారి రోస్టెడ్ చికెన్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (స్కివర్స్ స్పెషల్) – ఆహతీర్ తుకా హష్య & బోహేమనియన్ డ్రెస్సింగ్, మ.1.30, రా.10.00: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - శెనగల బిళ్ళల కర్రీ, మ.1.45, రా.7.30: పెరటి రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ – తెరియాకి చికెన్, మ.2.30: చోటా షెఫ్ – ఎగ్ పకోడీ, సా.5.15: స్నాక్స్ – టమాటో పాస్తా.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360^{0}, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: కడుపులో సునామీ... **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ షిర్డీసాయిబాబా మందిరం సుజాతానగర్, విశాఖ పట్నం, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం,07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360^{0}, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, దేశ్‌ముఖ్, రంగారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: కడుపులో సునామీ... 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 17-08-2017

SVBC (TTD) — **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగళు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 అష్టలక్ష్మి అనుగ్రహం శ్రీ మాచిరాజు కిరణ్, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + లక్ష్మీ నృసింహ కరావలంబస్తోత్రం, 08-00 నేను - నాస్వామి, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - మహారాష్ట్ర, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం..

భక్తి TV — **ఉదయం:** 06-00 సాయి హారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 లక్ష్మీ వైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 సాయిగీతామృతం, 06-00 సద్గురుస్తోత్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 08-30 రామాయణ తరంగిణి, 09-00 లక్ష్మీ కటాక్షం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

Zee తెలుగు — **ఉదయం:** 07-30 శుభమస్తు, 08-00 సినిమా: రెడీ, 11-00 కామెడీ ఖిలాడీలు (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడీ ఖిలాడీలు, 05-00 జైకృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: తులసి.

maa — **ఉదయం:** 06-30 సిల్వర్‌స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 దిన ఫలం - రాశి ఫలాలు, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: నమో వెంకటేశ, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, 04-00 సినిమా: ఊహలు గుసగుసలాడే, **సాయంత్రం:** 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్ .

GEMINI — **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: ముగ్గురు మొనగాళ్ళు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: పందెంకోడి, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు,10-00 సినిమా: శౌర్యం.

పాడి పశువులకు కాల్షియం ప్రాధాన్యం



పాల జ్వరంతో నీరసించిన ఆవు

పాడి పశువులకు అవసరమయ్యే స్థూల ధాతువులలో కాల్షియం ముఖ్యమైనది. పశువు శరీరంలో ఉండే కాల్షియంలో 99 శాతం ఎముకలు, దంతాల నిర్మాణంలో ఉంటుంది. పశువుల శరీరంలో కాల్షియం తగ్గితే నీరసించిపోవడం, ఆకలి మందగించడం లాంటి లక్షణాలు కనిపిస్తాయని పొదిలి పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ కె.బేబిరాణి తెలిపారు.

కాల్షియం పశువు పాల ఉత్పత్తికి, కండరాల సంకోచ, వ్యాకోచాలకు, ఎంజైములు, హార్మోన్లు సక్రమంగా పనిచేయడంలోను, నరాలను ఉత్తేజపరచడంలోను, దెబ్బల నుండి స్రవించే రక్తం గడ్డకట్టడంలోను సహకరిస్తుంది. సాధారణంగా పాడి పశువులకు రోజుకు సుమారు 120 -150 గ్రా. కాల్షియం అందించాల్సి ఉంటుంది.

పచ్చిక బయళ్లలో మేసే, వరిగడ్డి తినే పశువులకు సరిపడా కాల్షియం అందదు. కాయ జాతి పశుగ్రాసాలైన పిల్లిపెసర, అలసంద, జనుము, లూసర్న్ వంటి గ్రాసాలను కనీసం 5-10 కిలోలు మేపినప్పుడు కాల్షియంతోపాటు ఇతర ధాతువులు కూడా అందుతాయి. పశువుల ఆహారంలో కాల్షియం, భాస్వరం ధాతువుల నిష్పత్తి 2:1 ఉంటే అవి సక్రమంగా వినియోగించబడతాయి. పశువుల రక్తంలో, లీటరుకు 80-120 మి.గ్రా. కాల్షియం ఉంటుంది. రక్తంలో ఉండవలసిన ఈ కాల్షియం మోతాదును భాస్వరం ధాతువుతో పాటు ఇతర అంశాలు కూడా ప్రభావితం చేస్తాయి. కాల్షియం ధాతువు లోపం వలన పశువులలో వివిధ రకాలైన రుగ్మతలు కనిపిస్తాయి. అధిక పాల ఉత్పత్తి గల పశువుల్లో కాల్షియం లోపిస్తే పాలజ్వరం వచ్చే ప్రమాదం ఉంది. పశువు నీరసించి ఉంటుంది. ఒక్కోసారి కోమాలోకి వెళ్లి పశువు చనిపోయే ప్రమాదం ఉంది. కాల్షియం తగ్గితే పశువుకు ఇంట్రావీనస్ కాల్షియం ఇంజక్షన్లు ఇవ్వాలి. దాణాలో ఖనిజ లవణ మిశ్రమం రోజుకు 50-75 గ్రాములు కలిపి ఇవ్వాలి. **– న్యూస్‌టుడే, పొదిలి**

కనకాంబరానికి పురుగుల బెడద



తూర్పు, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, తదితర జిల్లాల్లో పూలసాగు ఎక్కువ. కనకాంబరంలో పురుగుల బెడద ఎక్కువని ఉద్యాన అధికారి ఎం.బబిత తెలిపారు. నివారణకు చేపట్టాల్సిన చర్యలను సూచించారు.

నులి పురుగులు: ఇవి మొక్కల వేర్లకు రంధ్రాలు చేసి బుడిపెలను కలుగజేస్తాయి. దీని వల్ల వేర్లు నీటిని, పోషకాలను కావాల్సిన మేర మొక్కకు అందించలేవు. అందువల్ల ఆకులు ముడుచుకుని ఊదా రంగుకు మారుతాయి. మొక్కలు గిడసబారతాయి. పూల పరిమాణం తగ్గుతుంది. నులి పురుగులు చేసిన రంధ్రాల గుండా శిలీంధ్రాలు వేర్లలోకి చేరి ఎండుతెగులు సోకే అవకాశం ఉంది. మొక్కలు ఎండిపోతాయి.

నివారణ చర్యగా నులిపురుగులున్న పొలంలో కనకాంబరం పూలసాగు చేపట్టే ముందు, సూర్యరశ్మీకరణ చేయాలి. నాటేముందు ఎకరాకు 200 కిలోల వేపపిండి వేసుకోవాలి. నాలుగు కిలోల ఫోరేట్ లేదా 10 కిలోల కార్బోఫ్యూరాన్ గుళికలు ఇసుకతో కలిపి చల్లాలి. నులిపురుగులు సోకిన మొక్కల్ని పెరికి నాశనం చేయాలి. బంతి పూలతో పంటమార్పిడి చేస్తే నేలలో నులిపురుగుల సంఖ్య తగ్గుతుంది.

పిండినల్లి: లేత కొమ్మలు, ఆకులు, పూమొగ్గలపై తెల్లని పొర కప్పినట్టుగా ఉండే పురుగులు గుంపులుగా చేరి రసం పీల్చడంతో ఆకులు పసుపురంగుకు మారి మొక్కలు గిడసబారతాయి. ఇవి విసర్జించే తియ్యని పదార్థంపై నల్లని బూజు పెరుగుతుంది. దీని వల్ల ఆకుల్లో కిరణజన్య సంయోగక్రియ జరగక మొక్కల పెరుగుదల తగ్గుతుంది. నివారణకు లీటరు నీటికి 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ కలిపిన ద్రావణాన్ని రెండుసార్లు 15 రోజుల వ్యవధితో పిచికారి చేయాలి.

ఎండు తెగులు: ఈ తెగులు సోకిన నారు నాటడం లేదా సాగుచేసిన పొలంలో శిలీంద్రాలు ఉండటం వల్ల ఈ తెగులు వ్యాప్తి చెందుతుంది. ఈ శిలీంద్రానికి నులిపురుగులు తోడైనప్పుడు మొక్కలు తొందరగా ఎండిపోతాయి. ఆకులు ముందుగా కిందికి వాలుతాయి. తరువాత పసుపు రంగుకు మారి కొమ్మల చివర్లు కిందికి వంగుతాయి. మొదట వేర్ల చివర్ల వద్ద తర్వాత నేల మట్టం వద్ద కాండం కుళ్లిపోతుంది. దీన్ని కాండంకుళ్లు అంటారు. లీటరు నీటికి 3 గ్రాములు కాంటాఫ్ కలిపిన ద్రావణాన్ని మొక్క మొదలు చుట్టూ భూమి తడిచేలా పోసి ఎండు తెగులును నివారించవచ్చు.

– న్యూస్‌టుడే, ఆత్రేయపురం (తూర్పుగోదావరిజిల్లా)

ఎరువుల యాజమాన్యంలో మార్పులు అవసరం: జేడీఏ

పలివెల(కొత్తపేట), న్యూస్‌టుడే: రైతులు పాటిస్తున్న ఎరువుల యాజమాన్యంలో కొద్దిపాటి మార్పులు చేసుకోవాల్సి ఉందని వ్యవసాయశాఖ జిల్లా సంయుక్త సంచాలకుడు కె.ఎస్.వి.ప్రసాద్ అన్నారు. కొత్తపేట మండలం పలివెలలో నిర్వహిస్తున్న చంద్రన్న రైతు క్షేత్రం, పొలం పిలుస్తోంది కార్యక్రమాలను బుధవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా భాస్వరం విషయంలో మార్పు పాటించాల్సి ఉందన్నారు. ఆఖరి దమ్ములో భాస్వరం వేయడం వల్ల వేరు అభివృద్ధి సక్రమంగా జరుగుతుందన్నారు. సరైన సమయంలో కంకివేసే పిలకలు వస్తాయన్నారు. దీనితో పాటు పొటాష్ ఎరువులను రెండు విడతలుగా, నత్రజని ఎరువును మూడు విడతలుగా వేసుకుంటే బీడపిడలను అదుపులో ఉంచవచ్చన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో ఆకు నల్లి ఆశించడం అక్కడక్కడ గమనించామన్నారు. దీని నివారణకు ఎకరాకు డైకోఫాల్ 600 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. మూగుడు(పొడ తెగులు) ప్రారంభ దశలో ఉందని దీనిని అదుపు చేయడానికి పొలం గట్లపై కలుపు లేకుండా చూసుకోవాలన్నారు. ఎకరాకు ఒక కిలో సూడోమోనాస్ లేదా 400 మిల్లీలీటర్లు మెక్సాకొనజోల్ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. అదే విధంగా ప్రతి రైతు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులను వాడాలన్నారు. సూక్ష్మపోషకాలైన జింక్, బోరాన్ లోపాలున్నట్లయితే నూరు శాతం రాయితీపై జింక్, జిప్సం, బోరాన్ అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ సహాయ సంచాలకుడు కె.బాబూరావు, వ్యవసాయ అధికారి వై.మధుబాబు, విస్తరణ అధికారులు జి.కృష్ణమోహన్, ఎంపీఈవోలు సురేష్, రమణ, దుర్గ, రైతులు పాల్గొన్నారు.



క్షేత్రస్థాయి పరిశీలన చేస్తున్న జేడీఏ ప్రసాద్

రూపుమారుతున్న వాడపల్లి

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: వాడపల్లి క్షేత్రం కొత్త అందాలు సంతరించుకొంటోంది. ఆలయ పరిసరాల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. దీని కోసం వాడపల్లి వేంకటేశ్వర స్వామి దేవస్థాన పాలకమండలి ఛైర్మన్ కరుటూరి నరసింహారావు, ఈవో ముదునూరి సత్యనారాయణరాజు ఆధ్వర్యంలో పనులు సాగుతున్నాయి. ప్రస్తుతం నిత్యాన్నదాన పథకంలో భక్తులకు ఇబ్బంది కలగకుండా ఉండేలా అన్నదాన సత్రం ఎదురుగా భారీ షెడ్ ఏర్పాటు చేసే పనులు ప్రారంభించారు. మురుగునీటి పారుదలకు విఘాతం ఏర్పడకుండా ప్రధాన డ్రెయిన్‌లో పూడిక తీత పనులు చేస్తున్నారు. ఆలయంలో ప్రదక్షిణలు చేసే ప్రదేశాల్లో మంచినీటి ఇబ్బంది లేకుండా ట్యాంకులు ఏర్పాటు చేశారు. ఇప్పటికే ప్రభుత్వం లొల్ల నుంచి ఆలయం వరకు రూ.కోట్లాది వ్యయంతో పక్కా సిమెంటు రహదారి నిర్మించింది. మెర్లపాలెం సమీపంలో బ్యాంక్ కెనాల్‌పై రూ.కోటి పైబడి నిధులతో పక్కా వంతెన నిర్మితమైంది. అక్కడ నుంచి వాడపల్లి వచ్చేందుకు పక్కా రహదారి నిర్మించనున్నారు. సర్వే పనులు కూడా పూర్తయ్యాయి. త్వరలో ధ్వజస్తంభాన్ని పునః ప్రతిష్ఠించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. దేవస్థానానికి చెందిన దక్షిణం వైపున ఉన్న పొలంలో భక్తుల విశ్రాంతి మందిరాలు నిర్మించనున్నారు. ప్రదక్షిణలు సులువుగా చేసేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే ఆలయ ముఖద్వారం ఆకర్షించే విధంగా తీర్చిదిద్దనున్నారు.



జాతీయ రహదారిపై వాహనాలకు అడ్డుగా తిష్టవేసిన ఆవులు

ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోరా..?

దివాన్‌చెరువు(రాజానగరం), న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై పశువుల విచ్చలవిడి సంచారం వల్ల ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ రైతులు వాటిని జాగ్రత్త పెట్టుకోవడంలో పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రమాదాలు జరిగితే తమకేంటి, పోతే బయటి వాడి ప్రాణాలు పోతాయ్ లేదా గాయాలవుతాయి అనే కోణంలో ఆలోచిస్తున్నట్లు కనిపిస్తోంది. జాతీయ రహదారిపై విచ్చలవిడిగా తిరిగే పశువులను స్వాధీనం చేసుకుని గోశాలకు తరలిస్తామని అధికారులు హెచ్చరించినప్పటికీ వారిలో చలనం రాకపోవడం, వారికి కొందరు గ్రామపెద్దలు వత్తాసు పలకడాన్ని పలువురు తప్పుపడుతున్నారు. సోమవారం దివాన్‌చెరువు వద్ద జాతీయ రహదారిపై పశువులు అడ్డంగా ఉండి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగించాయి. దానికి తోడు కొందరు వాహనదారులు, ఆటోల వారు వ్యతిరేక దిశలో వెళ్తూ ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తున్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులు కఠినంగా వ్యవహరించి జాతీయ రహదారిపై పశువుల సంచారాన్ని నిరోధించి ప్రమాదాలు జరగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

రాజానగరం, న్యూస్‌టుడే: రాజానగరం బైపాస్ రహదారిలో పెట్రోలు బంకు వద్ద గల సర్వీసు రహదారిలో మంగళవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నీల నూకరాజు చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. ఎస్సై రాజేష్ బుధవారం విలేకరులకు తెలిపిన సమాచారం మేరకు సదరు సర్వీసు రహదారిలో ఎదురెదురుగా వచ్చిన రెండు ద్విచక్రవాహనాలు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగిందన్నారు. గాయపడిన నూకరాజు, మరో వాహనంపై వచ్చిన నీలం వెంకటమహేష్‌ను చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరం ఆస్పత్రికి తరలించామన్నారు. నూకరాజు పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి మంగళవారం సాయంత్రం తరలించారన్నారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి నూకరాజు మృతి చెందాడన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేష్ తెలిపారు.

గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: మండలంలోని పిచ్చుకలంక వద్ద అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి ఆలయం సమీపంలో గోదావరిలో మంగళవారం సాయంత్రం స్నానం చేస్తూ గల్లంతైన యువకుడు గుంజే ఉపేంద్ర(25) మృతదేహం లభ్యమైంది. జాలర్లు గాలింపు చర్యలు చేపట్టగా బుధవారం ఉదయం సమీపంలో శవమై తేలాడు. స్నేహితుడు అచ్యుత్‌కుమార్‌తో కలిసి గోదావరిలో స్నానం చేస్తూ ఉపేంద్ర గల్లంతైన సంగతి విదితమే. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జేమ్సురత్నప్రసాదు తెలిపారు.



ఉపేంద్ర మృతదేహం

పోరు.. హోరు

(మొదటి పేజీ తరువాయి) పిలిపించి మాట్లాడి సర్దుబాటు చేసినట్లు మంత్రి యనమల రామకృష్ణుడు తెలిపారు.

వైకాపాలో తొలగని రెబల్స్.. వైకాపాలో అత్యధిక మంది ఆశావహులు పోటీకి దిగడం, టిక్కెట్ ఆశించిన వారిలో చాలా మందికి బీ-ఫారాలు అందక పోవడంతో రెబల్స్‌గా నిలిచారు. . 48 డివిజన్లలో సుమారు 70 మంది వరకు రెబల్స్‌గా పోటీలో ఉన్నట్లు తెలిసింది. ఈ పరిస్థితి పార్టీ ఎన్నికల కమిటీకి మింగుడు పడటం లేదు. ఇన్‌ఛార్జులుగా వ్యవహరిస్తున్న నేతలు సర్దుబాటు కోసం ఎంత ప్రయత్నించినా గ్రూప్ రాజకీయాల వల్ల నేతల మధ్య సయోధ్య కుదరలేదు. కాకినాడలోని ఓ హోటల్‌లో పార్టీ ముఖ్య నేతలు బుధవారం ఉదయం అభ్యర్థులకు బీ-ఫారాలు అందజేశారు. నామినేషన్ల ఉపసంహరణల గడవు ముగియడంతో పలువురు అభ్యర్థులు తమ నామినేషన్లను యథావిధిగా కొనసాగించారు. మరో వైపు బీ-ఫారాలు అందుకున్న అభ్యర్థులు ఆయా డివిజన్ల పరిధిలో ప్రచారాన్ని ప్రారంభించారు. ఇలా ఉండగా కాంగ్రెస్ పార్టీ తరఫున 17 మంది అభ్యర్థులకు బీ-ఫారాలు ఇచ్చారు. నగరంలో 48 డివిజన్లకు కేవలం 17 చోట్లే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను పోటీలో నిలబెట్టింది. వీరికి కేంద్ర మాజీ మంత్రి పళ్లంరాజు ఆధ్వర్యంలో బీ-ఫారాలు అందజేశారు. మరోవైపు భాజపా పోటీ చేస్తున్న తొమ్మిది డివిజన్లలో పార్టీ తరఫున బీ-ఫారాలు అందని అభ్యర్థులు రెబల్స్‌గా కొనసాగుతున్నారు.

విమానాశ్రయ సమాచారం

జెట్ ఎయిర్‌వేస్: మొదటి సర్వీసు: రాజమహేంద్రవరం- హైదరాబాద్. బయలుదేరు సమయం: ఉదయం 11.15, రెండో సర్వీసు: రాజమహేంద్రవరం- హైదరాబాద్. బయలుదేరు సమయం: మధ్యాహ్నం 2.45

స్పైస్ జెట్: సర్వీసు: రాజమహేంద్రవరం- హైదరాబాద్. బయలుదేరు సమయం: ఉదయం 11.30

ట్రూజెట్: మొదటి సర్వీసు: రాజమహేంద్రవరం- బెంగళూరు. బయలుదేరు సమయం: ఉదయం 9.25 రెండో సర్వీసు: రాజమహేంద్రవరం- హైదరాబాద్. బయలుదేరు సమయం: మధ్యాహ్నం 1.30

-న్యూస్‌టుడే, కోరుకొండ

సర్వీసులో అవాంతరం

కోరుకొండ: రాజమహేంద్రవరం విమానాశ్రయంలో జెట్ ఎయిర్‌వేస్ విమాన సర్వీసుకు అవాంతరం ఏర్పడింది. హైదరాబాద్ నుంచి ఇక్కడికి చేరుకున్న విమాన సర్వీసులో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో మెకానిక్ వచ్చి మరమ్మతులు చేపట్టడంతో తిరిగి హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లింది. సుమారు గంటన్నరపాటు ఈ సర్వీసు ఆలస్యంగా ప్రయాణించింది. ప్రయాణికులు సర్వీసు కోసం నిరీక్షించాల్సి వచ్చింది

పేకాట శిబిరంపై దాడి

రావులపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: రావులపాలెంలో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి అక్కడ ఆట ఆడుతున్న 13 మందిని అరెస్టు చేయడంతోపాటు వారి వద్ద నుంచి రూ.47 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక ఇందిరాకాలనీకి వెళ్లే రోడ్డులో పాత ఎల్.ఐ.సి భవనం సమీపంలో ఒక రహస్య ప్రాంతంలో మంగళవారం అర్ధరాత్రి పేకాట శిబిరం నిర్వహిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడ దాడి చేయగా ఆ సమయంలో పేకాటాడుతున్న వారిని అరెస్టు చేసి, వారి వద్ద ఉన్న నగదు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ విద్యాసాగర్ తెలిపారు.

'బీసీ ప్రజాప్రతినిధులంటే చులకనా..?'

కొత్తపేట, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్న కార్యక్రమాల్లో ప్రొటోకాల్ ఉల్లంఘన జరగడం శోచనీయమని జిల్లా బీసీ సంక్షేమ సంఘ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి సూర్యచంద్రరావు అన్నారు. బుధవారం ఆయన కొత్తపేటలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఆగస్టు 15న జగ్గంపేటలో జరిగిన పలు కార్యక్రమాల ప్రారంభ, శంకుస్థాపన శిలాఫలకాల్లో మూడో స్థానంలో ఉండాల్సిన శాసనమండలి బాధ్య అధ్యక్షుడు రెడ్డి సుబ్రహ్మణ్యం పేరును ఆరో స్థానంలో లిఖించడం దారుణమన్నారు. ప్రొటోకాల్ ప్రకారం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, శాసనమండలి బాధ్య అధ్యక్షుడు, జిల్లా బాధ్య మంత్రి, ఆర్థిక శాఖ మంత్రి తదితర పేర్లు ఉండాలన్నారు. అయితే రెడ్డి సుబ్రహ్మణ్యం పేరును ఆరో స్థానంలో లిఖించారని ఆవేదన వ్యక్తం చేశారు. వెనుకబడిన వర్గాలకు చెందిన వ్యక్తి ఉన్నత పదవులు అధిరోహించడం ఇష్టం లేని కొందరు ఇలా చేశారని ఆరోపించారు.

కళాత్మక భృతి



ఆయన దివ్యాంగుడు. పోలియో కారణంగా రెండు కాళ్లూ చచ్చుబడిపోయాయి. మూడు చక్రాల బండి ఉంటే తప్ప ముందుకు సాగలేని పరిస్థితి. ఎలాగో పదో తరగతి వరకు చదువుకున్నాడు. ఇతరులపై ఆధారపడ కూడదనే లక్ష్యంతో సృజనాత్మకతకు పదునుపెట్టి ఆకర్షణీయకళాఖండాలను తీర్చిదిద్దుతూ నాలుగు రూకలు సంపాదిస్తున్నాడు.

కొబ్బరిబొండాలను అందంగా తీర్చిదిద్దుతన్న విళ్ల రామప్రసాద్

న్యూస్‌టుడే, పి.గన్నవరం

పి.గన్నవరం మండలం నాగుల్లంకకు చెందిన విళ్ల రామప్రసాద్‌కు చిన్నతనంలో పోలియో సోకడంతో రెండు కాళ్లూ చచ్చుబడిపోయాయి. పదో తరగతి వరకు చదువుకున్నాడు. మూడు చక్రాల సైకిల్ ఆధారంగా రోజూ వారీ కార్యక్రమాలు పూర్తి చేస్తుంటాడు. ఎవరిపై ఆధారపడకూడదన్న పట్టుదలతో సొంతంగా డిజైన్ వర్కు చేయడం నేర్చుకున్నాడు. వివిధ సామగ్రి ఎల్‌ను ఉపయోగించి వివాహ వేడుకలు, చిన్నారుల పుట్టిన రోజులు.. ఇలా సందర్భోచితంగా అందమైన కళాఖండాలను రూపొందించి విక్రయిస్తుంటాడు. వివాహ వేడుకల్లో వధూవరుల చిత్రాలతో కొబ్బరి బొండాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతాడు. విసినకర్రలు, పెళ్లి సమయంలో వినియోగించే ఇతర సామాగ్రిని రామప్రసాద్ అందంగా తయారు చేసి విక్రయిస్తున్నాడు. ఆయన తయారు చేసిన కళాఖండాలు ఆకర్షణీయంగా ఉండడంతో పలువురు కొనుగోలు చేస్తున్నారు.



అందమైన విసనకర్ర



వివాహ వేడుక అలంకరణలు



వధూవరులకు మధ్యలో ఉంచే వస్త్రం ఇలా...

రుణం మంజూరు చేస్తే..

నేను సొంతంగా డిజైన్ వర్కు నేర్చుకున్నాను. కాపు కార్పొరేషన్ లేదా వికలాంగుల సంస్థ ద్వారా రుణం మంజూరు చేస్తే నా వృత్తిని అభివృద్ధి చేసుకుంటాను. రుణం కోసం కాపు కార్పొరేషన్‌కు దరఖాస్తు చేసుకున్నా. ఆర్డర్లపై నేను వివిధ సామాగ్రి తయారు చేసి ఇస్తుంటాను.

- విళ్ల రామప్రసాద్, నాగుల్లంక



దేశ ప్రగతి పల్లెలో ఉంటుంది.. ఆ పల్లె భ్రమల్లో ఉండకూడదు.. పథకం వస్తే పట్టుకోవాలి. ఊరిని చక్కపెట్టాలి. గ్రామాభివృద్ధి లక్ష్యంగా ప్రతి పైసాను అందిపుచ్చుకోవాలి. ఇలా చేస్తే నజరానా అందుతుంది. ఉపాధి పథకంలో ఆరు అంశాల్లో నూరు శాతం లక్ష్యాలు చేరుకొంటే రూ. 22 లక్షల నజరానా అందుతుంది. వీటితో ఆ గ్రామం మరింత అభివృద్ధి చెందుతుంది. అమల్లో ముందు నిలిచిన మొదటి 50 పంచాయతీలకు గ్రామీణాభివృద్ధిశాఖ ప్రోత్సాహకాలు అందజేస్తుంది. ఈ నజరానా ప్రకటించి ఏడాది కావస్తోంది. జిల్లాలో నగదు బహుమతి అందుకొనే ప్రయత్నం ఏ గ్రామమూ చేయలేదు. ఇకనైనా శ్రద్ధ చూపితే.. పల్లె'ధనం' పదిలమవుతుంది.

ఆరింట.. వెలిగేను ఊరంట!

పల్లె'ధనం' పదిలమయ్యే పథకాలు

న్యూస్‌టుడే, ప్రత్తిపాడు

ఒక పంచాయతీ ఆరింట నూరుశాతం లక్ష్యం సాధించాల్సిన అంశాలు.. పంట సంజీవని, వ్యక్తిగత మరుగుదొడ్లు, ఇంటింటా నీటి సంరక్షణ, రహదారులకు ఇరువైపులా మొక్కలు, ప్రభుత్వ స్థలాల్లో పచ్చదనం.. ఘన వ్యర్థాల నిర్వహణ. వీటిలో నాలుగింట నూరు శాతం లక్ష్యం సాధిస్తే రూ. 5లక్షలు ఆ పంచాయతీకి బహుమానం అవుతుంది. జిల్లాలో 19 నియోజకవర్గాలు.. 64 మండలాలు.. 1,012 పంచాయతీలున్నాయి. ఆర్థిక సంఘం నిధులు ఇప్పటికే నేరుగా పల్లె ఖాతాకు జమవుతుండగా.. ఆరు పథకాల అమలుతో ఊరు వెలుగుతుంది. జిల్లా మొత్తంగా రూ. 25 కోట్లు తగ్గకుండా అదనపు నిధులు వస్తాయి.



ఊరు అందంగా.. చూడ చందంగా ఉండాలి.. ధర్మవరంలో ఇలా..

బాధ్యత అందరిదీ..

ఉపాధి పథకం ద్వారా రూ. 200 కోట్లు తగ్గకుండా జిల్లాలో ఖర్చవుతున్నాయి. గ్రామం తీరును మార్చే ముఖ్య పథకాల్లో ముందంజ వేస్తే శాశ్వత లబ్ధి పొందినట్లవుతుంది. స్వచ్ఛ లక్ష్యమే కాదు.. పచ్చని పర్యావరణం, పుడమి కడుపులో సమృద్ధిగా జలాలు జిల్లాలో ప్రతీ ప్రాంతానికి ఆస్తిగా ఉంటాయి. భిన్న భౌగోళిక పరిస్థితులున్నా వనరుల్లో వ్యత్యాసాలు, సౌకర్యాల్లో అసమానతలు ఏ పల్లె నుదుట వెనుకబాటు ముద్రను వేయవు. అందుకు ప్రజాప్రతినిధులు, యంత్రాంగం, 55 లక్షల జిల్లా జనాభా బాధ్యతగా భావించాల్సిందే. పల్లెలకు ఈ నజరానా ప్రకటించాక.. ఏడాది కాలంలో జిల్లాలో జరిగిన పనులను పరిశీలిస్తే.

ఇంటింటి ఆత్మగౌరవం..

పంచాయతీలో ప్రతి ఇంటా వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించాలి. బహిరంగ మల విసర్జనలను వదిలించుకోవాలి. ఇందుకు రూ. 5లక్షల విలువ చేసే పనులు అదనంగా మంజూరవుతాయి. జిల్లాలో 64,134 వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేయగా 41,532 నిర్మించారు. ఇప్పటికి రూ. 24.97 కోట్లు ఖర్చు చేశారు.

పంట సంజీవనికి జైకొడితే..

వర్షపు నీటిని భూమిలో దాచడమే కాదు.. సాగు అవసరానికి ఉపయోగపడేలా పంట సంజీవని చేదోడవ్వాలి. పంచాయతీ పరిధిలో 100కు తగ్గకుండా ఈ నిర్మాణాలకు చోటివ్వాలి. ఇలా చేస్తే ఆ గ్రామానికి రూ. 4లక్షల నజరానా అందుతుంది. జిల్లాలో 25,752 పంట కుంటలు మంజూరు చేశారు. ఇప్పటికి 19,306 తవ్వారు. రూ. 19కోట్లు ఖర్చు చేశారు.



పంట సంజీవని.. చేలో.. భూమిలో నీళ్లు

ఇంకుడు గుంత లక్ష్యపెట్టాలి..

నీటి సంరక్షణ ఇంటినుంచే మొదలవ్వాలి. ఇందుకు ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడుగుంత తవ్వాలి. వినియోగించాలి. ఇలా ఆచరించిన గ్రామానికి రూ. 2లక్షల విలువ చేసే పనులు బహుమానం. జిల్లాలో 61,099 ఇంకుడు గుంతలకు గానూ 27,910 తవ్వారు. రూ. 3.5 కోట్లు ఖర్చు పెట్టారు.

సేంద్రియ, ఘన వ్యర్థ నిర్వహణ కేంద్రాలు..

సేంద్రియ సాగునే కాదు. ఊరి బాగును చూపించే ఈ నిర్మాణాలు గ్రామంలో విధిగా జరగాలి. వానపాము ఎరువుల ఉత్పత్తి కేంద్రాలు 50, లేదంటే నాడెప్ యూనిట్లు ఏర్పాటు చేయాలి. ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాలు నిర్మించాలి. దాంతో రూ. 2లక్షలు బహుమానంగా ఆ గ్రామం అందుకొంటుంది. జిల్లాలో 275 ఘన వ్యర్థ నిర్వహణ కేంద్రాలు మంజూరు చేస్తే రూ. 2.5కోట్లతో 175 నిర్మాణాలు పూర్తయ్యాయి.



చేనుకు చేవ.. రైతుకు రొక్కం.. పొలాల్లో వర్మీకంపోస్టు



మొక్కలు.. బాలలే భవిత

వీధులు.. దారులు పచ్చని గూట్లో..

గ్రామ పరిధిలో 3 కిలోమీటర్ల మేర రహదారుల్లో 1,200 మొక్కలకు తగ్గకుండా నాటాలి. వాటిని సంరక్షించాలి. అలాచేస్తే రూ. 2లక్షలు ప్రోత్సాహంగా ఆ గ్రామానికి ఇస్తారు. జిల్లాలో 10,931 కి.మీ. మేర ఈ తరహా మొక్కల పెంపకం చేపట్టారు. రూ. 2.5కోట్లు ఖర్చు చేశారు.

ప్రభుత్వ జాగాలన్నీ పచ్చగా ఉంటే..

పంచాయతీ పరిధిలోని పాఠశాలలు, కళాశాలలు.. ఇలా ప్రభుత్వ స్థలాలు కనీసం నాలుగు ప్రాంతాల్లో నూరు శాతం మొక్కలు పెంచాలి. దాంతో రూ. 2లక్షల నజరానా ఆ పంచాయతీకి దక్కుతుంది. జిల్లాలో ఇప్పటికి 33 ప్రదేశాల్లోనే ఇలా మొక్కల పెంపకం చేపట్టారు. రూ. 6లక్షలు వెచ్చించారు.



గత ఏడాది వేదపరిషత్తుకు హాజరైన పండితులు



సుద్ద ముక్కపై స్వామి వివేకానంద, పెన్సిల్ కొనపై త్రివర్ణ పతాకం, ఇండియా, 'ఈనాడు ఈటీవీ' పేర్లు

సూక్ష్మం.. సుందర రూపం



కర్రి రాజు

గండేపల్లి, న్యూస్‌టుడే: ఆసక్తి ఉండాలేకానీ ఏదైనా సాధ్యమని నిరూపిస్తున్నాడు ఒక యువకుడు. రాళ్లను చెక్కి శిల్పాలుగా చెక్కడం ఒక ఎత్తయితే, అతి చిన్న సూక్ష్మ ఆకృతులను తయారు చేసి అందరినీ ఆశ్చర్యచకితులను చేయడం మరో ఎత్తు. సుద్ద ముక్క కనబడినా, పెన్సిల్ దొరికినా అక్కడికక్కడే వాటికి ఒక రూపం తీసుకొస్తున్నాడు గండేపల్లి మండలం నీలాద్రిరావుపేట గ్రామానికి చెందిన కర్రి రాజు. తన తండ్రితో, అన్నతో పాటుగా బంగారం పని చేస్తూ అప్పుడప్పుడూ సూక్ష్మ ఆకృతిలో వివిధ రకాల పేర్లు, ఆకృతులు చెక్కుతున్నాడు. దేశానికి గర్వకారణమైన మూడు రంగుల జెండాను, ఇండియా అనే పేరును పెన్సిల్‌పై చెక్కాడు. వడ్రంగి పనివారు ఉపయోగించే పెన్సిల్‌పై రెండు సెంటిమీటర్ల పొడవున ఈనాడు అని చెక్కాడు. అదే విధంగా 7 మిల్లీమీటర్ల పొడవున్న పెన్సిల్‌ను ఉపయోగించి ఈటీవీ అని పేరు రాసి అందరి మన్ననలను పొందాడు. చాక్‌పీస్‌పై స్వామి వివేకానంద ప్రతిమను ఐదు సెంటీమీటర్లలో తయారు చేసి అందరనీ ఆశ్చర్య పరిచాడు. అలాగే బియ్యపు గింజలపై పేర్లు రాస్తూ అందరి అభినందనలు అందుకుంటున్నాడు.

వేద విజ్ఞాన పరిమళం

పండితుల సంబరం

- తాపేశ్వరం వేదశాస్త్ర పరిషత్తుకు 65 ఏళ్లు
- ఈ నెల 21న కొలువుదీరనున్న వేదపండితులు

న్యూస్‌టుడే, మండపేట

వేదశ్శివశ్శివోవేదః వేదాధ్యాయి సదా శివః!

తస్మాత్ సర్వప్రయత్నేన వేదమేవసదాజపేత్!!

వేదార్థాము: వేదమే శివుడు, శివుడే వేదం. వేదం పరమేశ్వరుని ఉచ్ఛ్వాస నిశ్వాసాల నుంచి వెలువడినది. వేదం చదివిన పండితుడు కూడా శివస్వరూమే సకల శాస్త్రాలు వేదములోనే ఇమిడి ఉన్నాయి. ఋగ్వేదం, కృష్ణ యజుర్వేదం, శుక్ల యజుర్వేదం, సామవేదం, అధర్వణ వేదం. ఈ నాలుగు వేదాల్లోనే సకల శాస్త్రాలు ఇమిడి ఉన్నాయని పాశ్చాత్యులు సైతం గుర్తించడం గమనార్హం. గణిత శాస్త్రం, ఖగోళ శాస్త్రం, అణుశాస్త్రం, వైద్యం, ఆరోగ్యం, శత్రునాశనమునకు, యజ్ఞయాగాదులకు, శుభాశుభ కార్యక్రమాలకు, సంగీతము వంటివి ఈ నాలుగు వేదాల్లోనే ఇమిడి ఉన్నాయి. వేదాలకు పుట్టినిల్లయిన భారత దేశంలో పుట్టడం పూర్వ జన్మ సుకృతంగా భావిస్తారు.

వేద మంత్రాలతో పులకింత

ఏటా శ్రావణమాసం పోలాల అమావస్య వచ్చిందంటే రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే వేదపండితులు, వేద మంత్రాలతో తాపేశ్వరం పులకించిపోతుంది.


వేదపరిషత్ ఏర్పాటు ఇలా

పురాణ ప్రసిద్ధి చెందిన తాపేశ్వరం గ్రామానికి చెందిన తితిదే వేద పండితులు రాళపల్లి సత్యనారాయణ అవధాని అగస్తేశ్వరస్వామి ఆలయంలో వేద పారాయణ నిర్వహించేవారు. వేదశాస్త్రాలకు మరింత ప్రాధాన్యం కల్పించి దశదిశలా వ్యాపింపజేయాలనే లక్ష్యంతో ఇతర ప్రాంతాల్లో ప్రసిద్ధి చెందిన పండితులందరినీ ఒకచోటకు చేర్చి వారితో వేదపారాయణం చేయించి అనంతరం ఘనంగా సత్కరించి పంపించేవారు. ఇది నిరంతరం కొనసాగేందుకు గ్రామ పెద్దల సహకారంతో 1952లో శ్రావణమాసంలో వచ్చే అమావస్య(పోలాల అమావస్య) నాడువేద పరిషత్‌కు బీజం పడింది. అప్పటి నుంచి ఏటా దాతల సహకారంతో నిరంతరాయంగా కొనసాగుతోంది. గ్రామానికి చెందిన జమీందారు రాలు చల్లపల్లి జోగమ్మ సత్రం నిర్మించి ఏటా తాపేశ్వరం వచ్చే వేదపండితులకు తమ సత్రంలో భోజన వసతి కల్పించేవారు. ఇటీవల తితిదే గుర్తించడమే కాకుండా తమ ప్రతినిధిని పంపించి కార్యక్రమం అనంతరం ఖర్చులో కొంత చెల్లిస్తున్నారు.

పండిత సభ ఇలా

20 రోజుల ముందుగానే ఆహ్వానం అందుకున్న పండితులు తిరుపతి, విజయవాడ, తెనాలి, విశాఖపట్నం, గుంటూరు, బాపట్ల, విజయవాడ, కాకినాడ, రాజమహేంద్రవరం, అమలాపురం, తుని, పిఠాపురం తదితర ప్రాంతాల నుంచి ఆ రోజు ఉదయానికి తాపేశ్వరంలోని శ్రీ ఉమా అగస్తేశ్వరస్వామి ఆలయానికి చేరుకుంటారు. నాలుగు వేద శాస్త్రాల్లోని పలు అంశాలపై చర్చిస్తారు. జూనియర్లకు మెలకువలు నేర్పిస్తారు. ఈ సందర్భంగా వేద మంత్రాలతో తమ ప్రజ్ఞా పాటవాలను ప్రదర్శిస్తారు. అనంతరం వారందరినీ సత్కరిస్తారు. అంత మంది ఒకే వేదికపై మంత్రాలు చదువుతుంటే ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారు విని భక్తిభావంతో పులకించిపోతారు.

తండ్రి తరువాత తనయులు



వేదపరిషత్ వ్యవస్థాపకుడు **రాళ్లపల్లి సత్యనారాయణ అవధాని** 2014లో దివంగతులయ్యారు. ఆయన ఆశయ సాధన కోసం కుమారులు రాళ్లపల్లి వెంకట నృసింహ సూర్యనారాయణ శర్మ, సూర్య సుబ్రహ్మణ్య శర్మ అదే బాటలో కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు నిర్వహించే కార్యక్రమంలో వేద పరీక్షల అధికారులు సైతం పాల్గొని అమూల్యమైన ప్రవచనాలు చేస్తారు.

లోక కల్యాణం కోసం



వేద సభ ఎప్పటికీ కొనసాగేలా ప్రముఖులు, గ్రామ పెద్దల సూచనలతో తగిన చర్యలు తీసుకుంటున్నాం. లోక కల్యాణం కోసం వేదశాస్త్ర పారాయణం ఎంతో అవసరం. భవిష్యత్తులో తాపేశ్వరంలో వేద పాఠశాల ఏర్పాటు చేసి మరింత అభివృద్ధి చేయాలన్నదే మా అభిలాష.

-రాళ్లపల్లి వెంకట నృసింహ సూర్యనారాయణ శర్మ, సూర్య సుబ్రహ్మణ్య శర్మ, తాపేశ్వరం.

పిల్లలు మెచ్చేలా...

- ఆసక్తికరంగా విద్యాబోధనకు ప్రత్యేక కార్యక్రమం
- ఏజెన్సీలో ప్రయోగాత్మకంగా రెండు కేంద్రాల ఏర్పాటు



ప్రత్యేక తరగతి గదిలో పిల్లలు

న్యూస్‌టుడే, రంపచోడవరం

ఏజెన్సీ ప్రాంతంలో పిల్లలను విద్యకు చేరువ చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 'ఆనందలహరి అభ్యసన' కార్యక్రమాన్ని ప్రారంభించింది. బడిబయట పిల్లలను పాఠశాలకు రప్పించి బోధన సాగించేందుకు ఏర్పాట్లు చేశారు. ప్రాథమిక స్థాయి చదువుపై పిల్లలకు ఆసక్తి కల్పించి అందరూ పాఠశాలకు వెళ్లేలా చేయవచ్చని భావిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రయోగాత్మకంగా రంపచోడవరం, చింతూరు ఐటీడీఏల పరిధిలో రెండు పాఠశాలలను ఏర్పాటు చేశారు. ఇక్కడ విజయవంతమైతే జిల్లా వ్యాప్తంగా అమలు చేయనున్నారు.

ఈ పాఠశాలల్లో..

రెండు డివిజన్ల పరిధిలోని 11 మండలాల పరిధిలో రెండు కేంద్రాలను ఎంపిక చేసి ఇటీవల ప్రారంభించారు. దీనికి సంబంధించి బోధన సామగ్రిని అందజేశారు. రంపచోడవరం డివిజన్‌లో భూసిగూడెం ఎంపీపీ పాఠశాలను, చింతూరులో మండల విద్యావనరుల కేంద్రం వద్ద ఉన్న భవిత కేంద్రాన్ని ఆనందలహరి అభ్యసనం కార్యక్రమాల అమలుకు ఎంపిక చేశారు.



పిల్లలకు బోధించేందుకు ఉపయోగించే బొమ్మలు

బోధన ఇలా..

ఎటువంటి పాఠ్యపుస్తకాల అవసరం లేకుండానే 1, 2 తరగతుల పిల్లలకు అన్ని సబ్జెక్టులను బొమ్మలతో బోధిస్తారు. ప్రతి అంశాన్ని ప్రత్యేకంగా రూపొందించిన చిత్రాల ఆధారంగా విద్యార్థులే గుర్తించేలా చేస్తారు. దీనివల్ల విద్యార్థులకు నేర్చుకోవాలనే ఆసక్తి కలగడంతోపాటు ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉండదు. ఈ విధానంలో విలువలతో కూడిన విద్యను అందించడంతో పాటు పిల్లలకు భయాన్ని పోగొట్టవచ్చని ఉపాధ్యాయులు చెబుతున్నారు.

బోధకులకు శిక్షణ

ఈ కార్యక్రమం ద్వారా పిల్లలకు విద్యాబోధన చేసేందుకు గత ఏప్రిల్, మే నెలల్లో సర్వశిక్ష అభియాన్(ఎస్ఎస్ఏ) ద్వారా ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. చిత్తూరు జిల్లా మదనపల్లిలోని రుషివ్యాలీ ఇనిస్టిట్యూట్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అక్కడ శిక్షణ పూర్తిచేసుకున్న ఉపాధ్యాయులు మాస్టర్ కోచ్‌లుగా ఈ కేంద్రాల్లోని పిల్లలకు విద్యాబోధన చేపడుతున్నారు.

కాస్త ఖాళీ జాగా ఉంటే మొక్కలు, ఆకుకూరలు పెంచుకునేవాళ్లం అంటూ.. చాలా మంది పదే అనుకుంటుండటం వింటున్నదే. ఆసక్తి ఉంటే ఖాళీ జాగాతో పని లేదు.. మీ ఇంటి సందులోనో.. లేదా మేడపైనో.. వరండాలోనో మీకు నచ్చిన ఆకు కూరలు చక్కగా పెంచుకోవచ్చని సామర్లకోట వివేకా సేవాసమితి, లయన్స్ క్లబ్ సభ్యుడు, ప్రకృతి ప్రేమికుడు కర్రి ఆదినారాయణరెడ్డి చెబుతున్నారు. వినియోగం తరువాత బయట పడేసే ఖాళీ శీతలపానియ సీసాలను స్టాండ్‌కు ఏర్పాటు చేసి బిందు సేద్య పద్ధతిలో నాటిన మొక్కల నుంచి ఏడాది పాటు తాజా కూరలను పొందవచ్చునని ఆయన వివరించారు. బుధవారం స్థానిక శ్రీరామయ్య జడ్పీ పాఠశాల ఆవరణలో దీనిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఆలోచన అదిరింది..!

- సీసాల్లో ఆకు కూరల సాగు
- స్వల్ప ఖర్చుతో ఆరోగ్య ఆహారం

న్యూస్‌టుడే, రాయవరం

మొక్కల పెంపకంపై ఆసక్తితో ఇంటి ఆవరణలోనే తక్కువ ప్రదేశంలో గోడలకు సీసాలను వేళ్లాడదీస్తూ ఆకుకూరలను పెంచడం అంతర్జాలంలో చూశా. దీనిని మార్పు చేసి వినూత్నంగా చేయాలని భావించా. స్టాండ్‌కు అయిదు వరుసల్లో సీసాలు వేలాడిదీసి ఒక్కో సీసాలో ఆకు కూరల విత్తనాలు వేసి బిందు సేద్యం పద్ధతిలో నీరు చుక్కలుగా పడేలా.. కొద్ది పాటి వెలుతురు ఉండే ప్రదేశంలో ఉంచడంతో రెండు, మూడు రోజులకోసారి ఆకు కూరలను పొందవచ్చని వివరించారు.

ఇలా ఏర్పాటు

ముప్పాతిక లావు ఇనుప గొట్టాన్ని అయిదు అడుగుల ఎత్తు, మూడంగుళాల బేస్‌తో స్టాండ్ తయారీకి సిద్ధం చేసుకోవాలి. వరుసకు పది సీసాలు చొప్పున చిత్రంలో చూపిన విధంగా కొంత భాగాన్ని కత్తిరించి గొలుసు కట్టు మాదిరిగా మొత్తం 50 సీసాల వరకు స్టాండ్‌లో అమర్చుకోవచ్చు. పై భాగంలో ఏర్పాటు చేసిన పైపునకు రంధ్రాలు చేసి చుక్కలుగా నీరు ఆయా సీసాలల్లో పడేలా ఏర్పాటు చేసుకోవాలి. రూ.2 వేల ఖర్చుతో స్టాండ్ ఇతర వస్తువులను ఏర్పాటు చేసుకోవచ్చు. సీసాల్లో 60 శాతం రంపపుపొట్టు, 40 శాతం పెంట, వర్మీకంపోస్టు, నల్లరేవడి మట్టి కలిపిన పొడిని వేయాలి. వీటిలో చిన్న పాటి ఆకు కూరలను వేసుకోవడం ద్వారా అదే ఎరువులతో ఏడాది పాటు ఆకు కూరలను పొందవచ్చు.



ప్లాస్టిక్ సీసాల్లో సాగు గురించి వివరిస్తున్న ఆదినారాయణరెడ్డి

తాజా ఆకుకూరలు

బహిరంగ విపణిలో దొరికే కూరగాయలు, ఆకు కూరలకు రసాయనాలు వినియోగించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రెండున్నర అడుగుల వెడల్పుతో తయారు చేసిన సంచార స్టాండ్‌లో చుక్కకూర, బచ్చలి, పాలకూర, పుదీనా, మెంతి కూర, కొత్తిమీర ఇలా.. చిన్నపాటి మొక్కలు పెంచవచ్చు. రోజు విడిచి రోజు ఇంటి వద్ద ట్యాప్‌కు లేదా మోటార్ ట్యాంక్‌కు గొట్టాన్ని బిగించడం ద్వారా నీటిని తరచూ వేసే పని తగ్గుతుంది.

ఎక్కడికైనా తరలించుకోవచ్చు

మనం ఉండే ఇంటిలో పెంచుకుంటున్నప్పటికీ బదిలీలు, ఇళ్లు మారాల్సి వచ్చిన ఉద్యోగులు వీటిని తమ వెంట సులభంగా తీసుకెళ్లొచ్చు. ఇంటిలో కూరగాయలు తెచ్చే అవకాశం లేని సమయంలో అత్యవసరంగా వీటిని కూరకు ఉపయోగించుకోవచ్చు. దీనిపై మరింత ప్రచారం జరగాలని తయారీదారు చెబుతున్నారు.

నెలకు రూ.500 పొదుపు

ఆరు నుంచి ఎనిమిది మంది కుటుంబ సభ్యుల వరకు వారంలో నాలుగు రోజులకోసారి ఆకు కూరల భోజనం చేసేందుకు అవసరమైన తాజా ఆకు కూర లభిస్తుంది. దీంతో నెలకు ఒక కుటుంబానికి దాదాపుగా రూ.500 పొదుపుతో పాటు ఆరోగ్యమైన ఆకుకూరలు మనమే పండించుకున్నమన్న సంతృప్తి ఉంటుంది.

అవగాహన కోసమే ప్రచారం

విద్యార్థుల్లో వీటిపై అవగాహన పెరిగితే ఇంటి వద్ద వీటిని ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు వస్తారన్న ఆలోచనతోనే పాఠశాలల్లో వీటిని ప్రదర్శిస్తున్నా. ఈ ఏడాదిలో ఆసక్తి ఉన్న ఇరవై మందికి పైగా వీటిని తయారు చేసిచ్చా. చాలా మంది వీటిని చూసి సొంతంగా తయారు చేసుకుంటున్నారు. పది మంది సద్వినియోగం చేసుకుంటారన్న ఆశయంతోనే ప్రచారం చేస్తున్నాం.

-కర్రి ఆదినారాయణరెడ్డి సామర్లకోట

హాయ్! బుజ్జీ!!



మన జీవిత లక్ష్యం ఆనందం కాదు, దానికి తగిన అర్హత సంపాదించుకోవడం


– ఎమర్సన్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- push = తోయు
- మకరం = మొసలి

కొండల్లో ఇల్లంట.. ప్రపంచంలో మిన్నంట!!



ప్రపంచంలో ఎత్తయిన ఆకాశహర్మ్యం ఏదంటే... బుర్జ్‌ఖలీఫా అని ఠక్కున చెప్పేస్తాం. మరి ప్రపంచంలో ఎత్తయిన ఇల్లేదంటే చెప్పగలరా? తెలియకపోతే ఇది చదివేయాల్సిందే.

- మనం పది పదిహేను అంతస్తులుండే అపార్ట్‌మెంట్లు బోలెడు చూస్తుంటాం. అందులో చాలా కుటుంబాలు నివాసముంటాయి. అయితే ప్రపంచంలో ఒకే కుటుంబం ఉండే ఎత్తయిన ఇల్లొకటుంది. పేరు 'ఫాల్కన్ నెస్ట్'.
- అమెరికాలో ఆరిజోనా రాష్ట్రం ఉంది. అక్కడన్నీ చాలామటుకు రాతి కొండలు. అలాంటి చోటుందీ ఇల్లు.
- ఇది 6,200 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. 10 అంతస్తుల్లో ఉన్న దీని ఎత్తు 124 అడుగులు. అంటే ఓ పన్నెండు అంతస్తుల అపార్ట్‌మెంట్ అంత.
- ఈ ఇంట్లోంచి 360 డిగ్రీల్లో చూట్టూ ఏ ప్రదేశమైనా చక్కగా కనిపిస్తుంది. ఇంకా చెప్పాలంటే ఆరిజోనా పక్క రాష్ట్రం కాలిఫోర్నియాలోని పర్వతాలు సైతం ఈ ఇంట్లోకి కనిపిస్తాయి. దీని నిర్మాణమే ఆ రకంగా చేశారన్నమాట.
- ఇంత పెద్ద ఇంట్లో బోలెడన్ని పడకగదులు ఉంటాయనుకుంటారేమో. దీంట్లో ఉన్నది మూడు పడకగదులు, నాలుగు బాత్రూమ్‌లే. మిగిలిన స్థలమంతా బయటి ప్రకృతి అందాలు ఎక్కడికక్కడ కనిపించేలా అద్దాలతో ఉంటుంది.
- ఇల్లు వేసవిలో చల్లగా, శీతకాలంలో వెచ్చగా ఉండేలా ప్రత్యేక విద్యుత్ వ్యవస్థ ఉంది.
- దీని యజమాని ఎంతో ఇష్టంతో 1994లో దీన్నిలా కట్టించుకున్నారు. ఆయన భార్య చనిపోవడంతో ఇప్పుడు దీన్ని అమ్మకానికి పెట్టారు. ప్రపంచంలోనే ఎత్తయిన ఇల్లు అమ్మకానికి వచ్చిందంటూ ఇది ఇప్పుడు మళ్లీ వార్తల్లోకొచ్చింది.



ధ్రువ ప్రాంత ఎలుగుబంట్లు వాసన చూడటంలో మహా దిట్టలు. ఆహారం మంచులో దాగి ఉన్నా ఇవి 20 మైళ్ల దూరం నుంచే పసిగట్టేస్తాయి.

కథ

నోటు పాట్లు!

ఒక అరటి పండ్లు అమ్మే వాడి డబ్బుల డబ్బాలోకొచ్చి పడిందో పది రూపాయల కాగితం. సరికొత్తగా మెరిసిపోతోంది. అయితే దాని ముఖంలో విచారం పరుచుకుని ఉంది.

ఆ డబ్బాలో ఉన్న మిగతా డబ్బు కాగితాలు, నాణేలు మొదట ఈ కొత్త నేస్తాన్ని కుతూహలంగా చూశాయి. దాని దిగులు ముఖం చూసి ఏమైందని అడిగాయి.

"ఊహ తెలిసినప్పటి నుంచి ఒక ఇనుప పెట్టెలో ఊపిరాడక బతికాను. ఈ రోజు ఒక షావుకారు దయవల్ల బయట పడ్డాను. ఊపిరి పీల్చుకోబోయానో లేదో అతగాడు నన్ను ఒక బిచ్చగత్తె జోలెలో పడేశాడు. ఆమె దగ్గరున్న సొట్టలు పడిన సత్తు గిన్నెలోకి చేరుకున్నాను. అలాంటి చోట బతకాలంటే ఎంత కంపరమనిపించిందో. ఇంతలో ఆమె అరటిపండ్లు కొనడంతో మళ్లీ ఈ పెట్టెలో కొచ్చి పడ్డాను. మళ్లీ చీకటి, ఇరుకు, ఉక్కపోత. ఇక్కడి నుంచి ఎవడి చెమట జేబులోకి వెళ్తానో, వాడు నన్ను ఎవరి పరం చేస్తాడో, ఇలా ఎన్ని చేతులు మారాలో తలుచుకుంటేనే గాబరాగా ఉంది". అని వాపోయింది.

పక్క డబ్బులన్నీ దీని వాలకానికి నిరుత్సాహ పడ్డాయి. ఇక దాని జోలికి పోకుండా తమలో తాము కబుర్లాడుకోసాగాయి.

ఇంతలో ఆ పెట్టెలోకి చేరింది మరో పది కాగితం. చాలా ముడతలు పడి మురికిగా, చిరగడానికి సిద్ధంగా ఉన్నట్లుంది. అయితే దాని ముఖం కళకళలాడుతోంది. వచ్చిన కాసేపటికే అన్ని రకాల డబ్బులనూ నవ్విస్తూ వాటికి మంచి నేస్తమయిపోయింది.

ఈ కొత్త కాగితాన్ని కూడా పలకరించింది. కానీ అది నవ్వలేదు సరికదా! మరింత ముఖం ముడుచుకుని 'మాసిపోయిన నీ వాలకం చూస్తుంటే కొన్నాళ్లకి నా గతీ ఇంతేనేమో అని ఏడుపొస్తోంది' అంది దీనంగా.

నవ్వుతూ వింటున్న పాత నోటుని నీకథేమిటంది ఆగలేక.

'మొదట నేనూ కొన్నాళ్లపాటు ఇనపపెట్టెలో ఊపిరాడకుండానే ఉన్నాను. కానీ ఒక కుటుంబానికి భద్రతనిస్తున్నాననే ఆనందంతో బాధ అనిపించలేదు. ఈ రోజు ఒక చెప్పులు కుట్టే మనిషి చేతికి వచ్చాను. ఇందాక అతను తన వణుకుతున్న చేతులతో చెమటతో తడిచిన జేబులోంచి నన్ను తీసి ఇచ్చి అరటిపళ్లు కొని ఒకటి ఆత్రంగా తిన్నాడు. అతని ఆకలి తీర్చగలిగాననే ఆనందం ఎంత బాగుందో! ఎందరివో చెమట, మురికి అంటుకుని ఇలా అయిపోయాను. నా జీవితంలో ఎన్ని మలుపులో! ఎన్ని మజిలీలో! అయినా నాకు అడుగడుగునా ఆనందమే'. చెబుతున్న పాత నోటును ఒక చెయ్యి పైకి లాగింది.

'మరెవరి అవసరమో తీర్చే అవకాశం మళ్లీ వచ్చింది నాకు. టాటా' అని వీడ్కోలు పలుకుతూ వెళ్లిపోయింది పాత నోటు.

అసలైన ఆనందం తారసపడిన పరిస్థితుల్ని బట్టి కాదు, అలవరుచుకున్న వైఖరిని బట్టి ఉంటుందని తెలుసుకుంది కొత్తనోటు. దాని మనసు కలత తీరి తేటపడింది.

- గుడిపూడి రాధికారాణి



నవ్వుల జల్లులు!



టీచర్: హోం వర్కులో ఎవరైనా తప్పులు చేస్తే వాళ్లకు రేపు గట్టిగా దెబ్బలు పడతాయి...

చింటు: అయితే రేపు మా అన్నను తప్పకుండా తీసుకొస్తాను టీచర్!

- జీవీయస్ ప్రియంవద, అరసవెల్లి



భార్య: ఏమండీ నేనీరోజు గారెలు చేశాను...

భర్త: అయితే పళ్ల డాక్టరు అపాయింట్‌మెంట్ తీసుకొస్తాను..

భార్య: ఎందుకండీ?

భర్త: అవి తిన్నా, తినకపోయినా తర్వాత ఏం జరుగుతుందో నాకు తెలుసు కాబట్టి!

- అంజి, చౌడేపల్లి

జతపరచండి!

ఇక్కడ సినిమా పేర్లు అసంపూర్ణంగా ఉన్నాయి. పక్కనున్న పదాల్లో ఏది సరిపోతుందో కనిపెట్టి జత చేయగలరా?


1. స్వామి	ఎ. కోరి
2. ఇట్లు	బి. వేడుక చూద్దాం
3. రారండోయ్	సి. రారా
4. నిన్ను	డి. శ్రావణి సుబ్రమణ్యం

చిలిపి ప్రశ్న

రాత్రిళ్లు కూడా పగలు కనిపించేదెప్పుడు?

- ఎ. వెంకట అమ్మిరాజు, పేరూరు

దారేది?



గబగబా అనండి

నత్త నడక
చిరుత ఉరక

- ఎం.సాయిచేతన్, హైదరాబాద్

ఎవరు నేను?

నేను ఏడక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలో 1,3,6,7 అక్షరాలు కలిపితే పద్యం అని అర్థం, 2,3,5,6– పాత్ర, 7,3,4– గుంపు అని అర్థం. ఇంతకీ నేనెవరిని?

1	2	3	4	5	6	7

ఏది భిన్నం?

a



b



c



జవాబులు: చిలిపి ప్రశ్న: కలగన్నప్పుడు! ఏది భిన్నం: C జతపరచండి: 1.సి 2.డి 3.బి 4.ఎ ఎవరు నేను: Problem

మానసిక వికాసానికి క్రీడలు అవసరం

◆ శాసనమండలి ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం ◆ అంతర్ జిల్లాల షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

రాజమహేంద్రవరం నగరం, న్యూస్‌టుడే: శారీరక, మానసిక వికాసానికి క్రీడలు దోహదపడతాయని శాసనమండలి ఉపాధ్యక్షుడు రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. రాజమహేంద్రవరం ఆఫీసర్స్‌క్లబ్‌లో అండర్-13, 15 విభాగాల్లో రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను బుధవారం ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ చిన్నతనం నుంచే పిల్లలకు క్రీడలపై ఆసక్తిని పెంచాలన్నారు. గ్రామస్థాయి నుంచే క్రీడలను ప్రోత్సహించే విధంగా అందరూ బాధ్యత తీసుకోవాలన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రాజమహేంద్రవరం ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ మాట్లాడుతూ చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లల విషయంలో విద్యా రంగానికి ప్రాధాన్యం ఇస్తూ, క్రీడారంగంపై ఆసక్తిని కనబరచడంలేదన్నారు. ఈ ఆలోచనలు మారాలన్నారు. అమలాపురం పార్లమెంట్ సభ్యుడు పండుల రవీంద్రబాబు మాట్లాడుతూ దేశంలో ఆర్థిక, సామాజిక సమస్యలతో పలువురు క్రీడలకు దూరం అవుతున్నారన్నారు. ఇటువంటి పోటీలతో వారిలో నైపుణ్యాలకు వెలికితీయవచ్చన్నారు. క్రీడలతో వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని ఆయన అన్నారు. రాజమహేంద్రవరం నగర మేయర్ పంతం రజనీశేషసాయి మాట్లాడుతూ క్రీడాభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. కార్పొరేటర్ మేడపాటి షర్మిలారెడ్డి మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలు కొడాలి తనూజ మాట్లాడుతూ ఈ పోటీలు ఈనెల 19 వరకు నిర్వహిస్తామన్నారు. క్రీడాకారుల కోసం ఆఫీసర్స్ క్లబ్, కాస్మోపాలిటన్ క్లబ్, కేఎస్ఎన్, భాను ఇండోర్ స్టేడియంలలో వేదికలు సిద్ధం చేశామన్నారు. అనంతరం పోటీలను ప్రారంభిస్తున్నట్లు టోర్నమెంట్ నిర్వాహక అధ్యక్షురాలు మాగంటి రూప ప్రకటించారు. కార్యక్రమంలో రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు టి.నారాయణరెడ్డి, కొత్తపల్లి బాలసుబ్రహ్మణ్యం, నల్లమిల్లి సత్తిరెడ్డి, కేశవభట్ల శ్రీనివాస్, పి.రవికుమార్, బీవీకె.శంకర్ తదితరులు పాల్గొన్నారు. తొలుత వై.జంక్షన్ కూడలి నుంచి వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులతో ర్యాలీ నిర్వహించారు. ఎన్‌సీసీ విద్యార్థులు కవాతు నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.


బ్యాడ్మింటన్ ఆడుతున్న శాసనమండలి ఉపాధ్యక్షుడు రెడ్డి సుబ్రహ్మణ్యం



వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు


ఫలితాలు విడుదల చేస్తున్న ఆచార్య ముత్యాలునాయుడు

పీజీ రెండో సెమిస్టర్ పరీక్ష ఫలితాల విడుదల

రాజానగరం, న్యూస్‌టుడే: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలో పీజీ రెండో సెమిస్టర్ పరీక్ష ఫలితాలను ఉపకులపతి ఆచార్య ఎం.ముత్యాలు నాయుడు బుధవారం విడుదల చేసారు. ఈ పరీక్షలు 4,871 మంది విద్యార్థులు రాయగా వారిలో 2,828 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ఉత్తీర్ణతా శాతం 58.06 ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఎగ్జామినర్ టి.మురళీధర్, ప్రిన్సిపల్ డా.కె.సుబ్బారావు, పీజీ ఎగ్జామినేషన్స్ సభ్యులు ఎ.సత్యనారాయణ, సి.హెచ్.వి.రమణమూర్తి, బి.రమేష్, ప్రసన్న కుమారి తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్ల అంశం ముఖ్యమంత్రి చేతిలో ఉండదు

బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు శంకరరావు

కొత్తపేట, న్యూస్‌టుడే: కాపులకు రాజకీయ రిజర్వేషన్ల అంశం ముఖ్యమంత్రి చేతిలో ఉండదని బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు అన్నారు. కొత్తపేటలో జిల్లా బీసీ సంక్షేమ సంఘ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి సూర్యచంద్రరావు ఇంటి వద్ద శంకరరావు విలేకరులతో మాట్లాడారు. ఏ తరహా రిజర్వేషన్లకైనా అర్హత సాంఘిక విద్యా రంగాల్లో వెనుకబాటుతనమేనన్నారు. ఇప్పుడు బీసీల్లో ఉన్న కులాలు ఆయా రంగాల్లో వెనుకబడి ఉన్నాయన్నారు. అందుకే రిజర్వేషన్లు ఉన్నాయన్నారు. కాపులు సాంఘిక, ఆర్థిక రంగంలో రెండింట బీసీలకు ఏ విధంగా పోల్చలేనంత ముందంజలో ఉన్నారని, అందుకే రాజకీయ రిజర్వేషన్లు అవసరం లేదంటున్నారన్నారు. కాపులు సాంఘిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ఆధిపత్య కులాలకు దాదాపు సమాన స్థానాల్లో ఉన్నారన్నారు. ప్రస్తుతం బీసీల్లో ఉన్న కులాలకు సేవ, చాకిరి, ఉత్పత్తికి సంబంధించిన వృత్తుల కారణంగా అవమానాలు, సాంఘిక అసమానతలు సంక్రమించాయన్నారు. బీసీలు నష్టపోకుండా కాపులకు రిజర్వేషన్లు కల్పిస్తామన్న మాటలు మభ్యపెట్టడానికేనన్నారు. సమావేశంలో బీసీ సంఘ నాయకులు మన్నే నాగేశ్వరరావు, గుబ్బల వీర్రాజు, ఇళ్ల సతీష్, గుబ్బల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న శంకరరావు

హాజరు మినహాయింపు ఫీజు చెల్లించండి

రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: వచ్చే ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరయ్యే ప్రైవేట్ ఆర్ట్స్ గ్రూప్ విద్యార్థులు ముందుగా హాజరు మినహాయింపు ఫీజు చెల్లించాల్సి ఉందని ఇంటర్మీడియట్ బోర్డు జిల్లా అధికారి వెంకటేష్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. హాజరు మినహాయింపు ఫీజు అపరాధ రుసుం లేకుండా ఈనెల ఆఖరువు వరకూ రూ. 1000 చెల్లించాలన్నారు. అపరాధ రుసుం రూ. 200తో వచ్చే నెల 11వ తేదీ లోపు చెల్లించాలని పేర్కొన్నారు. పరీక్ష ఫీజు బ్యాంకు డీడీతోపాటు పూర్తి చేసిన దరఖాస్తులను ఆయా కళాశాలల యాజమాన్యం ద్వారా ఇంటర్మీడియట్ విద్యా మండలికి పంపాలన్నారు.

జన్యుపరమైన కంటి జబ్బులపై పరిశోధన

టెక్సాస్ సౌత్‌వెస్ట్రన్ విశ్వవిద్యాలయంతో శ్రీకిరణ్ ఒప్పందం

సర్పవరంజంక్షన్, న్యూస్‌టుడే: గ్రామీణ జనాభాలో ఎక్కువగా మేనరికపు వివాహాల కారణంగా సంభవించే జన్యుపరమైన మార్పులతో వచ్చు కంటి జబ్బులపై నాలుగేళ్ల నుంచి కాకినాడ శ్రీకిరణ్ కంటి ఆసుపత్రి వైద్యులతో కలిసి పరిశోధనలు చేస్తున్నామని అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్, సౌత్ వెస్ట్రన్ మెడికల్ సెంటర్ ప్రొఫెసర్ డా.వెంకటేశ్వర్ వినోద్‌ముత్త తెలిపారు. కాకినాడ శ్రీకిరణ్ కంటి ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన చంద్రశేఖర్ వైద్య పరిశోధన సంస్థ.. యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్, సౌత్ వెస్ట్రన్ మెడికల్ సెంటర్ డల్లాస్‌తో అవగాహన ఒప్పందం చేసుకుంది. బుధవారం జరిగిన కార్యక్రమంలో ప్రొఫెసర్ వెంకటేశ్వర్ వినోద్‌ముత్త, డా.చంద్రశేఖర్‌లు అవగాహన పత్రాల్ని అందుకున్నారు. ఈ సందర్భంగా డా.వెంకటేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొదటి సారిగా శ్రీకిరణ్ కంటి ఆసుపత్రిలో జన్యుపరంగా వచ్చే వ్యాధులపై పరిశోధన చేయడానికి చంద్రశేఖర్ వైద్యపరిశోధన సంస్థను డా.చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ సంస్థ నేత్ర సమస్యలు, గుండె జబ్బులు, మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్ వ్యాధులపై పరిశోధనలు చేస్తుంది. పుట్టుకతో వచ్చే కంటి, ఇతర జన్యుపరమైన వ్యాధులను సమూలంగా నిర్మూలించడమే ఈ సంస్థ ప్రధాన ఉద్దేశమన్నారు. సంకురాత్రి ఫౌండేషన్ ఛైర్మన్ డా.ఎస్.చంద్రశేఖర్ మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా శ్రీకిరణ్ కంటి ఆసుపత్రిలో ప్రపంచస్థాయి కంటి వైద్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి సమాజంలో అంధత్వ నిర్మూలనే ధ్యేయంగా పనిచేస్తున్నాం. ఆంధ్రప్రదేశ్‌లో పుట్టి ఇండియన్- అమెరికన్ వైద్య శాస్త్రవేత్తగా ఎదిగి నేడు అమెరికాలో మానవ జన్యు పరిశోధన విభాగంలో పరిశోధకుడిగా సేవలందిస్తున్న డా.వెంకటేశ్వర్ వినోద్ ముత్త ఈ బృందానికి నాయకత్వం వహిసారు. 1997 నుంచి సేవాభావంతో ప్రతి సంవత్సరం మా ఆసుపత్రికి వచ్చి కార్నియాకు చెందిన అరుదైన శస్త్రచికిత్సలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకిరణ్ మెడికల్ డైరెక్టర్ అవినాష్ మహేంద్రకర్, డా.ఉద్ధరాజు మధు, సిబ్బంది పాల్గొన్నారు.


ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న డా.చంద్రశేఖర్, టెక్సాస్ ప్రొ. డా.వెంకటేశ్వర్ వినోద్‌ముత్త తదితరులు

గృహ నిర్మాణాలను వేగంగా పూర్తి చేయడమే లక్ష్యం

జిల్లా గృహనిర్మాణ సంస్థ పీడీ ప్రసాద్

తాళ్లరేవు, న్యూస్‌టుడే: లబ్ధిదారులు తమకు కేటాయించిన గృహాలను వేగంగా పూర్తి చేసుకోవాలని, గృహ నిర్మాణాలకు సంబంధించిన బిల్లులను సక్రమంగా అందేలా చర్యలను వేగవంతం చేస్తున్నామని జిల్లా గృహనిర్మాణ సంస్థ పీడీ జి.వి.ఎస్.ప్రసాద్ అన్నారు. తాళ్లరేవు మండలంలోని చొల్లంగిపేట, పటవల, నీలపల్లి గ్రామాల్లో ఎన్టీఆర్ గ్రామీణ గృహనిర్మాణ పథకం ద్వారా చేపడుతున్న నూతన గృహాల నిర్మాణాలను బుధవారం ఆ సంస్థ పీడీ, డ్వామా ఏపీడీ చంద్రరావు పరిశీలించారు. కొన్ని గృహాలకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా గృహనిర్మాణ సంస్థ పీడీ ప్రసాద్ మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి బుధవారం హౌసింగ్ 'డే' కార్యక్రమం ద్వారా లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా 14,189 గృహాలను లబ్ధిదారులకు మంజూరు చేశామని చెప్పారు. ఎన్టీఆర్ గ్రామీణ గృహనిర్మాణ పథకం 2016-17 సంబంధించి 23,897 గృహాలను మంజూరు చేశామని, వాటిలో 8,400 గృహాలను పూర్తి చేసినట్లు తెలిపారు. 2017-18లో 39 వేల ఎన్టీఆర్ గృహాలను రూ.380 కోట్లతో నిర్మించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ సంస్థ డీఈ నాగమణి, ఏఈ ఎం.డి.సుంసుద్దీన్, ఎంపీటీసీ సభ్యుడు ఆది సత్యనారాయణ, తెదేపా నాయకులు కొత్తూరు కాశీ ఈశ్వరుడు, తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు మేకల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


కొత్తూరులో గృహనిర్మాణాలను పరిశీలిస్తున్న పీడీ జి.వి.ఎస్.ప్రసాద్, డ్వామా ఏపీడీ చంద్రరావు

జీజీహెచ్‌లో నేటి ఓపీ సేవలు

బాలాజీ చెరువు(కాకినాడ): కాకినాడ ప్రభుత్వ సామాన్యాసుపత్రి(జీజీహెచ్)లో గురువారం అందుబాటులో ఉండనున్న ఓపీ సేవల వివరాలివి.

ఓపీ విభాగం	సేవలందించే రూం.నెం	ఓపీ విభాగం	సేవలందించే రూం.నెం
నరాల వ్యాధులు	3	చర్మ, సుఖ వ్యాధులు	14
మెడికల్	4	చిన్నపిల్లలు	15
న్యూరో సర్జరీ	5	చెవి, ముక్కు, గొంతు	16
ప్లాస్టిక్ సర్జరీ	5	దంత సంబంధ సమస్యలు	17
ఛాతి, టీబీ	5ఎ	నేత్ర సంబంధ సమస్యలు	18
ఎముకలు	9	కేన్సర్	64
జనరల్ సర్జరీ	10	ఫిజియోథెరపి	65
సైకియాట్రి	10ఎ	నొప్పి నివారణ చికిత్స	66
గర్భిణులు	11ఎ	ఏఆర్‌టీ ప్రసూతి	67
స్త్రీ వ్యాధులు	11బి		

గంజాయి అక్రమ రవాణాపై నిఘా

అదనపు ఎస్పీ నయిమ్ అస్మీ

రంపచోడవరం, న్యూస్‌టుడే: ఏజెన్సీలో శాంతిభద్రతలకు విఘాతం ఏర్పడకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్టు రంపచోడవరం అదనపు సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు(ఏఎస్పీ) అడ్నన్ నయిమ్‌అస్మీ అన్నారు. ఆయన ఇప్పటి వరకు సహాయ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు(ఏఎస్పీ)గా ఉన్నారు. ప్రస్తుతం అదనపు ఎస్పీగా పదోన్నతి లభించింది. 2014 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన అస్మీ శిక్షణ అనంతరం 2016 జనవరిలో రంపచోడవరం ఏఎస్పీగా నియమితులయ్యారు. పదోన్నతి పొందిన సందర్భంగా బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో 20 నెలల పాటు ఏఎస్పీగా పనిచేసిన ఘనత తనకే దక్కుతుందన్నారు. ప్రభుత్వం అప్పగించిన బాధ్యత తను చిత్తశుద్ధితో నెరవేర్చి శాంతిభద్రతలను కాపాడతానన్నారు. ఏజెన్సీలో గంజాయి అక్రమ రవాణాపై గట్టినిఘా పెడతామన్నారు. గిరిజనులతో పోలీసులు స్నేహభావంతో మెలిగేందుకు జనమైత్రీ సదస్సులను ఏర్పాటు చేస్తున్నామన్నారు.



నిల్వ ఆహారం తిని విద్యార్థినులకు అస్వస్థత

వై.రామవరం, న్యూస్‌టుడే: నిల్వ ఆహారం తినడంతో వై.రామవరం మండలంలోని తోటకూరపాలెం కస్తుర్బా గాంధీ విద్యాలయం(కేజీబీవీ) విద్యార్థినులు బుధవారం అస్వస్థతకు గురయ్యారు. వారిని మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం తయారు చేసిన బిర్యానీ మిగిలిపోవడంతో బుధవారం ఉదయం సైతం వడ్డించారు. దీంతో 30 మంది విద్యార్థులు విరేచనాలకు గురయ్యారు. వారిని పాఠశాల సిబ్బంది తొలుత చవిటిదిబ్బలు పీహెచ్‌సీకి, అక్కడి నుంచి వై.రామవరం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. వైద్యులు రాజ్‌కుమార్, శిరీష విద్యార్థినులకు వైద్య సేవలు అందించారు. ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి, ఐటీడీఏ పీవో దినేష్‌కుమార్ ఆసుపత్రిలో విద్యార్థినులను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యసిబ్బందిని ఆదేశించారు. పాఠశాల ప్రత్యేక అధికారిణి విజయకుమారి అందుబాటులో లేరు. ఆమె సమావేశంలో పాల్గొనేందుకు కాకినాడ వెళ్లినట్లు సిబ్బంది చెప్పారు.

వ్యక్తికి రెండేళ్ల జైలు

ఆనంద్‌నగర్, న్యూస్‌టుడే: హత్యాయత్నం కేసులో నిందితుడిపై నేరారోపణ రుజువు కావడంతో రెండేళ్ల జైలు, రూ. 500 జరిమానా విధిస్తూ రాజమహేంద్రవరం ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెక్షన్ కోర్టు న్యాయమూర్తి సి.హెచ్.రాజగోపాలరావు తీర్పుచెప్పారు. ఈ వివరాలను ప్రస్తుత చింతూరు ఎస్సై శ్రీనివాసకుమార్ తెలిపారు. 2015 డిసెంబరు 9న చింతూరుకు చెందిన నిందితుడు మీడియం ముత్తయ్య తనకు పరిచయస్తుడైన కారం దారయ్యతో డబ్బులు అప్పు విషయమై ఘర్షణ పడ్డాడు. ఈ నేపథ్యంలో ముత్తయ్య బాణాలతో దారయ్యపై దాడి చేశాడు. తీవ్రంగా గాయపడ్డ దారయ్యకు వైద్యులు చికిత్స అందించడంతో కోలుకున్నాడు. దీనిపై అప్పటి చింతూరు ఎస్సై గజేంద్రకుమార్ కేసు నమోదు చేశారు. కేసు వాదోపవాదాల అనంతరం నిందితుడిపై నేరారోపణ రుజువు కావడంతో న్యాయమూర్తి పైవిధంగా తీర్పు చెప్పారు.

విద్యుదాఘాతంతో మహిళ మృతి

బుచ్చెంపేట(కోరుకొండ: కోరుకొండ మండలం బుచ్చెంపేట గ్రామంలో విద్యుదాఘాతంతో ఒక మహిళ మృతి చెందింది. గ్రామానికి చెందిన చిర్రా పాప(44) మంగళవారం రాత్రి 11.30 గంటల ప్రాంతంలో బాత్‌రూమ్‌కు వెళ్లే సమయంలో చీకటిలో చూసుకోకుండా ఎర్త్‌వైరును పట్టుకుంది. ఈ వైరుకు విద్యుత్తు ప్రవహించడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. ఎస్.ఐ ఆర్.మురళీమోహన్ బుధవారం ఉదయం సంఘటన స్థలాన్ని సందర్శించారు. మృతదేహాన్ని రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించి శవపంచనామా నిర్వహించారు. ఈ సంఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ తెలిపారు. గ్రామ ఎంపీటీసీ సభ్యుడు దిడ్డి మాధవరావుతో పాటు పలువురు తెదేపా నాయకులు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.



చిర్రా పాప మృతదేహం

మృత్యువుతో పోరాడి ఓడిపోయాడు

- ఆసుపత్రి సిబ్బంది వల్లే బాలుడు మృతి చెందాడని బంధువుల ఆరోపణ
- పోలీసు బలగాల మోహరింపుతో ఉత్కంఠ
- చివరికి స్వగ్రామానికి తరలించిన సుధీర్‌వర్మ మృతదేహం

అమలాపురం గ్రామీణం, అల్లవరం, న్యూస్‌టుడే: అనుకున్నదే.. జరిగింది.. వైద్య సేవల్లో జరిగిన జాప్యం ఆ బాలుని పాలిట శాపమైంది. పల్మనరీ హైపర్‌టెన్షన్ వ్యాధితో బాధపడుతున్న బాలుడిని మూడేళ్లుగా కృత్రిమంగా అందించే ప్రాణ వాయువు సాయంతో కంటికి రెప్పలా కాపాడుకుంటున్న ఆ కుటుంబం ఆశలు అడియాశలయ్యాయి.. వారి పరిస్థితి చూసి చలించిపోయి.. వైద్యానికి చేయూత అందించిన ఎన్నో దయార్ద్ర హృదయాల ప్రయత్నాలన్నీ విఫలమే అయ్యాయి... తన కొడుకు ఎప్పటికైనా పరిపూర్ణ ఆరోగ్యవంతుడిగా మారతాడన్న ఆ తల్లి కలలు కాస్తా.. కళ్ల ముందే కల్లలయ్యాయి.



అమలాపురంలో ప్రైవేటు ఆసుపత్రి వద్ద మోహరించిన పోలీసులు

నాలుగేళ్ల పాటు ప్రాణాలను నిలుపుతూ వచ్చిన ఆ మాత్ర హృదయానికి చివరకు గర్భశోకమే మిగిలింది. ఓ ప్రైవేటు ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంతో పన్నెండేళ్ల బాలుడు అనంత లోకాల్లోకి వెళ్లిపోయాడు. తమకు న్యాయం చేయాలని వేడుకున్న కుటుంబికులను పోలీసులు ఏకపక్షంగా నిలువరించి. . నిస్సహాయస్థితిలోకి నెట్టి పంపించి వేశారు. ఈ పరిస్థితులన్నీ అమలాపురంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో నాటకీయ పరిణామాల మధ్య బుధవారం చోటు చేసుకున్నాయి. అల్లవరం మండలం రెల్లుగడ్డ గ్రామానికి చెందిన చాట్ల సుధీర్‌వర్మ(12) రెండు రోజులుగా మృత్యువుతో పోరాడి ఓడిపోయాడు. కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న బాలుడు మృతిచెందాడని బుధవారం వైద్యులు వెల్లడించారు. బాలుని దీనస్థితి తెలిసి కూడా ఆక్సిజన్ సిలిండర్లు ఏర్పాటు చేయడంలో జరిగిన జాప్యం ఆ కుటుంబానికి తీరని శోకాన్ని మిగిల్చింది.

నిలదీసేలోపే.. నిలువరించేశారు..

రెండు రోజులుగా సుధీర్‌వర్మను ఆసుపత్రిలోని ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నట్లు చెబుతున్నా.. అక్కడ సరైన సమయంలో స్పందించకపోవడం వలనే సుధీర్‌వర్మ మృత్యు ఒడిలోకి చేరుకున్నాడని బంధువులు ఆరోపిస్తున్న విషయం విధితమే. మంగళవారం మధ్యాహ్నం సమయానికే సుధీర్‌వర్మ విషయంలో వైద్యులు చేతులెత్తేయగా బుధవారం ఉదయం వరకు బాలునికి వైద్య సేవలందించారని కుటుంబికులు చెపుతున్నారు. బుధవారం ఉదయం 10 గంటల సమయంలో ఆసుపత్రి వైద్యులు సుధీర్‌వర్మ మృతి చెందాడని తెలపడంతో ఆగ్రహించిన కుటుంబికులతో పాటు బంధువులు, రెల్లుగడ్డ గ్రామస్థులు ఓ దశలో ఆందోళనకు సిద్ధమయ్యారు. తమ బిడ్డకు జరిగిన అన్యాయం మరే బిడ్డకూ జరకూడదని ఆక్రోశాన్ని వెళ్లగక్కారు. ఇంతలోనే పోలీసులు రంగప్రవేశం చేసి సుధీర్‌వర్మకు సంబంధించి బంధువులను నిలువరించారు. ఓ ఎస్సై స్వయంగా బాధిత కుటుంబం వద్దకు వచ్చి పైరవీలు చేసే ప్రయత్నం చేశాడని తెలుస్తోంది. వివాదం లేకుండా చక్కబెట్టుకోవాలని.. దానికి అవసరమైతే ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడతానని చెప్పినట్లు స్వయంగా సుధీర్‌వర్మ కుటుంబికులు తెలిపారు. ఈ క్రమంలోనే అమలాపురం గ్రామీణ సర్కిల్ పరిధిలోని మరో ముగ్గురు ఎస్సైలు, 30 మంది వరకు సిబ్బంది అక్కడికి చేరుకోవడం వెనుక పలు విమర్శలు వినిపిస్తున్నాయి. తాము ఎటువంటి నిరసన తెలపకుండానే భయాందోళనలకు గురిచేసే విధంగా పోలీసుల వ్యవహారశైలి కనిపించిందని బాలుని బంధువులు వాపోయారు. అవసరం లేకున్నా అధిక సంఖ్యలో పోలీసుల బందోబస్తు నిర్వహించడంతో పాటు ఆసుపత్రి యాజమాన్యానికి వత్తాసు పలకేందుకు అత్యుత్సాహాన్ని ప్రదర్శించారంటూ విమర్శలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలోనే నాటకీయ పరిణామాల మధ్య చివరకు మధ్యాహ్నం 3 గంటల సమయంలో విగతజీవిగా మారిన సుధీర్‌వర్మ మృతదేహాన్ని స్వగ్రామం రెల్లుగడ్డకు తరలించారు. ఏదిఏమైనా సుధీర్‌వర్మకు చేదోడు వాదోడుగా దాతల నుంచి సాయాన్ని అందించడంలో 'ఈనాడు' చేసిన ప్రయత్నం చివరికి ఫలించలేకపోయింది. ఆసుపత్రి యాజమాన్యం మాత్రం సుధీర్‌వర్మ విషయంలో తమ తప్పేమీ లేదని బంధువులతో తేల్చిచెప్పడం గమనార్హం.



రెల్లుగడ్డలో సుధీర్‌వర్మ మృతదేహం

రెల్లుగడ్డలో విషాదం..

సుధీర్‌వర్మ మృతివార్తతో స్వగ్రామం రెల్లుగడ్డలో విషాదఛాయలు అలముకున్నాయి. బాలుని దీనగాథ గురించి తెలిసిన వారంతా తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. కుమారుని మరణవార్తతో తల్లి మంగాలక్ష్మి గుండెలవిసేలా రోదిస్తోంది. ఇన్నాళ్లూ కంటిపాపలా కాపాడుకున్నా అందని లోకాలకు వెళ్లిపోయావంటూ ఆ కుటుంబం కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది.

రిజర్వేషన్ల కోసం ముందుకు సాగుదాం

మాజీమంత్రి ముద్రగడ పిలుపు

కిర్లంపూడి, న్యూస్‌టుడే: కాపులకున్న రిజర్వేషన్లు 1966లో తొలగించాక ఇప్పటి వరకు కాపు జాతి చాలా మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని ఇప్పుడు అప్రమత్తతో ముందుకు సాగకపోతే మరెప్పుడూ రిజర్వేషన్లు సాధించుకోలేమని మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం పేర్కొన్నారు. బుధవారం పశ్చిమగోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గం, జిల్లాలో పిఠాపురం, కత్తిపూడి, దివిలి, ప్రత్తిపాడు, గొల్లప్రోలు, రాజమహేంద్రవరం, కాకినాడ తదితర ప్రాంతాల నుంచి తరలివచ్చిన వారితో సమావేశం ఏర్పాటు చేసి ముద్రగడ మాట్లాడారు. అంతకు ముందు కాపుసంఘాల నాయకులు, ఐకాస నాయకులతో కలిసి ముద్రగడ కంచాలపై గరిటెలతో కొడుతూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముద్రగడ మాట్లాడుతూ కాపులలో 95 శాతం పూటగడవని వారే ఉన్నారన్నారు. గ్రామాలలో అందుబాటులో ఉన్న యువకులు, స్థానిక మహిళలతో కలిసి శాంతియుత నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రానున్న మూడునెలలు క్రియాశీలకమని, అందరూ బాధ్యతలను పంచుకుంటూ రిజర్వేషన్లు సాధనకోసం ఎవరివంతు ప్రయత్నం వారు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఐకాస నాయకుడు ఆకుల రామకృష్ణ మాట్లాడుతూ గ్రామాలలో ఇంటింటికి వెళ్లి రిజర్వేషన్లు సాధిస్తే కలిగే ప్రయోజనాలు వివరించాలన్నారు. న్యాయవాద ఐకాస నాయకుడు ఆరేటి ప్రకాష్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎవరెవరినో అందలం ఎక్కించేందుకు కష్టపడ్డామని, ఇప్పుడు మనకోసం మనం కష్టపడితే మనభవిష్యత్తు తరాలవారికి ఎనలేని మేలుచేసినవారవుతామన్నారు. వాసిరెడ్డి ఏసుదాసు మాట్లాడుతూ మనమంతా ప్రజాహితం కోరి పనిచేస్తున్నామని ఎవరినీ ఇబ్బంది పెట్టడంలేదన్నారు.



ప్లకార్డులు చేతపట్టి నిరసన వ్యక్తం చేస్తున్న ముద్రగడ పద్మనాభం, కాపు సంఘాల నాయకులు

కాపులను బీసీల్లో కలపొద్దని పోస్టుకార్డు ఉద్యమం

రంగంపేట, న్యూస్‌టుడే: కాపులను బీసీల్లో కలిపి బీసీలకు అన్యాయం చేయొద్దని కోరుతూ రెండు కోట్ల పోస్టుకార్డులను ప్రధాని మోదీకి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు పంపిస్తున్నట్లు బీసీ సంఘం రాష్ట్ర ఉద్యమ నాయకుడు పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు తెలిపారు. బీసీలలో కాపులను కలపొద్దని కోరుతూ బుధవారం రాత్రి రంగంపేటలో మహిళలు బిందెలు, చెంబులతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు అన్యాయం చేస్తే సహించమని హెచ్చరించారు. కాపులే పార్టీకి అండగా ఉంటే తుని, ప్రత్తిపాడు, పిఠాపురం, జగ్గంపేట, కొత్తపేట నియోజకవర్గాలలో తెదేపా ఎందుకు గెలవలేదో సీఎం చంద్రబాబు తెలుసుకోవాలని ఆయన సూచించారు. బీసీ సంఘ నాయకులు గుత్తుల సుబ్రహ్మణ్యం, సూరంపూడి అర్జున్, బొంతు వెంకటరావు, వనుం భీమరాజు, మేడిశెట్టి వెంకటేశ్వరరావు, మీసాల నాగరాజు పాల్గొన్నారు.



రంగంపేటలో మాట్లాడుతున్న సంఘం నాయకుడు వెంకటేశ్వరరావు



గెలుపుతో తెదేపాకు కనువిప్పు కలిగించాలి

వైకాపా జిల్లా ఇన్‌ఛార్జి, మాజీ మంత్రి ధర్మాన

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో అధికార తెదేపాను ఓడించడం ద్వారా ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని వైకాపా జిల్లా ఇన్‌ఛార్జి, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు కోరారు. బుధవారం కాకినాడ ఓ హోటల్‌లో రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి, ఎమ్మెల్సీ పిల్లి సుభాష్‌చంద్రబోస్, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, మాజీ జడ్పీ ఛైర్మన్ వేణు, కాకినాడ పార్లమెంట్ ఇన్‌ఛార్జి చలమలశెట్టి సునీల్, కాకినాడ నగర వైకాపా కో-ఆర్డినేటర్లు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, ముత్తా శశిధర్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరపాలక సంస్థ ఎన్నికల్లో 48 డివిజన్ల నుంచి వైకాపా అభ్యర్థులు పోటీ చేస్తున్నారని చెప్పారు. వీరందరికి బీ-ఫారాలు అందజేశామన్నారు. అన్ని డివిజన్లలో ప్రజాభిప్రాయం సేకరించిన తరువాతే బలమైన అభ్యర్థులను బరిలో నిలిపినట్లు తెలిపారు. అన్ని సామాజిక వర్గాలకు సముచిత స్థానంలో సీట్లు కేటాయించామన్నారు. ఈ ఎన్నికల్లో వైకాపాను గెలిపించడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలన్నారు. కాకినాడ ఆకర్షణీయ నగరం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిబంధకంగా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వ వాటా చెల్లించకపోవడంతో అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. కాకినాడ నగరంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. అధికార పార్టీకి నగర ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. అభ్యర్థుల ఎంపికలో ఎటువంటి అసంతృప్తులు లేవని, అన్నింటిని బేరీజు వేసుకుని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎన్నికల్లో పోటీలో నిలిపే అభ్యర్థులకు బీ-ఫారాలు అందజేశారు.



నగరపాలక సంస్థ ఎన్నికలపై సమీక్షిస్తున్న మంత్రులు యనమల, చినరాజప్ప తదితరులు

అన్ని డివిజన్లలోను తెదేపా విజయం సాధించాలి

ఇన్‌ఛార్జీలతో మంత్రులు యనమల, చినరాజప్ప సమావేశం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలని డివిజన్ ఇన్‌ఛార్జీలకు ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు, ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప సూచించారు. బుధవారం యనమల నివాసంలో డివిజన్ ఇన్‌ఛార్జీలతో సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నికల ప్రచారాన్ని వ్యూహాత్మకంగా చేపట్టాలన్నారు. డివిజన్‌లో ప్రతీ ఓటరును అభ్యర్థి కలిసేలా పర్యటన షెడ్యూలను రూపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, డివిజన్‌లో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు, జడ్పీఛైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్, ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే మా ఎజెండా

ఈనాడు, కాకినాడ


ఈనాడు: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో తెదేపా వ్యూహం ఎలా ఉండబోతోంది..?

యనమల: నగరపాలక సంస్థ ఎన్నికల కోసం తెలుగుదేశం పార్టీ ఎంతో నమ్మకంతో ప్రజల వద్దకు వెళ్తోంది. మూడేళ్లలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాం. ప్రజల్లో ప్రభుత్వం పట్ల నమ్మకం ఉంది. పేదలు, మహిళలు, ఉద్యోగులు.. ఇలా అన్ని వర్గాల వారి కోసం పథకాలు అమలు చేస్తున్నాం. ప్రజల్లో సానుకూల సంకేతాలు ఉన్నాయి. కాకినాడ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా రూ. 1,212 కోట్లు ఖర్చు పెడుతున్నాం. ఇప్పటికే రూ. 400 కోట్లు వెచ్చించాం. కాకినాడ నగరాన్ని స్మార్ట్‌సిటీగా అభివృద్ధి చేయడం కోసం కేంద్రం ఏటా రూ. 100 కోట్లు ఇస్తోంది. భూగర్భ డ్రైనేజీ, రహదారుల నిర్మాణంలో గతంలో ఎన్నడూ లేని అభివృద్ధి జరుగుతోంది. అభివృద్ధి చేసే పార్టీకే ప్రజలు ఓట్లు వేస్తారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో కూడా తెదేపా ప్రజలకు అండగా ఉండేది. రాష్ట్రంలో కాకినాడ ప్రత్యేక ప్రాంతం. తీరంలో ఉన్న కాకినాడ పరిసరాల్లో రూ. వేల కోట్ల పెట్టుబడులు రాబోతున్నాయి. కాకినాడ చుట్టూ పర్యాటక, పారిశ్రామిక ప్రగతి అధికంగా ఉంది. అందువల్లే కాకినాడ ఒక ఆకర్షణీయ ప్రాంతంగా మారబోతోంది. ఇది తెదేపాతోనే సాధ్యం అవుతుంది. ఆ నమ్మకంతోనే ఎన్నికలకు వెళ్తున్నాం.



ఈనాడు: ఎన్నికల ప్రచారాన్ని ఎప్పటి నుంచి నిర్వహిస్తారు..?.

యనమల: పార్టీ ముఖ్య నాయకులు ఒకటి, రెండు రోజుల్లో పూర్తి స్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తారు. గురువారం సాయంత్రం నుంచే పార్టీ నేతలు, అభ్యర్థులు ఆయా డివిజన్ల పరిధిలో ప్రచారాన్ని ముమ్మరం చేస్తారు. దీనికి అదనంగా ఇతర నేతల ప్రచార కార్యక్రమాలూ ఉంటాయి.



ఈనాడు: చాలా కాలంగా తెదేపాకు మంచి పట్టున్న జగన్నాథపురం ప్రాంతంలో ప్రస్తుతం పార్టీ పరిస్థితి ఏమిటి..?

జవాబు: జగన్నాథపురంలో మత్స్యకారులు మొదటి నుంచీ పార్టీకి అండగానే ఉన్నారు. చిన్న చిన్న ఇబ్బందులు ఉంటే వాటిని సర్దుబాటు చేసుకుంటాం. తీర ప్రాంతంలో మత్స్యకార కుటుంబాల మద్దతు తెదేపాకే ఉంది. మాకు నలుగురు ఎమ్మెల్యేలు ఉన్నారు. గిట్టని వారు కొందరు వీరిలో విభజన తేవాలని ప్రయత్నిస్తున్నారు. అలాంటి వారి మాటలను మత్స్యకారులు నమ్మరు. బీసీలు తెలుగుదేశం పార్టీతోనే ఉన్నారు.

ఈనాడు: కాకినాడలో కాంగ్రెస్‌కు ఉన్న సంప్రదాయ ఓటు బ్యాంకు తమకు కలిసి వస్తుందని వైకాపా భావిస్తోంది. దీనిపై మీ స్పందనేమిటి..?

యనమల: గత ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ప్రజలు జీరో చేశారు. వారు చేసిన పాపాన్ని ప్రజలు మరచిపోలేదు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో కాకినాడలో రెండు అసెంబ్లీ స్థానాలూ తెదేపాకే వచ్చాయి. అంటే కాంగ్రెస్ ఓట్లు తెలుగుదేశం వైపు ఉన్నాయనడానికి ఇంతకంటే నిదర్శనం ఏమీ లేదు. తల్లి కాంగ్రెస్ ఓటు పిల్ల కాంగ్రెస్ వైపు పోతుందనేది ఒట్టి భ్రమ మాత్రమే.

ఈనాడు: తెదేపా సీట్లు ఆశించి అవకాశం రాని వారు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడతారనే సంకేతాలు ఉన్నాయి. ఇలాంటి సమస్యలను ఎలా అధిగమిస్తారు.?

జవాబు: మాది క్రమశిక్షణ కలిగిన పార్టీ. ఇందులో ప్రతి వ్యక్తీ చాలా క్రమశిక్షణతో ఉంటారు. ఇప్పటికే పలువురి చేత నామినేషన్లు ఉపసంహరింపజేశాం. పార్టీ తరఫున మొత్తం 150 మంది నామినేషన్లు వేశారు. వీరిలో 80 శాతం మంది ఉపసంహరించుకున్నారు. స్థానిక ఎమ్మెల్యేకు తెలియకుండా వేసే నామినేషన్లు కొన్ని ఉంటాయి. అభ్యర్థులను పిలిపించి అందరికీ నచ్చజెబుతాం. అక్కడక్కడా కొందరు రెబల్స్ ఉన్నారు. వారు కూడా నెమ్మదిగా పార్టీ కోసం పనిచేస్తారు. గురువారం పార్టీ రాష్ట్ర అధ్యక్షుని ఆధ్వర్యంలో కాకినాడలో ఎన్నికల కమిటీ సమావేశాన్ని నిర్వహిస్తున్నాం. ఈ సందర్భంగా డివిజన్లకు ఇన్‌ఛార్జులుగా ఏర్పాటు చేసిన కమిటీలతో సంప్రదించి అసంతృప్తవాదులు పార్టీతో కలిసి పనిచేసే ఏర్పాట్లు చేస్తాం. అన్ని పార్టీల్లో సీట్లు ఆశించి కొంత అసంతృప్తితో ఉండే వారు ఉంటారు. అది తాత్కాలికంగానే ఉంటుంది. ఆ తరువాత అందరూ కలిసి పనిచేస్తారు.

ఈనాడు: కాకినాడ నగరపాలక ఎన్నికల్లో భాజపాతో పొత్తు పెట్టుకోవడంపై పార్టీ శ్రేణుల్లో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఈ పరిస్థితిని ఎలా అధిగమిస్తారు..?

యనమల: భాజపాతో పొత్తును స్థానికంగా చూసే అంశం కాదు. కేంద్రంలో మాకూ భాగస్వామ్యం ఉంది. అలాగే రాష్ట్రంలో భాగస్వామ్యం ఉంది. ప్రస్తుతం కాకినాడ ఎన్నికల్లోనే అదే ప్రాతిపదికన భాగస్వామ్యం పెట్టుకున్నాం. ఇద్దరం కలిసి పనిచేస్తాం. వారి బలాలు వారికి ఉంటాయి. మా బలం మాకు ఉంది. రెండూ కలిస్తే పార్టీ విజయం సాధిస్తుందని నమ్ముతున్నాం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిష్ఠ కలిసి వస్తుంది. కేంద్రం స్మార్ట్‌సిటీగా కాకినాడను ఎంపిక చేసి నిధులు ఇస్తోంది. ఓటర్లు ఇవన్నీ గమనించే తమకు ఓటు వేస్తారు.

పోటీలో 241 మంది అభ్యర్థులు

అత్యధికంగా 121 మంది స్వతంత్రులు ▮ కాంగ్రెస్ నుంచి 17 మందే పోటీ

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ ఎన్నికలకు సంబంధించి బుధవారంతో ఉపసంహరణలకు గడువు ముగిసింది. నామపత్రాలు దాఖలు చేసిన వారిలో మొత్తం 449 మంది అభ్యర్థులు పోటీకి అర్హత సాధించారు. వారిలో 208 మంది తమ నామపత్రాలను ఉపసంహరించుకున్నారు. 241 మంది పోటీలో ఉన్నారు. తెదేపా నుంచి 39 మంది, వైకాపా నుంచి 48 మంది, కాంగ్రెస్ నుంచి 17 మంది, భాజపా తరఫున 9 మంది, బీఎస్పీ నుంచి ముగ్గురు, సీపీఐ, సీపీఎం తరఫున చెరో ఇద్దరు పోటీలో ఉన్నారు. స్వతంత్ర అభ్యర్థులుగా 121 మంది పోటీలో ఉన్నారు. ఏడు డివిజన్లు మినహా మిగతా అన్నిచోట్లా స్వతంత్ర అభ్యర్థులు పోటీలో ఉన్నారు. 7, 14, 15, 20, 22, 31, 33 డివిజన్లలో మాత్రమే స్వతంత్ర అభ్యర్థులు లేరు. సీపీఐ 8, 9 డివిజన్లలో, సీపీఎం 2, 20 డివిజన్లలో బరిలో నిలిచాయి. తెదేపా మిత్రపక్షంగా భాజపా 4, 5, 9, 29, 35, 36, 39, 41, 47 డివిజన్లలో పోటీ చేస్తోంది. 32వ డివిజన్‌లో అత్యధికంగా 9 మంది స్వతంత్రులు పోటీలో ఉన్నారు.

పార్టీలకు రెబల్స్ బెడద

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ ఎన్నికల్లో ప్రధాన పార్టీలకు రెబల్స్ బెడద వెంటాడుతోంది. పలు డివిజన్లలో టిక్కెట్లు దక్కని అసమ్మతివాదులు పోటీకి సై అంటున్నారు. అసంతృప్తికి గురైన సదరు నాయకులు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. నామపత్రాలను ఉపసంహరించుకోవాలంటూ పార్టీ నాయకులు సాగించిన బుజ్జగింపులు ఫలించలేదు. మిత్రపక్షం భాజపాకు సీట్లు సర్దుబాటు, సామాజిక సమీకరణాల కారణంగా కొన్నిచోట్ల తెదేపా నాయకులకు టిక్కెట్లు దక్కలేదు. దీంతో ప్రధానంగా నాలుగు చోట్ల తెదేపా రెబల్ అభ్యర్థులు పోటీలో ఉన్నారు. వైకాపాకూ రెబల్స్ బెడద తప్పేలా లేదు. పలువురు అభ్యర్థులు స్వతంత్రులుగా బరిలోకి దిగేందుకు సిద్ధమవుతున్నారు.

ఇక ప్రచార బరిలోకి...

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ ఎన్నికలలో పోటీచేసేందుకు టిక్కెట్లు ఖరారు చేసిన అభ్యర్థులకు తెదేపా బి.ఫారాలను అందచేసింది. నగర నియోజకవర్గ పరిధిలో 34 మంది అభ్యర్థులకు స్థానిక ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు నివాసంలో బుధవారం వీటిని అందచేశారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు చేతులమీదుగా ఈ ఫారాలను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థఛైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు కటకంశెట్టి బాబి, పార్టీ కార్యాలయ కార్యదర్శి మందాల గంగసూర్యనారాయణ పాల్గొన్నారు.



47వ డివిజన్‌లో రిటర్నింగ్ అధికారికి బిఫారం అందజేస్తున్న భాజపా అభ్యర్థి గుంటూరు పద్మ

భాజపా తరపున...

గాంధీనగర్, న్యూస్‌టుడే: నామపత్రాల ఉపసంహరణ చివరిరోజున భాజపా అభ్యర్థులంతా బి-ఫారం అందజేసేందుకు తరలివెళ్లారు. నగరంలోని 9వ డివిజన్‌లో రామకృష్ణా పాఠశాలలోని కేంద్రంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు వై. మాలకొండయ్య బాలాత్రిపుర సుందరి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం రిటర్నింగ్ అధికారికి బి ఫారం అందజేశారు. పార్టీ తరపున పోటీలో ఉన్న మిగతా ఎనిమిదిమంది అభ్యర్థులు బి-ఫారాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు తమ అనుచర గణంతో కలిసి వచ్చి ఆయా కేంద్రాల్లో అందజేశారు.

కాంగ్రెస్ విజయానికి కృషి: పళ్లంరాజు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులకు బీ-ఫారాలు అందజేశారు. బుధవారం ఉదయం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో కేంద్ర మాజీ మంత్రి పళ్లంరాజు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పంతం నానాజీ చేతుల మీదుగా 17 మంది కాంగ్రెస్ అభ్యర్థులకు బీ-ఫారాలు అందజేశారు. ప్రచార సామగ్రి పంపిణీ చేశారు. వీరందరితో కేంద్ర మాజీ మంత్రి పళ్లంరాజు మాట్లాడారు. పార్టీని ఈ ఎన్నికల్లో గెలిపించాలని, అందుకు శాయశక్తులా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ గతంలో చేసిన అభివృద్ధిని అజెండా చేసుకుని ప్రజల వద్దకు వెళతామని డీసీసీ అధ్యక్షుడు నానాజీ చెప్పారు. కార్యక్రమంలో ఏపీసీసీ బీసీసెల్ అధ్యక్షుడు నులుకుర్తి వెంకటేశ్వరరావు, తూము కృష్ణచైతన్య, రోకళ్ల సత్తిరాజు, బొల్లం రెడ్డి రవిరాజా తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ

ముఖ్యమైన తేదీలు

★ ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో పోస్టులకు: *9* సెప్టెంబరు
★ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పోస్టులకు: *12* సెప్టెంబరు
★ వైద్య విధాన పరిషత్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ పోస్టులు, లెక్చరర్ పోస్టులు, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ పోస్టులకు: *15* సెప్టెంబరు

1857 ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు



టీఎస్‌పీఎస్‌సీ

తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిరుద్యోగులకు తీపి కబురు ప్రకటించింది. మొత్తం 2345 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. వివిధ శాఖల్లో జనరల్ రిక్రూట్‌మెంట్ కింద ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఖాళీలు, అర్హతలు, ఎంపిక విధానం మొదలైన వివరాలు..

ఫారెస్ట్ బీట్ ఆఫీసర్

మొత్తం ఖాళీలు: 1857
వయసు: 18 నుంచి 31 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతన శ్రేణి: రూ.16,400 - 49,870
అర్హత: ఇంటర్ లేదా తత్సమాన అర్హత అవసరం.

★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.

పేపర్ – 1: జనరల్ నాలెడ్జ్‌కి సంబంధించిన 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు. మార్కులు: 100.

పేపర్ – 2: జనరల్ మ్యాథమెటిక్స్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు. మార్కులు: 100.

★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్‌లో ప్రారంభం.

చివరి తేది: 12 సెప్టెంబరు

సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులు

★ మొత్తం ఖాళీలు: 205.
★ విభాగాల వారీగా ఖాళీలు: అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ - 41, పీడియాట్రిక్స్ - 27, అనెస్తీషియా - 39, ఆర్థోపెడిక్స్ - 5, ఈఎన్‌టీ - 20, డెర్మటాలజీ - 1, పాథాలజీ - 16, జనరల్ మెడిసిన్ - 34, సైకియాట్రిక్ - 3, రేడియాలజీ - 3, జనరల్ సర్జరీ - 16.
★ అర్హత: సంబంధిత విభాగంలో పీజీ డిగ్రీ/ డిప్లొమా లేదా తత్సమాన అర్హత అవసరం.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ.40,270 - 93,270
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: పేపర్ - 1లో జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.
  ✪ పేపర్ - 2లో సెక్షన్ - ఎ, సెక్షన్ - బి అనే రెండు విభాగాలు ఉంటాయి. సెక్షన్ - ఎలో బేసిక్ యూజీ సిలబస్ నుంచి 75 ప్రశ్నలు ఇస్తారు (అందరికీ కామన్). సెక్షన్ - బిలో సంబంధిత పీజీ డిప్లొమా/ పీజీ డిగ్రీ సిలబస్ నుంచి 75 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 300.
  ✪ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

చివరి తేది: 15 సెప్టెంబరు

ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్

★ మొత్తం ఖాళీలు: 90
★ అర్హత: అగ్రికల్చర్ ఒక సబ్జెక్టుగా ఏదైనా డిగ్రీ లేదా బోటనీ/ ఫారెస్ట్రీ/ హార్టికల్చర్/ జువాలజీ/ ఫిజిక్స్/ కెమిస్ట్రీ/ మ్యాథమెటిక్స్/ స్టాటిస్టిక్స్/ జియాలజీలో గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులై ఉండాలి లేదా కెమికల్/ మెకానికల్/ సివిల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 18 నుంచి 31 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ.21,230 - 63,010
★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.

పేపర్ – 1: జనరల్ నాలెడ్జ్‌కి సంబంధించి 100 మార్కులకు 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు.

పేపర్ – 2: జనరల్ మ్యాథమెటిక్స్ నుంచి 100 మార్కులకు 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు.

★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభమవుతాయి.

చివరి తేది: 12 సెప్టెంబరు

ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్

★ మొత్తం ఖాళీలు: 67.
★ అర్హత: అగ్రికల్చర్/ బోటనీ/ కెమిస్ట్రీ/ కంప్యూటర్ అప్లికేషన్స్ లేదా కంప్యూటర్ సైన్స్/ ఇంజినీరింగ్ (అగ్రికల్చర్/ కెమికల్/ సివిల్/ కంప్యూటర్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్/ మెకానికల్)/ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/ ఫారెస్ట్రీ/ జియాలజీ/ హార్టికల్చర్/ మ్యాథమెటిక్స్/ ఫిజిక్స్/ స్టాటిస్టిక్స్/ వెటర్నరీ సైన్స్/ జువాలజీలో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 18 నుంచి 28 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ.31460 - 84970
★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: జనరల్ ఇంగ్లిష్ పేపర్ (100 ప్రశ్నలు ఇస్తారు. సమయం: 100 నిమిషాలు. మార్కులు: 100), మ్యాథమెటిక్స్ పేపర్ (ఎస్ఎస్‌సీ/ హయ్యర్ స్కూల్ స్టాండర్డ్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. సమయం: 100 నిమిషాలు. మార్కులు: 100)లో సాధించిన మార్కులను క్వాలిఫయింగ్ మార్కులుగా పరిగణిస్తారు. 150 మార్కులకు జనరల్ స్టడీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. ఆప్షనల్ పేపర్‌లో (ఏదైనా ఒకటి మాత్రమే) 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మరో 50 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.
★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
★ చివరి తేది: 12 సెప్టెంబరు

ట్యూటర్

★ మొత్తం ఖాళీలు: - 65
★ విభాగాల వారీగా ఖాళీలు: క్లినికల్ - 33. ఎంబీబీఎస్ లేదా తత్సమాన అర్హత అవసరం.
★ నాన్ - క్లినికల్ - 32. ఎంబీబీఎస్/ ఎంఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి.(మెడికల్ స్పెషాలిటీ విభాగాల్లో)
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

ఉద్యోగాలు

★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.
★ పేపర్ - 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.
★ పేపర్ - 2: డిగ్రీ స్థాయిలో మెడికల్ సైన్స్, జనరల్ మెడిసిన్ నుంచి 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.
★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్‌లో.
★ చివరి తేది: 15 సెప్టెంబరు

ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్లు

★ మొత్తం ఖాళీలు: 43.
★ అర్హత: ఎంబీబీఎస్ లేదా తత్సమాన అర్హత అవసరం.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ.40,270 - 93,780
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో ప్రశ్నలు ఇస్తారు.

పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఉంటాయి. సమయం: రెండున్నర గంటలు, మార్కులు 150.

పేపర్ – 2: డిగ్రీ స్థాయిలో మెడికల్ సైన్స్, జనరల్ మెడిసిన్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. మార్కులు: 300. వ్యవధి: రెండున్నర గంటలు.

★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

చివరి తేది: 15 సెప్టెంబరు

డెంటల్ అసిస్టెంట్ సర్జన్లు

★ మొత్తం ఖాళీలు: 10.
★ అర్హత: బీడీఎస్ ఉత్తీర్ణులై ఉండాలి. తెలంగాణ స్టేట్ డెంటిస్ట్స్ రిజిస్ట్రేషన్ ట్రైబ్యునల్‌లో లేదా ఏపీ స్టేట్ డెంటల్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకుని ఉండాలి.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ.40,270 - 93,270
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహిస్తారు.

పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 150.

పేపర్ – 2: డిగ్రీ స్థాయిలో డెంటల్ సర్జరీకి సంబంధించి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 300.

★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు ఉంటుంది.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
★ చివరి తేది: 15 సెప్టెంబరు

లెక్చరర్లు

★ మొత్తం ఖాళీలు: 6
★ విభాగాలు: రేడియోలాజికల్ ఫిజిక్స్, ఫిజిక్స్
★ అర్హత: ప్రథమశ్రేణి మార్కులతో ఫిజిక్స్/ న్యూక్లియర్ ఫిజిక్స్‌లో ఎంఎస్సీ ఉత్తీర్ణతతోపాటు బార్క్ నుంచి హాస్పిటల్ ఫిజిక్స్, రేడియోలాజికల్ ఫిజిక్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రెయినింగ్ కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ. 37,100 - 91,450
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో ప్రశ్నలు ఇస్తారు.

పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.

పేపర్ – 2: పోస్ట్ ఎంఎస్సీ డిప్లొమా స్థాయిలో రేడియోలాజికల్ ఫిజిక్స్/ మెడికల్ ఫిజిక్స్‌కు సంబంధించి 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.

★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు ఉంటుంది.
★ చివరి తేది: 15 సెప్టెంబరు

ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో అసిస్టెంట్ ఫిజియోథెరపిస్ట్

★ ఖాళీలు: 2
★ అర్హత: ఫిజియోథెరపీలో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ.17,890 - 53,950
★ ఎంపిక: రాతపరీక్ష ఆధారంగా.
★ పరీక్షా విధానం: మొత్తం 300 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. ప్రశ్నలు ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటాయి.

పేపర్ 1: జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. మార్కులు 150. సమయం: రెండున్నర గంటలు.

పేపర్ 2: ఫిజియోథెరపీ (డిప్లొమా స్థాయిలో) నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు 150.

★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

చివరి తేది: 15 సెప్టెంబరు

వెబ్‌సైట్: **www.tspsc.gov.in**

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ

గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✪ ఖాళీలు: హిస్టరీ, ఆర్కియాలజీ - 1.
✪ తెలుగు, ఓరియంటల్ లాంగ్వేజెస్ - 1.
✪ కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్ - 1.
✪ సోషియాలజీ, సోషల్ వర్క్ - 1.
✪ డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ఛైర్ - 1.
✪ జువాలజీ - 1.
✪ బోటనీ, మైక్రోబయాలజీ - 1.
✪ మ్యాథమెటిక్స్ - 1.
✪ కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ - డీన్ - 1.
✪ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
✪ పూర్తిచేసిన దరఖాస్తుతోపాటు 'రిజిస్ట్రార్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, నాగార్జున నగర్ - 522510, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్' పేరిట ఎస్‌బీఐలో తీసిన రూ.2 వేల డీడీ జతచేసి పంపాలి.

చివరి తేది: 9 సెప్టెంబరు

వెబ్‌సైట్: **www.anu.ac.in**

బి.ఆర్.అంబేడ్కర్ యూనివర్సిటీ

శ్రీకాకుళంలోని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ యూనివర్సిటీ ఆర్ట్స్, సైన్స్ విభాగాల్లో ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✪ వివరాలు: ఆర్ట్స్: ప్రొఫెసర్ (లా - 1, సోషల్ వర్క్ - 1)
✪ సైన్స్: ప్రొఫెసర్ (బయోటెక్నాలజీ - 1, మ్యాథమెటిక్స్ - 1, ఆర్గానిక్ కెమిస్ట్రీ - 1).
✪ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
✪ రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.2000

చివరి తేది: ***29 ఆగస్టు***

✪ వెబ్‌సైట్: **www.brau.edu.in**

ఐఐఎం, విశాఖపట్నం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నాన్‌టీచింగ్ పోస్టులు భర్తీ చేయనుంది.

✪ ఖాళీలు: అకౌంటెంట్ -1, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (జనరల్ అడ్మినిస్ట్రేషన్) - 1, జూనియర్ ఇంజినీర్ -1, సీనియర్ లైబ్రరీ అండ్ ఇన్ఫో అసిస్టెంట్ - 1, స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్ - 1.

వెబ్‌సైట్: **www.iimv.ac.in**

IBPS - RRBs Recruitment


No. of Questions: 80 Maximum Marks: 80 Time: 45 Mts.

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

(37 – 39):




37. I. ✔ II. ✔
Both I and II follows.

38. I. ✔ II. ✕
Only I follows.

39. I. ✕ II. ✕
Neither I nor II follows.

40.



I. ✕ II. ✔
Only II follows.

41. 8×20 men = 8×32 women
$\Rightarrow$ 5 men = 8 women
5 men + 8 women = 16 women
$M_1D_1 = M_2 D_2$
$\Rightarrow 8 \times 32 = 16 \times D_2$
$\Rightarrow D_2 = \frac{8 \times 32}{16} = 16$ days

42. Side of the square
$= \sqrt{1024} = 32$ cm.
$\therefore$ Length of rectangle
$= 2 \times 32 = 64$ cm.
Breadth of rectangle = 32 – 12 = 20 cm.
$\therefore$ Required ratio = 64 : 20 = 16 : 5

43. $x + x + 2 + x + 4 + x + 6 + x + 8 = 220$
$\Rightarrow 5x + 20 = 220 \Rightarrow x = 40$
Second lowest number of different set
$= 2 \times 40 - 37 = 43$
$\therefore$ Required sum
$= 42 + 43 + 44 + 45 + 46 = 220$

44. Bus fare = Rs. 420
Train fare $= 2 \times 420 \times \frac{3}{4}$ = Rs. 630
$\therefore$ Required total fare
= Rs. $(2 \times 420 + 4 \times 630)$ = Rs. (840 + 2520)
= Rs. 3360

45. Speed of tractor $= \frac{360}{12} = 30$ kmph
Speed of jeep $= 30 \times \frac{250}{100} = 75$ kmph
$\therefore$ Speed of car $= \frac{3}{5} \times 75 = 45$ kmph
$\therefore$ Average speed of car and jeep together
$= \left(\frac{75 + 45}{2}\right)$ kmph = 60 kmph

46. Gita's average earnings
$= \frac{140 + 200 + 420 + 400}{4} = \frac{1160}{4}$ = Rs. 290

47. Amount earned by Rahul and Naveen
= 180 + 260 + 340 + 160 = Rs. 940

48. Naveen's total earnings on Wednesday
= 420 + 120 = Rs. 540

49. Required difference = 240 – 200 = Rs. 40

50. Required ratio = 360 : 120 : 160
= 9 : 3 : 4

51. It is obvious from the table.

52. Percentage increase in 2006
$= \frac{-12.5 - 5.3}{5.3} \times 100 = 136$

53. Required difference
$= (14.5 - 6.6) \times 1000$ = Rs. 7900

54. Total monthly rent at Virar over the years
$= (1.1 + 2.1 + 1.8 + 3.6 + 5.5 + 7.8) \times 1000$
= Rs. 21900
$\therefore$ Required percentage $= \frac{9800}{21900} \times 100 = 45$

55. It is obvious from the table.

56. I. $5x^2 - 18x + 9 = 0$
$\Rightarrow 5x^2 - 15x - 3x + 9 = 0$
$\Rightarrow 5x(x - 3) - 3(x - 3) = 0$
$\Rightarrow (x - 3)(5x - 3) = 0$
$\therefore x = 3$ or $\frac{3}{5}$
II. $20y^2 - 13y + 2 = 0$
$\Rightarrow 20y^2 - 8y - 5y + 2 = 0$
$\Rightarrow 4y(5y - 2) - 1(5y - 2) = 0$
$\Rightarrow (4y - 1)(5y - 2) = 0$
$\therefore y = \frac{1}{4}$ or $\frac{2}{5}$
Clearly, x > y

57. I. $x^3 = 878 + 453 = 1331$
$\therefore x = \sqrt[3]{1331} = 11$
II. $y^2 = 82 + 39 = 121$
$\therefore y = \sqrt{121} = \pm 11$
$\therefore x \geq y$

58. I. $\frac{3}{\sqrt{x}} + \frac{4}{\sqrt{x}} = \sqrt{x}$
$\Rightarrow 3 + 4 = x \Rightarrow x = 7$
II. $y^3 - \frac{(7)^{7/2}}{\sqrt{y}} = 0$
$\Rightarrow y^{7/2} = 7^{7/2} \Rightarrow y = 7$
$\therefore x = y$

59. I. $9x - 4x = 54.55 + 15.45$
$\Rightarrow 5x = 70 \Rightarrow x = 14$
II. $\sqrt{y + 155} = 7 + 6 = 13$
$\Rightarrow y + 155 = 169$
$\Rightarrow y = 169 - 155 = 14$
$\therefore x = y$

60. I. $x^2 + 11x + 30 = 0$
$\Rightarrow x^2 + 6x + 5x + 30 = 0$
$\Rightarrow x(x + 6) + 5(x + 6) = 0$
$\Rightarrow (x + 5)(x + 6) = 0$
$\therefore x = -5$ or -6
II. $y^2 + 7y + 12 = 0$
$\Rightarrow y^2 + 4y + 3y + 12 = 0$
$\Rightarrow y(y + 4) + 3(y + 4) = 0$
$\Rightarrow (y + 3)(y + 4) = 0$
$\therefore y = -3$ or -4
Clearly, x < y

61. The pattern of the number series is :
$7 \times 2 + 6 = 20$; $20 \times 2 + 6 = 46$
$46 \times 2 + 6 = 98$
$98 \times 2 + 6 = 202$
$202 \times 2 + 6 = 404 + 6 =$ [410]

Send your feedback to
pratibhadesk@eenadu.net

62. The pattern of the number series is :
$210 - 1^3 = 209$
$209 + 2^2 = 213$
$213 - 3^3 = 186$
$186 + 4^2 = 202$
$202 - 5^3 = 202 - 125 =$ [77]

63. (5) The pattern of the number series is :
27 + 11 = 38
38 + 33 = 71
71 + 55 = 126
126 + 77 = 203
203 + 99 = [302]

64. (3) The pattern of the number series is :
$435 - 9 \times 9 = 354$
$354 - 9 \times 8 = 282$
$282 - 9 \times 7 = 219$
$219 - 9 \times 6 = 165$
$165 - 9 \times 5 =$ [120]

65. (3) The pattern of the number series is :
$4 + 14^2 = 4 + 196 = 200$
$200 + 13^2 = 200 + 169 = 369$
$369 + 12^2 = 369 + 144 = 513$
$513 + 11^2 = 513 + 121 = 634$
$634 + 10^2 = 634 + 100 =$ [734]

Calculations (66 – 70):
$\therefore$ 25% = 75
$\therefore 100\% = \frac{75}{25} \times 100 = 300$
$\therefore$ Total females = 300
Computer Science $\Rightarrow \frac{300 \times 35}{100} = 105$
Civil Engineering $\Rightarrow \frac{300 \times 5}{100} = 15$
Electrical Engineering $\Rightarrow \frac{300 \times 20}{100} = 60$
Mechanical Engineering $\Rightarrow \frac{300 \times 15}{100} = 45$
Bio-technology = 75
Total males = 700 – 300 = 400
Computer Science $\Rightarrow \frac{400 \times 30}{100} = 120$
Civil Engineering $\Rightarrow \frac{400 \times 15}{100} = 60$
Electrical Engineering $\Rightarrow \frac{400 \times 18}{100} = 72$
Mechanical Engineering $\Rightarrow \frac{400 \times 12}{100} = 48$
Bio-technology $= 400 \times \frac{25}{100} = 100$

66. Required percent $= \left(\frac{100 - 75}{75}\right) \times 100$
$= \frac{100}{3} = 33\frac{1}{3}\%$

67. Required ratio = 120 : 105 = 8 : 7

68. Required difference
= 72 + 48 – 60 – 45 = 15

69. Civil Engineering + Computer Science :
Total students = 105 + 15 + 120 + 60 = 300
Male students = 180
$\therefore$ Required percent $= \frac{180}{300} \times 100 = 60$

70. Required average
$= \frac{45 + 75 + 48 + 100}{2} = \frac{268}{2} = 134$

71. ? = 466 + 765 – 212 = 1019
$\therefore$ Required answer = 1020

72. $? = \frac{150 \times 150}{100} + 150$
= 225 + 150 = 375

73. $? = \frac{300 \times 750}{1000} - 1400$
= 2250 – 1400 = 850

74. ? = 51 – 34 + 21 = 38
$\therefore$ Required answer = 40

75. $? = \frac{900}{30} \times \frac{90}{300} \times \frac{600}{50} = 108$
$\therefore$ Required answer = 110

76. C.P. of wrist watch
$= \frac{100}{100 - \text{loss\%}} \times$ S.P.
= Rs. $\left(\frac{100}{75} \times 2400\right)$ = Rs. 3200
$\therefore$ Required S.P. of wrist watch =
Rs. $\left(\frac{125}{100} \times 3200\right)$
= Rs. 4000

77. Fifth number
$= 5 \times 56 - 4 \times 54 = 280 - 216 = 64$

78. Let the number be x.
$\therefore x + \frac{7}{9} \times \frac{35}{100} \times 900 = 325$
$\Rightarrow x + 245 = 325$
$\Rightarrow x = 325 - 245 = 80$

79. x + 4x + 5x + 60 = 360"
$\Rightarrow$ 10 x = 300° $\Rightarrow$ x = 30
$\therefore$ Required difference = 5x – x
= 4x = 4 × 30 = 120"

80. On dividing 1740 by 88,
the remainder = 68
$\therefore$ Required number = 68.

This model paper was prepared by subject experts of RACE Institute, Hyderabad




కాకినాడ స్వామినగర్‌లోని విద్యుత్తు స్తంభాలపై అల్లుకున్న పచ్చని తీగలు

అల్లుకున్న నిర్లక్ష్యం

కాకినాడ స్వామినగర్ రోడ్డులో విద్యుత్తు స్తంభాలపై పచ్చని తీగలు అల్లుకున్నాయి. ప్రమాదాలు జరగకముందే వీటిని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

– ఈనాడు, కాకినాడ



గంగవరం ఆశ్రమ బాలుర వసతి గృహంలో ఏర్పాటుచేసిన కొత్త ఆర్వోప్లాంట్

మన్యంలో ఆర్వో ప్లాంట్ల ఏర్పాటు


గంగవరం: ఇటీవల 'ఈనాడు'లో ప్రచురితమైన కథనాలకు గిరిజన సంక్షేమ అధికారులు స్పందించారు. గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో తాగు నీటి పథకాలకు సంబంధించిన నీటిశుద్ధి పరికరాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా గంగవరం ఆశ్రమ బాలుర, వేములో ఆశ్రమ బాలికోన్నత పాఠశాల, వసతి గృహంలో నూతన ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. మోహనాపురం, కొత్తాడ ఆశ్రమబాలుర పాఠశాల, వసతి గృహంలలో మరమ్మతులు చేయించి శుద్ధి జలాలను అందిస్తున్నారు. రంపచోడవరం డివిజన్ పరిధిలోని పాఠశాలలు, వసతి గృహలలో గిరిజన సంక్షేమ విభాగం నుంచి ఒక్కొక్కటి రూ. 2.24 లక్షల వ్యయంతో 36 ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేశారని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల వసతి గృహలలోనూ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని ఏటీడబ్ల్యూ సుజాత తెలిపారు.

రైతుల ఆదాయం పెంపునకు భాజపా కృషి

అమలాపురం పట్టణం: దేశానికి వెన్నెముక అయిన రైతుల సంక్షేమమే భారతీయ జనతా పార్టీ ప్రధాన ధ్యేయమని, ఈ దిశగా ప్రధాని మోదీ విశేష కృషి చేస్తున్నారని జాతీయ ఉద్యాన బోర్డు డైరెక్టరు చోడరాజు సత్యకృష్ణంరాజు అన్నారు. అమలాపురం యర్రమిల్లివారి వీధిలోని ఆ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఉద్యాన శాఖకు బడ్జెట్‌లో రూ. 350 కోట్లు కేటాయించగా ప్రధాని మోదీ దాన్ని రూ. 850 కోట్లకు పెంచారని చెప్పారు. ఫసల్ బీమా యోజన అన్నదాతలకు ఎంతగానో అక్కరకొస్తుందని చెప్పారు. ఇటీవల అమలులోకి వచ్చిన జీఎస్టీ విధానంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు అనుగుణంగా భాజపా ప్రభుత్వం పలు సంస్కరణలు చేపడుతోందన్నారు దీనిలో భాగంగానే ఆయిల్‌పామ్, పొగాకు తదితర రైతులకు లబ్ధి పొందేలా ప్రయత్నం చేస్తోందన్నారు. ఉద్యాన శాఖ ద్వారా అమలవుతున్న పాలీహౌస్‌ల నిర్మాణం, గిడ్డంగుల ఏర్పాటు, రాయితీపై యాంత్రీకరణ పరికరాల అందజేత తదితర పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాకినాడ కార్పొరేషన్ల ఎన్నికల్లో భాజపా తొమ్మిది డివిజన్లలో పోటీ చేస్తుందని తెదేపాతో కలిసి ఈ ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేస్తామన్నారు. అనంతరం సత్యకృష్ణంరాజును భాజపా నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ ఛైర్మన్ యాళ్ల దొరబాబు, రాష్ట్ర నాయకులు ఆర్‌వీ నాయుడు, యర్రమిల్లి పాండురంగారావు, బసవా శివరామప్రసాద్, పెయ్యల శ్యాంప్రసాద్, ముదునూరి రంగరాజు, మోకా వెంకటసుబ్బారావు, యల్లమిల్లి కొండ, దేవాదుల సూర్యనారాయణమూర్తి, తేజా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చోడరాజు సత్యకృష్ణంరాజు



నట్టింట్లో మూడో కన్ను

'లాక్డ్ హౌస్ మానిటర్ సిస్టం' యాప్‌ను ప్రారంభించిన ఎస్పీ

కాకినాడ క్రైం, న్యూస్‌టుడే: ఇళ్లు కొల్లగొట్టే దొంగలకు జిల్లా పోలీసులు చెక్ పెట్టనున్నారు. అధునాతన సాంకేతికత తోడుగా చోరుల కదలికలపై నిఘా ఉంచనున్నారు. 'లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం' పేరుతో ఓ మొబైల్ యాప్‌ను జిల్లా ఎస్పీ విశాల్‌గున్ని బుధవారం కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రారంభించారు. యాప్ వలన ఒనగూరే ప్రయోజనాలను విలేఖరుల సమావేశంలో వెల్లడించారు.

లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం(ఎల్‌హెచ్‌ఎమ్ఎస్) యాప్ ద్వారా ఇంటి యాజమాని నిశ్చింతగా వెళ్లాలనుకున్న ప్రాంతాలకు వెళ్లి ఎన్ని రోజులైనా ఉండి రావచ్చు. ఇంట్లో దొంగలు పడి ఇల్లు గుల్ల చేస్తారనే బెంగలేదు. ఈ యాప్‌ను మొబైల్‌లో ఇన్‌స్టాల్ చేసుకుని పేరు, చిరునామా, ఫోను నెంబరును నమోదు చేసుకోవాలి. యాప్‌లో తర్వాత పేజీలో ఉండే ఖాళీలలో ఇంటి నుంచి బయటకు వెళ్లే తేదీ, తిరిగి ఇంటికి వచ్చే తేదీలతో పూరించాలి. ఈ సమాచారం జిల్లా పోలీసు కంట్రోలు రూమ్‌కు చేరుతుంది. యాప్‌ను అన్ని స్మార్ట్‌ఫోన్లలో ఇన్‌స్టాల్ చేసుకోవచ్చు. ఆండ్రాయిడ్, యాపిల్, విండోస్ ఓఎస్‌లు యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకునేందుకు అనుకూలం. యాప్‌ను అనుసంధానం చేస్తూ ఇంటి భద్రత కోసం ఏర్పాటు చేసే కెమెరాలు జిల్లాకు ఇప్పటికే 50 వరకు చేరాయి. ఈ వ్యవస్థను అనంతపురం, విశాఖపట్నం, చిత్తూరు, ప్రకాశం జిల్లాలలో విజయవంతంగా అమలు చేస్తూ ఉత్తమ ఫలితాలు రాబట్టారు.

స్మార్ట్‌ఫోను లేకుంటే...

స్మార్ట్‌ఫోను లేని వారు నేరుగా సమీపంలో ఉన్న పోలీస్ స్టేషన్‌కు వెళ్లి తాము ఇంటికి తాళం వేసి వెళుతున్నాం అంటూ పోలీసులకు చెబితే వారి అభ్యర్థనను స్టేషన్ ఎస్‌హెచ్‌వో స్వీకరించి నిఘా పరికరాన్ని అమర్చేందుకు సిబ్బందిని ఆదేశిస్తారు. స్మార్ట్‌ఫోను ఉన్నా లేకున్నా ఎల్‌హెచ్‌ఎమ్ఎస్ సేవ పూర్తిగా ఉచితం. ఊరు వెళ్లే కనీసం 24 గంటల ముందు పోలీసులకు చెబితే మెరుగైన సేవలు అందించగలమని ఎస్పీ తెలిపారు.



కెమెరా పనితీరును వివరిస్తున్న ఎస్పీ విశాల్ గున్ని

పనితీరు...

ఇంటి యజమాని వివరాల నమోదును అనుసరించి పోలీసులు నిర్దేశిత చిరునామాకు వచ్చి ఇంట్లో ఓ అనుకూలమైన ప్రాంతంలో ఓ రహస్య కెమెరాతో పాటు, నిత్యం పనిచేసేందుకు అనుకూలంగా పవర్ బ్యాంకును, యజమాని, పోలీసులను అనుసంధానం చేసేందుకు అంతర్జాల అవసరం కోసం వైఫై పరికరాన్ని అమర్చి వెళతారు. ఈ కెమెరా 30 మీటర్ల దూరంతోపాటు 180 డిగ్రీల కోణంలో ఉన్న పరిధిలో నిఘా ఉంచుతుంది. కెమెరా కంటికి ఏ మాత్రం అసాధారణ కదిలికలు ఎదురైనా తక్షణమే పోలీసు కంట్రోలు రూమ్‌లో అలారం మోగుతుంది. అదే సమయంలో యజమానిని అప్రమత్తం చేస్తుంది. వెంటనే పోలీసులు ఆ ఇంటికి చేరుకుంటారు. అలా చేరుకొని ఇంటి పరిసరాలతోపాటు ఇంట్లో సోదాలు చేస్తారు. దొంగల జాడ కనిపిస్తే తక్షణమే వారిని పట్టుకుంటారు.

పూర్తి ఉచితంగా సేవలు...

పూర్తి ఉచితంగా అందించే ఈ సేవలపై ప్రజలు అవగాహన పెంపొందించుకోవాలని ఎస్పీ విశాల్ గున్ని తెలిపారు. ఇంటికి తాళం వేసి ఇతర ప్రాంతాలకు వెళ్లే సమయంలో ఎల్‌హెచ్‌ఎమ్ఎస్ సేవను తప్పక వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలకు అవగాహన పెంపొందించేలా గోడపత్రికలు, ఇతర విధానాలలో ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు.

బేస్‌బాల్ పోటీలకు వేళంగి విద్యార్థులు

వేళంగి(కరప): విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల పట్ల మక్కువ పెంచుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ప్రధానోపాధ్యాయుడు బి.వెంకటశివప్రసాద్ సూచించారు. కరపమండలం వేళంగి జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఆర్.సాయిప్రకాష్, ఎం.అనిల్‌కుమార్‌లు రాష్ట్రస్థాయి బేస్‌బాల్ జట్టుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం విద్యార్థులను, ఉత్తమ తర్ఫీదునిచ్చిన పీఈటీ పి.గోవిందరాజులను సన్మానించారు. ఈనెల 18 నుంచి 21 వరకు కడప జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి జాతీయ పోటీలకు ఎంపికవ్వాలని ఆకాంక్షించారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

వనితాగ్రహం

మద్యం దుకాణం ఏర్పాటును నిరసిస్తూ రాస్తారోకో

గొల్లప్రోలు: నివాస గృహాల చెంత మద్యం దుకాణం ఏర్పాటును వ్యతిరేకిస్తూ మహిళలు ఆందోళన చేశారు. గొల్లప్రోలు పట్టణంలోని గాంధీనగర్ శివారు వీధికి పక్కనే జరుగుతున్న మద్యం దుకాణం ఏర్పాటు పనులను బుధవారం మహిళలు అడ్డుకుని రాయవరం రోడ్డుపై రాస్తారోకో చేపట్టారు. నివాస గృహాల పక్కనే మద్యం దుకాణం ఏర్పాటుచేస్తే తాము ఈప్రాంతంలో నివసించలేమంటూ ఆవేదన వ్యక్తం చేశారు. వీధి చివరన ఉన్న వీధి కొళాయిద్వారా తాగు నీటిని పొందుతున్నామని, కొళాయికి కూతవేటుదూరంలో మద్యం విక్రయిస్తుంటే మహిళలు ఎలా వెళ్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎమ్మెల్యే వర్మ, అధికారులకు వినతి పత్రాలు ఇవ్వగా అప్పుడు నిలిపివేసిన వ్యాపారులు మళ్లీ పనులు చేపట్టడంపై నిరసన వ్యక్తంచేశారు. ఎస్సై బి.శివకృష్ణ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులతో చర్చించారు. మద్యం దుకాణం ఏర్పాటును నిలిపివేసేవరకూ ఆందోళన కొనసాగిస్తామని మహిళలు వివరించారు. రహదారిపై రాస్తారోకోతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని విరమించాలని ఎస్సై సూచించారు. ఆందోళన చేస్తున్న మహిళలు, యువకులు పరిసర ప్రాంతాలకు చెందినవారా ? కాదా? అనే విషయంపై ఎస్సై వివరాలు సేకరించి ఇంటింటా పర్యటించి పరిశీలించారు. దుకాణం ఏర్పాటు పనులను తాము అడ్డుకోమని, ఎక్సైజ్‌శాఖ అధికారులు పరిశీలిస్తారని వివరించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించొద్దని వారికి సూచించి పంపివేశారు. ఈ రాస్తారోకో కార్యక్రమంలో పల్లా రామలక్ష్మి, మామిడాల నాగలక్ష్మి, తొగరు పద్మ, పల్లా రాంబాబు, తొగరు వీరమణి, నూకరత్నం, గారపాటి గంగాభవాని, దార్ల రమణ, పార్వతిదేవి తదితరులు పాల్గొన్నారు.



గొల్లప్రోలు - రాయవరం రోడ్డులో రాస్తారోకో నిర్వహిస్తున్న మహిళలు